ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ fb.com/vaartha

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 237 పేజీలు: 10+4 వెల: 6.50




మిస్ ఇండియా-యూనివర్స్‌గా రియా సింఘా

జైపూర్‌లో జరిగిన పోటీల్లో జయకేతనం

2లో

# వ్యవసాయానికి 4 వేల మెగావాట్ల సోలార్ పవర్

## కేంద్రం గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వ్యవసాయం నిమిత్తం 4 వేల మెగా వాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అన్ని రాష్ట్రాలకూ కలిసి ఇంత వరకూ 8112 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్లకు అనుమతి ఇవ్వగా, అందులో అత్యధికంగా తెలంగాణకు 4 వేల మెగావాట్ల యూనిట్లను మంజూరు చేసింది. ఒక్కో రైతు లేక ఇతర రైతులతో కలిసి 0.5 మెగా వాట్ల నుండి 2 మెగా వాట్ల వరకూ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యూనిట్లను ఏర్పాటు చేసుకునే వీలుంది.

ఇందుకు అనుగుణంగా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు సబ్ స్టేషన్ల వారీగా ఎంత సామర్థ్యం వరకూ రైతులు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఎంత వరకూ ఉందో అనే వివరాలను తమ వెబ్ సైట్లలో అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. ఇక ఆసక్తి కలిగిన రైతులు మెగా వాట్‌కు 5 వేల రూపాయలకు మించకుండా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి.

ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను వ్యవసాయ వినియోగానికి పోను మిగిలిన కరెంట్‌ను తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు రైతుల వద్ద నుండి విధిగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇందుకు గాను యూనిట్ విద్యుత్‌కు 3.13 రూపాయల చొప్పున రైతులకు పంపిణీ సంస్థలు చెల్లించాల్సి ఉంది.

ఇదే సమయంలో రైతుల నుండి విద్యుత్ కొనుగోలు చేసినందుకు గాను యూనిట్‌కు 40 పైసలు చొప్పున విద్యుత్ పంపిణీ సంస్థలకు ఐదేళ్ల పాటు కేంద్రం ప్రోత్సాహకంగా అందించనుంది.



సోమవారం ఐక్యరాజ్యసమితి 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్' సదస్సులో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

# సమష్టి శక్తిలోనే మానవాళి విజయం

## ఐరాస 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్' సదస్సులో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు23:** మానవాళి విజయం యుద్ధభూమిలో లేదు... సమిష్టి శక్తిలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచ శాంతి,అభివృద్ధికిగాను,అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అవసరమన్నారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'ను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. ప్రపంచ భవిష్యత్తు గురించి అంతర్జాతీయ సమాజం చర్చిస్తున్న వేళ... మానవ కేంద్రీకృత విధానాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో తన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మొత్తం ప్రపంచంతో పంచుకునేందుకు భారత్ సిద్దంగా ఉందని తెలిపారు. సుస్థిరాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే మానవ సంక్షేమం, ఆహారం, >>2



# దుర్గం చెరువు చుట్టూ కూల్చివేతలపై స్టే

## ఎఫ్‌టిఎల్ పరిధి 6 వారాల్లోగా నిర్ధారించాలని హైకోర్టు ఆదేశం

## స్థానికుల అభ్యంతరాలపై విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 23:** దుర్గం చెరువు చుట్టూ కూల్చివేత చర్యలపై హైకోర్టు స్టే విధించింది. 2014లో జారీ చేసిన ప్రాథమిక నోటిఫికేషన్‌పై దుర్గంచెరువు ప్రాంత వాసులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అభ్యంతరాలను పరిశీలించాలని లేక్ ప్రొటెక్షన్ కమిటీని కోర్టు ఆదేశించింది. దుర్గం చెరువు నిర్వాసితులు అక్టోబరు 4న లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఎదుట హాజరు కావాలని సూచించింది. వారి అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని అక్టోబర్ 4 నుంచి ఆరు వారాల్లోగా ఎఫ్‌టిఎల్ పరిధిని నిర్ధారించాలని లేక్ ప్రొటెక్షన్ కమిటీని హైకోర్టు ఆదేశం >>2

# ఇక 'ఒక రాష్ట్రం-ఒకే కార్డు'

## రేషన్, ఆరోగ్య, ఇతర సంక్షేమ పథకాలన్నిటికీ ఒకే డిజిటల్ కార్డు

## ప్రతి నియోజకవర్గంలో ఒక పట్టణం, ఒక గ్రామంలో పైలట్ ప్రాజెక్ట్

## ఇతర రాష్ట్రాల్లో అమలుపై అధ్యయనం: సిఎం రేవంత్ సమీక్ష



సోమవారం హైదరాబాద్‌లో వైద్య, ఆరోగ్యంపై సమీక్ష జరుపుతున్న సిఎం రేవంత్ చిత్రంలో మంత్రులు ఉత్తమ్, దామోదర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 23:** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలి డిజిటల్ కార్డు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇక ఒక రాష్ట్రం - ఒకే డిజిటల్ కార్డు ఇవ్వనుంది. రేషన్,ఆరోగ్య,ఇతర సంక్షేమ పథకాలన్నింటినీ ఒకేకార్డు ద్వారా అందించాలని భావిస్తోంది. ఇకపై ప్రభుత్వ పరంగా ఏ సంక్షేమ పథకం ద్వారా లబ్ది పొందాలన్నా ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉండటం తప్పనిసరి చేయనుంది. ఈ అంశంపై వైద్యఆరోగ్య,పౌరసరఫరాల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. కుటుంబాల సమగ్ర వివరాల నమోదుతో ఇప్పటికే రాజస్థాన్,హర్యానా,కర్ణాటక రాష్ట్రాలు కార్డులు ఇచ్చినందున వాటిపై అధ్యయనం చేయాలని,వాటితో కలుగుతున్న ప్రయోజనాలు, ఇబ్బందులపై అధ్యయనం చేసి ఒక సమగ్ర నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.తెలంగాణ వ్యాప్తంగా ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఒక పట్టణ,ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని పైలెట్ ప్రాజెక్టు కింద ఈ ఫ్యామిలి డిజిటల్ కార్డులకు సంబంధించి కార్యాచరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఫ్యామిలి డిజిటల్ కార్డులు ఉండాలని ఈ కార్డులతో లబ్దిదారులు ఎక్కడైనా రేషన్,ఆరోగ్య సేవలు పొందేలా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆ ఫ్యామిలి డిజిటల్ కార్డులో ప్రతి కుటుంబ సభ్యుని హెల్త్ ప్రొఫైల్ ఉండాలని, అది దీర్ఘకాలంలో వైద్యసేవలకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆయా కుటుంబ సభ్యులు తమ కుటుంబాల్లో సభ్యుల కలయిక, >>2

# 10 వేల మంది యువతకు నైపుణ్య శిక్షణ

2లో






సోమవారం న్యూయార్క్‌లో ఇంజినీరింగ్ సిఇఒల సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# ఇక ఒక రాష్ట్రం-ఒకే కార్డు

>> తొలగింపు నకు సంబంధించి ఎప్పటికప్పుడు కార్డును అప్‌డేట్ చేసుకునేలా ఉండాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల వ్యవస్థ మానిటరింగ్‌కు జిల్లాల వారీగా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసిన తర్వాత ప్రభుత్వానికి అధికా రుల బృందం సమర్పించనుంది. దాన్ని పరిశీలిం చిన తర్వాత అవసరమైన మార్పులు, చేర్పులపై ప్రభుత్వం ఆలోచించి నిర్దిష్ట నిర్ణయాన్ని తీసుకో నున్నది. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్య మంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, సంగీత సత్యనారా యణ, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం, సుందిళ్ల విచారణకు చేతులెత్తేసిన విజిలెన్స్

### సిబ్బంది కొరత, పనిభారం కారణంగా పక్కనబెట్టిన వైనం

**హైదరాబాద్, సెప్టెంబరు23, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ మేడిగడ్డ కుంగుబాటుపై విచారణ జరుపుతున్న విజిలెన్స్ కమిషన్ అన్నారం, సుందిళ్ళ వైఫల్యాలపై విచారణ చేపట్టలేమని అశక్తత వ్యక్తం చేసినట్లు తెలిసింది. మేడిగడ్డ కుంగుబాటు, ఆర్థికపరమైన అవినీతిని వెలుగులోకి తీసుకొని రావడానికి విజిలెన్స్ డిజి రాజీవ్‌రతన్ నేతృత్వంలో విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. విజిలెన్స్ డిజి రాజీవ్ రతన్ గతశీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో మధ్యంతర నివేదికను చట్టసభలకు నివేదించారు. ఇదే క్రమంలో కాఫర్‌డ్యామ్ తొలగించక పోవడం వల్లే మేడిగడ్డ కుంగుబాటు జరిగిందని అంతే కాదు టన్నుల కొద్ది బరువైన సిమెంట్ దిమ్మెలు వూడిపడినా ఇంజనీర్లు కానీ నిర్మాణం చేసిన కాంట్రాక్టు సంస్థ నిమ్మకు నీరెత్తినట్లు ఉందని డిజి రాజీవ్ రతన్ తన నివేదికలో పేర్కొన్నారు. 150 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళి మేడిగడ్డ కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో పనిచేసిన వివిధ స్థాయి ఇంజనీర్లకు ఇంజనీర్ -ఇన్-చీఫ్, పలువురు ఎగ్జిక్యూటివ్‌లకు ఏఇలకు ఇచ్చి వారిని ఉంచి ప్లానింగ్, డిజైనింగ్, ఎగ్జిక్యూషన్ అండ్ ఆపరేషన్, మెయింటెన్స్ సమాచారం సేకరించారు. తుది నివేదిక సిద్ధం చేయడానికి ఆయన సన్నాహాలు చేస్తుండగా పంపుహౌజ్‌లు ముంపు అన్నారం, సుందిళ్ళ బ్యారేజిలకు విచారణ పరిధిపెంచాలని తెలంగాణరాష్ట్రప్రభుత్వం ఆలోచన చేసింది. ఈ దశలో రాజీవ్ రతన్ ఏప్రిల్ 9న తీవ్రమైన గుండెపోటుతో మృతి చెందడంతో విజిలెన్స్ విచారణ ముందుకు సాగక పోవడంతో తుది నివేదిక విషయంలో ప్రతిష్ఠంభన ఏర్పడింది. రాజీవ్‌రతన్ మరణాంతరం ఇంచార్జీగా ఎసిబి డిజి సివి ఆనంద్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఇంచార్జ్ డిజిగా వ్యవహరించారు. మేడిగడ్డ బ్యారేజి నిర్మాణంలోని నాణ్యతా పరీక్షలు సరిగా చేయలేదని నాణ్యతా రికార్డులు మాత్రం సృష్టించారని విజిలెన్స్ నివేదికలో చూపారు. కొన్ని పరీక్షలు చేయకుండానే చేసినట్లు రాశరని పాతతేదిల్లో ధృవీకరణ పత్రాలు ఇచ్చారని ప్రాజెక్టు నిర్మాణం కాకముందే పూర్తి అయినట్లు కూడా ధృవీరణ చేసి బ్యాంకు గ్యారెంటీలు కూడా కాంట్రాక్టు సంస్థ విడిపించుకునే కుట్రలు చేశారని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఆక్షేపణలతో కూడిన నివేదికను పిసిఘోష్‌కు అందజేసింది. దురుద్దేవ్యపూర్వకంగా పని పూర్తి చేసినట్లు సర్టిఫికెట్ జారీచేసి ప్రభుత్వ ప్రయోజనాలకు భంగం కలిగించారని 15మార్చి 2021 పని పూర్తిచేసి నట్లు ఇచ్చిన సర్టిఫికెట్ వాస్తవమైందే అని చెప్పడా నికి మాత్రమే ఏఎంబి నంబర్ 56/ 2018ను ప్రస్తావించగా విజిలెన్స్ విచారణసందరభంగా ఈఎంబిపుస్తకం లేదని తెలిసిందని నివేదికలో పేర్కొన్నారు.

# 10 వేల మంది యువతకు నైపుణ్య శిక్షణ

## డిగ్రీతో పాటు బిఎఫ్‌ఎస్‌ఐ మినీ డిగ్రీ

## 20 ఇంజినీరింగ్, 18 డిగ్రీ కాలేజీల ఎంపిక

## ఈ అకడమిక్ ఇయర్ నుంచే అమలు

## 25వ తేదీన ప్రారంభించనున్న సిఎం రేవంత్

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 23:** వేలాది మంది యువతకు నైపుణ్యాల శిక్షణను అందించేందుకు ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పిన తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు మరో అడుగు ముందుకేసింది. రాష్ట్రంలో ఇంజనీరింగ్, డిగ్రీ కోర్సులు చదువుతున్న విద్యార్థు లకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సు రెన్స్ రంగంలో ఉద్యోగాలు కల్పించటమే లక్ష్యంగా మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బిఎఫ్‌ఎస్‌ఐ సెక్టార్‌లోని ఐటీ అండ్ ఐటిఇఎస్ నిపుణులకు ప్రపంచ వ్యాప్తంగా భారీ డిమాండ్ ఉంది. గత కొన్నేండ్లుగా హెచ్‌ఎస్‌బీసీ, జేపీ మోర్గాన్, స్టేట్ స్ట్రీట్, మాస్ మ్యూచువల్, లండన్ స్టాక్ ఎక్స్చేంజీ వంటి బిఎఫ్‌ఎస్‌ఐ రంగంలో పేరొందిన కంపెనీలన్నీ ఇప్పటికే హైదరాబాద్‌ను కీలకమైన వ్యాపార కేంద్రంగా గుర్తించాయి. అందుకే కొత్తగా ఏర్పడే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లతో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు భారీగా ఉంటాయని ప్రభుత్వం అంచనా వేసింది.

ఈ రంగంలో ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణను అందించటం భారీ ఖర్చుతో కూడుకున్న పని, ఇప్పుడు ప్రపంచంలో పేరొందిన కంపెనీలు ఒక్కో విద్యార్థిపై రూ.5లక్షల నుంచి రూ.6లక్షలు శిక్షణకు ఖర్చు చేస్తున్నాయి. శిక్షణ పూర్తయిన తర్వాత విద్యార్థులు తమ సంస్థలో పని చేస్తారా? లేదా? ఎక్కువ ప్యాకేజీలకు మరో సంస్థకు వెళతారా? అనేది కూడా గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు ప్రధాన సవాలుగా మారింది. అందుకే పరిశ్రమల అవసరాలను, ఇప్పుడున్న సవాళ్లను అధిగమించేందుకు ముఖ్య మంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ ప్రదర్శించారు. జనవరిలోనే బిఎఫ్ ఎస్‌ఐ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ డిమాండ్‌కు అవసరమైన ఉద్యోగాలు కల్పించే దిశగా యువతకు రెగ్యులర్ డిగ్రీతో పాటుగానే నైపుణ్య డిగ్రీ కోర్సును అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే తెలంగాణ ఉన్నత విద్యామండలి బ్యాంకింగ్ ఫైనాన్సి షయల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ కన్సార్టియం (బిఎఫ్‌ఎస్‌ఐ)తో ఒప్పందం కుదుర్చుకుంది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు అత్యంత ఖరీదైన ఈ మినీ డిగ్రీ ప్రోగ్రామ్‌ను డిజైన్ చేసింది. రెగ్యులర్ డిగ్రీ కోర్సుతో పాటుగానే దీన్ని విద్యార్థులకు నేర్పిస్తుంది. రాష్ట్రంలో ఈ ఏడాది తెలంగాణ ఉన్నత విద్యామండలి ఎంపిక చేసిన 20 డిగ్రీ కాలేజీలు, 18 ఇంజనీరింగ్ కాలేజీల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఈ కోర్సులను నిర్వహిస్తుంది. ఈ అకడమిక్ ఇయర్(2024-25) నుంచే ఈ కోర్సులను ప్రారంభిస్తోంది. ఈనెల 25వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నైపుణ్య శిక్షణ కోర్సులను ప్రారంభిస్తారు. 5000 మంది ఇంజనీరింగ్, 5000 మంది నాన్ ఇంజనీరింగ్... మొత్తం 10వేల మంది విద్యార్థులకు ఈ వర్క్‌కోర్సు నేర్పిస్తారు. అత్యంత ఖరీదైన కోర్సు కావటంతో రివాల్వింగ్ ఫండ్‌తో పాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ(సిఎస్ఆర్) నిధులతో ఈ ప్రోగ్రాం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రభుత్వానికి ఆర్థికభారం లేకపోవడంతో పాటు విద్యార్థులకు ఖరీదైన ఫీజుల భారం ఉండదు. ఇప్పటికే వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఈక్యూయుఐపిపి అనే సంస్థను ఈ ప్రోగ్రాం నిర్వహణకు ఎంపిక చేశారు. అటు బిఎఫ్‌ఎస్‌ఐ సంస్థలతో అనుసంధానానికి, మరోవైపు ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకునేందుకు ఈ సంస్థ ముందుకు వచ్చింది. తొలి విడతగా ఈ సంస్థ రూ.2.50 కోట్లను అందించేందుకు సిద్ధపడింది.

ప్రతి ఏడాది పది వేల మంది విద్యార్థులకు మూడేండ్ల పాటు అవసరమయ్యే రివాల్వింగ్ ఫండ్‌ను ఈ సంస్థ సమీకరిస్తుంది. డిగ్రీ కాలేజీల్లో బిఎఫ్‌ఎస్‌ఐ కోర్సులో భాగంగా స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ కోర్స్(ఎస్ఈసి), జనరిక్ ఎలెక్టివ్స్ (జీఈ) పాఠ్యాంశాలను పరిచయం చేస్తారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో దీన్ని మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్, యాక్సిలరేటెడ్ కోర్సుగా అందిస్తారు. ఈకోర్సులకు సంబంధించిన సిలబస్, పాఠ్యాంశాలను బిఎఫ్‌ఎస్‌ఐ కన్సార్టియం తయారు చేసింది. ఈ పాఠ్య ప్రణాళికను బోర్డు ఆఫ్ స్టడీస్ ఆమోదించింది. డిగ్రీతో పాటు ఈ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్‌తో పాటు అర్హులైన వారందరికీ ఇంటర్న్‌షిప్‌తో పాటు ఉద్యోగం లభించేలా ఈ ప్రోగ్రాం రూపొందించారు.




సోమవారం న్యూఢిల్లీలో సిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అతిశీ

## పక్కన ఖాళీ కుర్చీతో..

# సిఎంగా బాధ్యతలు చేపట్టిన అతిశీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** ఢిల్లీ నూతన సిఎంగా అతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమ యంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లోకూర్చుని బాధ్యతలు చేపట్టారు. ఇందుకు సంబంధిం చిన దృశ్యాలను ఆప్ ఎక్స్ ఖాతాలో షేర్‌చేసింది. ఈ సందర్భంగా అతిశీ రామాయణంలోని ఓ సంద ర్భాన్ని ప్రస్తావిస్తూ రామాయణంలో రాజ్యాన్ని వదిలిపెట్టి రాముడు వనవాసానికి వెళితే ఆయన పాదుకలకు పట్టం కట్టి పాలించిన భరతుడిలా ఢిల్లీ ప్రభుత్వ బాధ్యతలు చేపట్టానని సిఎం అతిశీ పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన అతిశీ ముఖ్యమంత్రి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గతంలో కేజ్రీవాల్ ఉపయో గించిన కుర్చీని పక్కన పెట్టుకుని తాను మరో కుర్చీలో ఆసీనుల య్యారు. ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్‌దేనని చెప్పారు. నాలుగు నెలల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు మరోమారు కేజ్రీవాల్‌కు పట్టం కడతారని, ఈ కుర్చీలో మరోమారు ఆయనను కూర్చోబెడతారని తనకు విశ్వాసం ఉందన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ రామాయణంలో భరతుడితో తనను తాను పోల్చుకున్నారు. రాముడు వనవాసం వెళితే ఆయన తరఫున ప్రతినిధిగా పాలనాబాధ్యతలను భరతుడు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం తాను కూడా అదేవిధంగా బాధ్యతలు చేపట్టానని వివరించారు. నాలుగు నెలల తర్వాత కేజ్రీవాల్ తిరిగి సిఎంవోకు వస్తారని, అప్పటి వరకు పాలన కుంటుపడకుండా తాను చూసుకుంటానని అతిశీ చెప్పుకొచ్చారు.

## వల్లభనేని అనిల్ బెయిల్ రద్దు చేసిన హైకోర్టు

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** చిత్రపురి కాలనీలో జరిగిన అనేక అవినీతి, అక్రమాల కేసుల్లో జైలుకెళ్లినకాలనీ సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ కండీషన్ బెయిల్‌పై బయట తిరుగుతున్నాడు. అతడు బెయిల్‌పై బయటకు వచ్చిన తరువాత బెయిల్ కండిషన్స్‌ను పాటించకపోవడంతో ఆయనకిచ్చిన బెయిల్‌ను రద్దు చేస్తున్నట్లు హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. అనిల్ కుమార్‌పై నమోదైన కేసులన్నీ ఆర్థిక నేరల విభాగానికి బదిలీ కావడంతో చట్టం నుంచి తప్పించుకునేందుకు వీలులేకుండా పోయింది. సినీ పరిశ్రమలో పని చేస్తున్న లైట్ బాయ్ నుంచి డైరెక్టర్ వరకున్న సభ్యులందరికి సొంతింటి కలను నెరవేర్చేందుకు గత ప్రభుత్వాలు మణికొండలో కొంత భూమిని కేటాయించాయి. స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి వీరి ఇళ్ల నిర్మాణంకు భూమిపూజలు నిర్వహించారు. అప్పటి నుంచి చిత్రపురి కాలనీ సొసైటీ ఆధ్వర్యంలో అర్హులైన సినిమా పరిశ్రమకు చెందిన కార్మికులకు ఇళ్లను నిర్మించి ఇస్తున్నారు. వల్లభనేని అనిల్ కుమార్ అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న తరువాత నిబంధనలన్నింటిని తుంగలో తొక్కి ఇష్టాను సారంగా ఇళ్ల కేటాయింపు చేశారు. ఫైవ్‌మెన్ కమిటీ అధికారికంగా అలాట్‌మెంట్ చేసిన ఒకరి ఇంటిని మరొకరికి రిజిస్ట్రేషన్ చేయించడం, పొజీషన్ మరొకరికి ఇవ్వడం, ఒకే ఇంటిని ఇద్దరి ముగ్గురికి చూపించి అందిన కాడికి పెద్ద ఎత్తున డబ్బులు నొక్కేశారన్న ఆరోపణలు, ఫిర్యాదులతో అనిల్ కుమార్‌పై కేసులు నమోదయ్యాయి.

THE GOVERNMENT OF BODOLAND

Results of 23/09/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 766803
2nd Prize Rs.7000/- 53994
3rd Prize Rs.3500/-
25063 29218 55910 62800 68531
77559 79630 92092 94345 96365
4th Prize Rs.200/-
1105 1496 3007 3022 4563
5851 5980 7218 9304 9508
5th Prize Rs.100/-
0520 1634 1899 3525 3821
4611 4969 5008 7405 8707
6th Prize Rs.50/-
0023 2021 3247 4436 6429 8350
0065 2402 3291 4756 6611 8398
0558 2408 3298 4838 6764 8480
0650 2455 3337 4979 6852 8494
0683 2456 3340 5013 6875 8608
0738 2697 3443 5062 6888 8709
0852 2723 3531 5207 7019 8851
0998 2761 3640 5278 7068 8917
1030 2902 3683 5534 7133 9013
1101 2984 3763 5542 7530 9252
1103 3075 3886 5569 7587 9296
1253 3102 4027 5623 7748 9441
1342 3147 4151 5746 7928 9617
1369 3165 4191 5897 8016 9893
1423 3174 4271 6008 8098 9999
1884 3224 4278 6369 8257
1987 3240 4323 6385 8295

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 107020
2nd Prize Rs.7000/- 41344
3rd Prize Rs.3500/-
19129 20917 21274 35680 44480
47975 70018 71489 81641 87813
4th Prize Rs.200/-
1182 2657 2935 3772 3980
4380 6172 7076 7819 8913
5th Prize Rs.100/-
2617 3225 3429 6354 6359
7173 7182 7766 9880 9893
6th Prize Rs.50/-
0067 1175 3090 5135 6933 8792
0139 1220 3149 5224 7154 8806
0241 1241 3177 5309 7257 8863
0286 1595 3334 5326 7279 8993
0297 1670 3370 5568 7357 9032
0394 1893 3382 5730 7392 9171
0401 1901 3474 5738 7572 9260
0426 1913 3685 5910 7577 9303
0651 2086 3775 5963 7651 9446
0653 2102 4026 5999 7679 9579
0660 2121 4040 6041 7761 9720
0700 2357 4125 6171 7964 9917
0784 2664 4519 6259 8192 9924
0820 2665 4542 6374 8347 9945
0923 2694 4571 6718 8351 9961
1062 2776 4636 6743 8515
1131 2969 4942 6809 8595

THE GOVERNMENT OF BODOLAND

Results of 23/09/2024

M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 432724
2nd Prize Rs.7000/- 07141
3rd Prize Rs.3500/-
11511 19341 22257 27260 31312
31670 37551 55525 70114 80040
4th Prize Rs.200/-
0011 0098 0629 0660 4044
4767 7130 7876 8182 8830
5th Prize Rs.100/-
2009 2644 4461 4745 5019
5641 5906 6714 8892 9295
6th Prize Rs.50/-
0001 2294 3989 5456 6734 8545
0227 2410 4173 5627 6958 8608
0272 2477 4177 5682 6970 8724
0548 2538 4268 5698 7096 8776
0611 2619 4321 5717 7135 9034
0667 2810 4528 5720 7182 9071
0838 2834 4534 5745 7320 9196
0898 2876 4596 5773 7344 9288
1000 2901 4626 5842 7544 9384
1010 3098 4662 5845 7553 9544
1110 3275 4712 5875 7731 9549
1504 3312 4758 5929 7765 9616
1515 3425 4769 6093 7844 9631
2012 3488 4946 6144 7942 9912
2015 3576 4955 6320 8097 9946
2034 3860 5240 6396 8112
2132 3952 5348 6598 8218

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 146350
2nd Prize Rs.7000/- 99887
3rd Prize Rs.3500/-
06590 08618 09046 09694 16853
28597 56134 66102 86412 92091
4th Prize Rs.200/-
0053 0237 1406 1473 1885
3072 3434 3759 5389 7266
5th Prize Rs.100/-
2017 2499 3040 5022 5196
5418 7624 8984 9607 9777
6th Prize Rs.50/-
0010 1198 2779 4837 6423 8526
0127 1274 3214 5360 6524 8640
0409 1307 3303 5361 6536 8655
0485 1318 3456 5531 6617 8704
0519 1333 3473 5554 6629 8721
0593 1804 3729 5589 6676 8763
0603 1852 3774 5649 6976 8782
0628 1856 3907 5760 7091 8862
0700 1879 4036 5872 7527 9108
0735 1928 4150 5895 7567 9192
0797 1970 4244 6020 7657 9499
0869 1993 4329 6048 7767 9518
0895 2015 4359 6054 8058 9781
0990 2065 4497 6115 8112 9812
1103 2275 4543 6163 8280 9913
1107 2283 4682 6283 8296
1191 2568 4702 6284 8470

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 532324
2nd Prize Rs.7000/- 89464
3rd Prize Rs.3500/-
02254 12438 31018 37407 49402
53128 74895 81913 82738 90180
4th Prize Rs.200/-
4023 4115 4469 5287 5308
5533 6817 8028 8559 9081
5th Prize Rs.100/-
1641 1850 2231 2860 2893
3234 4754 6142 9257 9793
6th Prize Rs.50/-
0114 1743 3353 4771 6475 8590
0185 1780 3389 4783 6501 8599
0188 1864 3748 4966 6663 8666
0256 2240 3753 5063 7007 8711
0527 2350 3901 5122 7151 8833
0625 2524 4014 5289 7216 8950
0863 2586 4070 5344 7248 9009
0888 2596 4278 5345 7382 9243
1032 2815 4294 5388 7441 9369
1074 2823 4319 5484 7476 9624
1090 2931 4388 5601 7570 9700
1092 2967 4496 5627 7863 9701
1295 2992 4612 5952 7949 9818
1324 3079 4685 5992 8043 9894
1369 3203 4713 6076 8106 9935
1551 3288 4736 6139 8385
1645 3345 4742 6389 8413

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 977976
2nd Prize Rs.7000/- 76531
3rd Prize Rs.3500/-
10723 17225 19250 24281 33295
36868 51048 57032 79682 90369
4th Prize Rs.200/-
0536 1956 3099 3188 3825
6518 7080 8118 8503 9620
5th Prize Rs.100/-
0847 2133 2283 2664 4712
6965 8213 9230 9480 9775
6th Prize Rs.50/-
0073 1639 4088 5300 7161 8509
0145 1652 4151 5394 7186 8516
0215 1665 4159 5472 7188 8771
0225 2244 4414 5656 7243 8920
0525 2358 4567 5708 7344 8929
0570 2457 4637 5746 7383 9103
0640 2528 4641 5973 7389 9125
0642 2684 4642 6235 7414 9160
0678 2763 4740 6414 7535 9328
0700 2890 4848 6444 7599 9409
0707 3092 4861 6491 7619 9428
1033 3123 4897 6546 7893 9445
1036 3294 4965 6867 8019 9584
1074 3303 5121 6885 8155 9861
1232 3660 5162 6947 8223 9888
1402 3726 5203 7117 8301
1472 3928 5281 7157 8333

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 382268
2nd Prize Rs.7000/- 13336
3rd Prize Rs.3500/-
05119 06084 09155 10209 31146
39737 79615 88663 92868 97824
4th Prize Rs.200/-
0315 1238 1985 2216 3190
3194 3241 5929 6155 7965
5th Prize Rs.100/-
2427 2880 3349 3432 3873
5232 7391 9181 9715 9920
6th Prize Rs.50/-
0069 2191 3943 5334 7622 8980
0070 2232 4043 5436 7632 9177
0109 2260 4189 5588 7734 9204
0771 2346 4215 5715 7737 9327
0797 2444 4577 5791 7749 9389
1247 2535 4686 5874 7908 9390
1253 2548 4740 6067 7956 9435
1304 2677 4833 6125 8065 9521
1374 2767 5018 6188 8161 9577
1377 2822 5026 6357 8168 9595
1486 2826 5109 6590 8255 9728
1770 2839 5152 6658 8271 9769
1793 2997 5280 6708 8426 9782
1980 3213 5283 6830 8501 9840
2010 3361 5296 7115 8591 9934
2155 3466 5311 7130 8681
2165 3767 5315 7591 8786

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 757246
2nd Prize Rs.7000/- 38637
3rd Prize Rs.3500/-
00570 03548 12721 15514 25260
35680 59338 62130 64747 94768
4th Prize Rs.200/-
0339 1189 1230 1913 3247
5182 8264 8364 8425 9894
5th Prize Rs.100/-
0756 0803 1122 2677 4322
5878 5993 6903 7973 9462
6th Prize Rs.50/-
0058 1765 3337 4895 6643 8419
0129 2169 3400 4897 6649 8667
0280 2266 3505 5392 6928 8679
0285 2347 3529 5405 6942 8725
0437 2381 3722 5496 6945 8765
0529 2389 3774 5544 7355 8805
0585 2606 3868 5652 7403 8853
0611 2627 4171 5694 7569 8878
0613 2688 4245 5748 7643 8973
0644 2821 4264 5799 7957 9344
0676 2842 4458 5948 7989 9383
0816 2889 4484 5983 8036 9495
0917 2908 4528 6077 8122 9517
1066 2992 4538 6152 8167 9702
1126 3037 4607 6239 8236 9880
1198 3114 4751 6319 8274
1578 3237 4894 6501 8370

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 559109
2nd Prize Rs.7000/- 59674
3rd Prize Rs.3500/-
00186 02195 03216 05376 26171
48591 51909 68241 75812 78337
4th Prize Rs.200/-
0021 0245 1067 1113 1212
1312 3037 3419 6977 9488
5th Prize Rs.100/-
0484 1210 1233 3042 3409
3814 4456 4572 4966 5939
6th Prize Rs.50/-
0034 2172 4205 5708 7060 8921
0067 2476 4212 5746 7106 9051
0124 2668 4615 5796 7131 9182
0318 2722 4653 5850 7233 9220
0428 2778 4759 5903 7250 9337
0802 2821 4791 5904 7496 9340
0811 2856 4808 5921 7682 9342
0841 2917 4906 6072 7772 9440
1158 3141 4908 6122 7842 9464
1444 3172 4982 6187 7871 9603
1616 3254 5128 6331 7899 9605
1640 3353 5146 6372 8054 9642
1752 3410 5219 6380 8078 9655
1768 3521 5318 6544 8514 9938
1914 3740 5488 6922 8672 9953
1963 3852 5632 7007 8675
1993 3999 5706 7038 8807

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 369340
2nd Prize Rs.7000/- 47825
3rd Prize Rs.3500/-
03921 24787 32509 46069 69673
78620 91438 92203 92916 96669
4th Prize Rs.200/-
0976 3113 4500 4670 5236
6346 7088 7797 7863 8381
5th Prize Rs.100/-
0427 1270 1346 1394 1983
6206 6619 7116 7446 9172
6th Prize Rs.50/-
0112 1478 2860 5190 6833 8355
0168 1570 3070 5199 6891 8369
0252 1643 3079 5313 6898 8478
0349 1722 3296 5477 7049 8652
0413 1761 3378 5694 7068 8880
0525 1774 3794 5698 7330 9063
0613 1841 3858 5855 7365 9138
0620 1891 3887 5868 7376 9308
0751 2198 3971 5932 7462 9342
0904 2265 4283 5995 7562 9486
0912 2279 4350 6005 7641 9708
0973 2317 4449 6415 7838 9887
1064 2359 4451 6418 7901 9916
1069 2535 4453 6474 7955 9958
1088 2622 4811 6482 8091 9982
1205 2724 4970 6590 8145
1396 2791 5007 6782 8302

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 347955
2nd Prize Rs.7000/- 69242
3rd Prize Rs.3500/-
14568 25468 36502 47130 47542
69780 69939 71806 82804 93595
4th Prize Rs.200/-
0385 1351 2951 3544 3560
5709 6349 7310 9045 9558
5th Prize Rs.100/-
0018 0134 3938 4110 6348
8221 8371 8444 8529 8682
6th Prize Rs.50/-
0037 1826 3371 4940 6822 8125
0251 1930 3546 5097 6966 8183
0301 2081 3576 5226 7036 8201
0302 2119 3717 5286 7079 8414
0496 2350 3919 5292 7237 8507
0590 2416 4087 5390 7272 8535
0877 2459 4111 5403 7388 8595
1001 2497 4150 5666 7406 9147
1150 2521 4305 5790 7662 9231
1280 2604 4328 6009 7692 9347
1420 2620 4335 6038 7693 9465
1448 2641 4375 6226 7825 9538
1470 2867 4449 6293 7906 9641
1502 3025 4509 6333 8013 9657
1525 3125 4544 6357 8014 9826
1644 3315 4691 6658 8019
1710 3341 4700 6774 8116

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 824744
2nd Prize Rs.7000/- 68574
3rd Prize Rs.3500/-
13271 13600 24135 35288 35943
46555 57446 79224 81530 92451
4th Prize Rs.200/-
2535 2990 3253 3778 4036
5930 5997 7436 8079 8559
5th Prize Rs.100/-
0406 1539 2345 3887 4791
4807 5564 5771 5820 8409
6th Prize Rs.50/-
0021 1552 3089 4821 7162 8803
0157 1664 3262 4969 7188 8819
0286 1666 3569 5048 7489 8844
0522 2159 3611 5306 7585 8947
0612 2248 3866 5389 7594 9053
0675 2301 3965 5462 7679 9146
0826 2430 4021 5542 7737 9215
0830 2477 4082 6089 8229 9545
0883 2485 4083 6146 8325 9657
0983 2539 4132 6215 8371 9770
1137 2711 4183 6291 8394 9786
1268 2750 4247 6399 8570 9825
1277 2766 4285 6438 8612 9955
1382 2863 4305 6457 8675 9963
1406 2891 4332 6702 8734 9966
1531 2941 4565 6822 8759
1533 2980 4775 7144 8790

## మిస్ ఇండియా- యూనివర్స్‌గా

# రియా సింఘా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** ఈ యేడాది మిస్ యూనివర్స్ ఇండియా 2024 కిరీటాన్ని గుజరాత్‌కి చెందిన రియా సింఘా దక్కించుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్ వేదికగా జరిగిన గ్రాండ్ ఫినాలేలో రియా సింఘా విజయకేతనం ఎగురవేశారు. ఫైనల్లో మొత్తం 51 మందితో పోటీపడి ఈ కిరీటాన్ని సొంతం చేసుకుంది రియా. 2015లో మిస్ యూనివర్స్ ఇండియాగా కిరీటాన్ని దక్కించుకున్న ఊర్వశి రౌతేలా ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా వ్యవహరించడం విశేషం. ఊర్వశి చేతుల మీదుగానే 'తాజ్‌మహల్ కిరీటం' పొందింది రియా. ఈ సందర్భంగా ఊర్వశి మాట్లాడుతూ ఈ యేడాది 'మిస్ యూనివర్స్ ఇండియా'గా రియా కిరీటాన్ని గెలుపొందడం ఆనందంగా ఉంది. అంతేగాదు ఈ యేడాది చివర్లో జరిగే ప్రపంచ మిస్ యూనివర్స్ 2024 పోటీల్లో భారత్‌కు రియా ప్రాతినిథ్యం వహించనుంది. ఆ పోటీల్లో కూడా రియానే గెలవాలని ఆశిస్తున్నా. ఈ పోటీలో అమ్మాయిలంతా కూడా చాలా అంకితభావంతో కష్టపడ్డారని అన్నారు ఊర్వశి.

## మానవాళి విజయం

>> ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరాన్ని ప్రధాని మోడీ గుర్తు చేశారు. భారత దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చినట్లు తెలిపారు. తద్వారా సుస్థిరాభివృద్ధి విజయం సాధించవచ్చని నిరూపించామన్నారు. ఈ విజయ అనుభవాలను గ్లోబల్ సౌత్‌తో పంచుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.12.39
మృగశిర రా.9.53
వర్జ్యం : లేదు
దు.ఉ.8.30-9.18,
(2) రా.11.01-11.49
రాహుకాలం - మ.3.00-4.30

## కూల్చివేతలపై స్టే

>> చింది. అప్పటి వరకు అక్కడ ఎలాంటి కూల్చివేతలు చేపట్టబోమని జిహెచ్‌ఎంసీ తెలిపింది. కాగా దుర్గంచెరువు అక్రమణ పరిధిలోని నివాసితుల్లో సిఎం సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి కూడా ఉండటం గమనార్హం. హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చేస్తూ వస్తున్న హైడ్రా... ఎనుముల తిరుపతిరెడ్డి ఇల్లు, కార్యాలయంలో సహా పలు ప్రముఖుల నిర్మాణాలకు అధికారులు నోటీసులు ఇచ్చారు. వాటిని 30 రోజుల్లోగా తొలగించాలని నోటీసులు అంటించారు. దీంతో కూల్చివేత నోటీసులను సవాల్ చేస్తూ వారు హైకోర్టును ఆశ్రయించారు. 6 వారాల్లోపు కూల్చివేతలు చేపట్టబోమని కోర్టుకు జిహెచ్‌ఎంసీ తెలిపింది. రికార్డుల ప్రకారం దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్‌లో 65 ఎకరాలే ఉందని పిటిషనర్లు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ 160 ఎకరాలు ఉందని అధికారులు చెప్పడం సరికాదని పిటిషనర్లు వాదించారు. మాదాపూర్‌లోని అమర్ కో-ఆపరేటీవ్ సొసైటీలో ఎనుముల తిరుపతిరెడ్డి నివాసం ఉంటున్న ఇల్లు... దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్నట్లు గుర్తించి ఆగస్టు 29న అధికారులు నోటీసులు అంటించారు.

దీనిపై ఎనుముల తిరుపతిరెడ్డి స్పందించారు. తాను ఆ ఇంటిని 2015లో కొనుగోలు చేశానని... అది ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉందనే విషయం తనకు తెలియదని తిరుపతిరెడ్డి తెలిపారు. తాను నివాసం ఉంటున్న ఇల్లు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా ఎలాంటి చర్యలు తీసుకున్నా తనకు అభ్యంతరం లేదని తిరుపతిరెడ్డి తెలిపారు. చెరువులు, అటవీ స్థలాలను పరిరక్షించేందుకు హైడ్రా చేపడుతున్న విస్తృత చర్యల్లో భాగంగా వారు ఎలాంటి దిద్దుబాటు చర్యలు తీసుకున్నా తనకు అభ్యంతరం లేదని ఆయన గతంలో స్పష్టం చేశారు. కాగా ఆక్రమణల కారణంగా దుర్గంచెరువు విస్తీర్ణం బాగా తగ్గిపోయింది. దశాబ్దం కింది ఈ ఏరియాను నాన్-డెవలప్‌మెంట్ జోన్(ఎన్‌డిజెడ్)గా గుర్తించారు. కానీ, దీనికి సంబంధించి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. దీంతో చెరువు విస్తీర్ణం క్రమంగా తగ్గిపోతోంది. రాజకీయ నాయకులు, ఇంజినీర్లు, రైటర్డ్ బ్యూరోక్రాట్‌లు, ఎంతో మంది ఉన్నత స్థాయి వ్యక్తులు ఈ చెరువు చుట్టూ... అక్రమణకు గురైన ప్రాంతాల్లో నివాసాలను ఏర్పాటు చేసుకున్నారు. వారిలో చాలా మందికి అధికారులు తాజాగా నోటీసులు ఇచ్చారు.

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారు అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**వృషభం :** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. సోదరుల నుండి కీలక సమాచారం.

**మిథునం:** ఇతరుల విషయంలో జోక్యం తగదు. విద్యార్థులు అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం :** కోర్టుకేసుల నుండి బయటపడతారు. ఇంటి నిర్మాణ ఆలోచనలు ముమ్మరంచేస్తారు.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి పట్టింది బంగారంగా వుంటుంది.

**కన్య :** కాంట్రాక్టులు పొందుతారు. సాహిత్యాలపై ఆసక్తిచూపుతారు. సంతానం నూతన ప్రయత్నాలు పొందుతారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం:** ఉద్యోగాలలో చికాకులు ఎదురైనా అధికమిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధన లాభం పొందుతారు.

**మకరం:** చిరకాల సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్య, వాహనాల విషయాలలో చాలా జాగ్రత్త అవసరం.

**కుంభం:** సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు. విలువైన వస్త్ర, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**మీనం :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి.

- శ్రీమతి ములుగు శిరత్నశ్రీ, కోఠి, హైదరాబాద్

## నెలాఖరుకు ముగియనున్న పిఆర్సీ కమిషన్ గడువు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ నిర్ణయించే అంశంపై నియమించిన పీఆర్సీ కమిషన్ గడువు ఈ నెలాఖరుతో ముగియ నుంది. అయితే ఈ కమిషన్ పదవీ కాలాన్ని మరి కొన్ని నెలల పాటు పొడిగించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. దీనికి సంబంధి కమిషన్ పొడిగించే విషయమై రాష్ట్ర సర్కార్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ గడువు గత ఏప్రిల్ నెల 2వ తేదీతో ముగియాల్సి ఉండగా, పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ కమిషన్ గడువును మరో 6 నెలల పాటు పొడిగిస్తూ నిర్ణయించింది. ఇక ఈ కమిషన్ ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ తదితర సంఘాలతో సంప్రదింపులు జరిపింది. వారి నుండి విజ్ఞప్తిలను సైతం స్వీకరించింది. ద్రవ్యోల్బణంకారణంగా రూపాయి కొనుగోలు శక్తి క్షీణించి ఉద్యోగుల నిజ వేతనాలు క్రమంగా తగ్గుతున్నాయి. దన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 40 శాతం ఫిట్మెంట్‌ను ఇవ్వాలని, అలాగే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అమలు, 25 సంవత్సరాల సర్వీస్‌కు ఎస్ఎస్‌పీ-2 స్టేల్ మంజూరు, గ్రాట్యుటీ 28 లక్షల రూపాయలకు పెంచాలని, హెచ్‌ఆర్ఎ నగ్రామాల్లో 16 శాతం, మున్సిపాల్టీలు, అన్ని జిల్లా కేంద్రాలకు 18 శాతం, మున్సిపల్ కార్పొరేషన్లలో 20 శాతం, జీహెచ్‌ఎంసిలో 24 శాతం మంజూరు చేయాలని తదితర అంశాలను వేతన సవరణ సంఘం దృష్టికి తీసుకువచ్చారు.

## సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యతతో ప్రజాప్రభుత్వం

### ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్య నాయక్

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణలో అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లలో ఉండేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని పేదలందరికి అభివృద్ధి ఫలాలు అందించాలనే రాహుల్ లక్ష్యం అమలవుతోందని ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్యనాయక్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో బెల్లయ్య నాయక్ తేజావత్ నేతృత్వంలో ఆదివాసి కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. నూతన పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు అక్టోబర్ 3న భారీ ఎత్తున ఆదివాసిలు సన్మానం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ నిర్ణయించారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేయడంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని చూసి ప్రతిపక్షాలు బురద చల్లుతున్నాయని ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తలు వీటిని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి వినోద్, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

## మంత్రులు కాళేశ్వరం ప్రాజెక్టుపై అవగాహన పెంచుకోవాలి

### మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ సాధించిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో నిరాధరణకు గురైన ఈ ప్రాంతం నీళ్లు, నిధులు, నియమకాల కోసం ఏ సంకల్పంతోనైతే.. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నామో.. అ సంకల్పాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు ఫలాలు అందే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేపట్టి దాని కింద మరో 5-6 ప్రాజెక్టులు నిర్మాణం చేసి, లక్షలాది ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందిసు_ంటే అవగాహన లేని కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర మంత్రులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మాజీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేసారు. కేసిఆర్ ప్రభుత్వ హయాంలో చారెడు నీళ్ల కోసం ప్రణాళికలు రూపొందించలేదని, బిందెడు నీళ్ల కోసం ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ మంత్రులు అవగాహన లేకుండా లక్ష కోట్లు.. గోదావరి నీటిలో కొట్టుకుపోయాయంటూ దుష్ప్రచరాలు చేస్తూ.. అధికారం చేజిక్కించుకున్న తర్వాత 87 పిల్లర్లలో మేడిగడ్డ వద్ద మూడు పిల్లర్లు కుంగిపోయినంత మాత్రాన ప్రపంచమే మునిగిపోయినట్లుగా.. గాబారా చేసిన నేతలు ఒక్క బస్తా సిమెంట్‌తో నైన మరమ్మత్తులు చేయకపోవడం దురదృష్టకరమని మాజీ ఎంపి వినోద్‌కుమార్ తీవ్రంగా దుయ్యబట్టారు. కళ్లబొల్లి మాటలతో.. రాష్ట్ర రైతాంగాన్ని, అన్ని వర్గాల ప్రజలను పక్కదారి పట్టించి, 1.8 శాతం ఓట్ల మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అన్ని క్యాటగిరిలో ఉన్న రైతులకు మాఫీ చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విలేకరుల సమావేశంలో డిమాండ్ చేసారు.

## కాంక్రీట్ లారీ బైక్‌ను ఢీకొని తల్లీకూతురు మృతి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం నగరాల గ్రామము శివారులోని పెబ్బేర్ నుండి నగరాలకు వస్తున్న కాంక్రీట్ లారీ నగరాల శివారులో వెళుతున్న బైకును డి కొట్టడంతో తల్లి స్వామి, 26 సంవత్సరాలు కూతురు అశ్విత, 4 సంవత్సరాలు,అక్కడికి అక్కడే మృతి చెందారు, శ్రీరంగాపురం మండలం ఎస్సై వెంకటేష్ వివరాల ప్రకారంగా నగరాల గ్రామం నుంచి వనపర్తికి హాస్పిటల్ నిమిత్తం బైకు పై తండ్రి బొక్కలయ్య,భార్య,స్వామి,కూతురు, అశ్విత, కోడుకు బన్నీ నలుగురు కలిసి ఒకే బైకు పై ప్రయత్నిస్తుండగా పెబ్బేరు నుండి నగరాలకు వస్తున్నా కాంక్రీట్ లారీ ఢీకొని తల్లి, కూతురు మృతి చెందారు,తండ్రి కి ఎవమ చేయి విరిగిపోగా, కోడుకు బన్నీకి స్వల్పంగా గాయాలయ్యాయి, గాయపడిన తండ్రి కోడుకుని వనపర్తి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించి వైద్యం అందిస్తున్నారు.ఢీకొట్టిన కాంక్రీట్ బండి డ్రైవర్ పరారీలో ఉన్నాడు. బండి ఓనర్ కురుమయ్య పై కేసు నమోదు అయినట్ల వెల్లడించారు.

## 3న సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో స్పాట్ అడ్మిషన్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ములుగు జిల్లాలోని సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో అక్టోబర్ 3న స్పాట్ అడ్మిషన్ల రౌండ్‌ను నిర్వహించనున్నారు. బీఏ (హానర్స్) ఇంగ్లీష్, బీఏ (హానర్స్) ఎకనామిక్స్ సబ్జెక్టుల్లో అడ్మిషన్లను తీసుకోనున్నట్టు కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ప్రకటించారు. బీఏ (హానర్స్) ఇంగ్లీష్‌లో 24 సీట్లు అందుబాటులో ఉండగా.. బీఏ (హానర్స్) ఎకనామిక్స్‌లో 23 సీట్లు స్పాట్ అడ్మిషన్లలో భర్తీ చేయనున్నట్టు తెలిపారు. స్పాట్ అడ్మిషన్లలో సీయూఈటీ-యూజీ-2024లో అర్హత సాధించిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్లకి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అక్టోబర్ 3న ఉదయం 9.30 గంటలకి యూత్ ట్రెయినింగ్ సెంటర్(వైటీసీ బిల్డింగ్)(ట్రాన్సిట్ క్యాంపస్) జాకారం విలేజ్‌లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్స్ జీరాక్స్ కాపీలతో హాజరు కావాలని సూచించారు. రిజర్వేషన్ల మేరకే అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు సీవోఈ తెలిపారు.

## కదిలే బస్సులో వివాహితపై క్లీనర్ అత్యాచారం

### ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

**చౌటుప్పల్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** కదులుతున్న బస్సులో ఓ వివాహితపై ఆ బస్సు క్లీనరే అత్యాచారం చేశాడు. ఈ సంఘటన ఈ నెల 18వ తేదీన చోటు చేసుకోగా సెప్టెంబర్ 22న ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం కుకట్‌పల్లి నుంచి విజయవాడ వెళ్లేందుకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బుక్ చేసుకుంది సదరు వివాహిత మహిళ. రాత్రి బస్సు బయలుదేరిన తర్వాత చౌటుప్పల్ దాటుతున్న సమయంలో క్లీనర్ కామాంధుడిగా మారిపోయి ఆ వివాహితపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అయితే బాధితురాలు అరిస్తే చంపేస్తానని క్లీనర్ బెదిరించినట్లు తెలుస్తోంది. బాదితురాలి ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ కేసు నమోదు చేసుకుని కేసును కుకట్‌పల్లికి బదిలీ చేసూత వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని సామర్లకోటకు చెందిన వివాహిత(28) హైద్రాబాద్‌లోని కుకట్‌పల్లిలో నివాసం ఉంటుంది. ఈ నెల 18న స్వగ్రామమైన సామర్లకోటకు వెళ్లేందుకు ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సును బుక్ చేసుకుంది. ఆ బస్సు కుకట్‌పల్లిలో అదే రోజు రాత్రి బయలుదేరింది. అప్పటికే ఆ వివాహిత మీద కన్నేసిన క్లీనర్ బస్సు చౌటుప్పల్ దాటే సమయంలో ఆ మహిళ కూర్చున్న సీటు సమీప సీట్లోకి వచ్చాడు. బలవంతంగా బాధితురాలిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దాడి సమయంలో కేకలు వేయగా క్లీనర్ ఆమెను బెదిరింపులకు గురి చేశాడని, ఈ విషయం బయలికి తెలియజేస్తే చంపేస్తామని భయభ్రాంతులకు గురి చేశారు. మరుసటి రోజు సామర్ల కోటకు వెళ్లిన బాదిత మహిళలో వచ్చిన ప్రవర్తనలో మారు ్పను గమనించిన కుటుంబ సభ్యులు ఏం జరిగిందని ఆరా తీశారు. బస్సులో రాత్రి జరిగిన సంఘటన కుటుంబ సభ్యులకు వివరించింది. దీంతో కుటుంబ సభ్యులు బాదితురాలిని తీసుకుని చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి బాదితురాలిని తరలించి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ మేరకు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కుకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు ఆయన తెలిపారు.

# తెలంగాణ దేవాలయాల్లో లడ్డూ తయారీకి విజయ డెయిరీ నెయ్యి

### తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం

### ప్రముఖ దేవాలయాలకు దేవాదాయ శాఖ ఉత్తర్వులు

### ప్రస్తుతం స్థానిక డెయిరీల నుంచి నెయ్యి కొనుగోలు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** తెలంగాణలోని దేవాలయాల్లో లడ్డూ ప్రసాదం తయారీకి విజయ నెయ్యిని వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమలలో లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వును వాడారన్న ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డెయిరీ తయారు చేసే నెయ్యిని వినియోగించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో యాదగిరిగుట్ట, భద్రాచలం, వేములవాడ, కాళేశ్వరం, బాసర, జోగులాంబ వంటి ప్రధాన దేవాలయాలు ఉన్నాయి. వీటిలో ప్రతి రోజు వేల సంఖ్యలో లడ్డూ ప్రసాదాలను తయారు చేసి భక్తులకు విక్రయిస్తుంటారు. ప్రస్తుతం ఈ లడ్డూల తయారీకి సంబంధించి వినియోగించే నెయ్యిని ఆయా దేవాలయాలకు చెందిన కార్యనిర్వహణాధికారులు స్థానిక కంపెనీల నుంచి కొనుగోలు చేస్తున్నారు. తెలంగాణలో అత్యంత ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట దేవాలయంలో భక్తుల సంఖ్యను బట్టి ప్రతి రోజూ 20 వేల నుంచి 30 వేల వరకు లడ్డూలను తయారు చేస్తుంటారు. అదే భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే పర్వదినాలు అంటే శని, ఆదివారాల్లో 50 వేల నుంచి 60 వేల వరకు లడ్డూల తయారీ ఉంటుందని దేవాలయ అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ప్రతి రోజూ దాదాపు 1000 కిలోల నెయ్యిని వినియోగిస్తుండగా, భక్తులు అధిక సంఖ్యలో వచ్చే శని, ఆది వారాల్లో ప్రతి రోజూ 2 వేల నుంచి 3 వేల కిలోల వరకు నెయ్యిని వినియోగిస్తుంటారు. నెల మొత్తంలో సగానికి 60 వేల కిలోల నుంచి 70 వేల కిలోల వరకు నెయ్యిని లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగిస్తున్నట్లు తెలిసింది. అయితే, యాదగిరిగుట్టలో ప్రస్తుతం మదర్ డెయిరీ తయారు చేసిన నెయ్యిని లడ్డూ తయారీకి వినియోగిస్తున్నారు. పాడి పరిశ్రమను నిర్వహించే రైతులు సంఘంగా ఏర్పడి ఏర్పాటు చేసుకున్న ఈ డెయిరీ నుంచి యాదగిరిగుట్ట అధికారులు లడ్డూ ప్రసాదం తయారీకి సంబంధించిన నెయ్యిని కొనుగోలు చేస్తున్నారు. అయితే, దేవాలయంలో లడ్డూ తయారీకి సంబంధించి నెయ్యిని విజయ డెయిరీ నుంచి కొనుగోలు చేయాలని ఇప్పటి వరకు తమకెలాంటి ఆదేశాలు రాలేదని, ఒకవేళ వచ్చిన పక్షంలో ఏం చేయాలి అనేది ఆలోచిస్తామని తెలిపారు. ఇక భద్రాచలం దేవాలయంలో జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నాలుగు నెలల్లో సగటున రోజుకు 5 వేల వరకు లడ్డూ ప్రసాదాన్ని తయారు చేసి భక్తులకు విక్రయిస్తున్నారు. ఇక మిగతా నెలల్లో భక్తుల రద్దీ అధికంగా ఉన్న దృష్ట్యా నెలకు సగటున 10000 వరకూ లడ్డూ ప్రసాదాలను విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఈ లడ్డూ ప్రసాద తయారీకి కరీంనగర్ డెయిరీ ఉత్పత్తి చేస్తున్న నెయ్యిని వినియోగిస్తున్నారు. తాజాగా, ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డెయిరీ ఉత్పత్తి చేసే నెయ్యిని కొనుగోలు చేయాలని దేవాదాయ శాఖ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో అక్కడి నుంచి నెయ్యి కొనుగోలు చేస్తున్నామని భద్రాచలం దేవస్థాన అధికారులు తెలిపారు.కాగా, ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డెయిరీని ఆర్థికంగా పరిపుష్టం చేయడానికి అక్కడ తయారుచేసే నెయ్యిని దేవాలయాల్లో లడ్డూ తయారీకి వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.


# సింగూరు ప్రాజెక్టుకు మళ్లీ పోటెత్తిన వరద

### ఇన్‌ఫ్లో 11658 క్యూసెక్కులు

### అవుట్ ఫ్లో 10965 క్యూసెక్కులు

### 29,917 టిఎంసిలకు 29,708 టిఎంసిల నిల్వ

### కొనసాగుతున్న జలవిద్యుత్ ఉత్పత్తి



సింగూరు ప్రాజెక్టు దృశ్యం

**పుల్‌కల్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టుకు మళ్లీ వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి 11656 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో ప్రాజెక్టులోనికి వరద నీరు ఉధృతంగా వచ్చి చేరడంతో ప్రాజెక్టు నిండుకుండా మరింది. ప్రాజెక్టు నిండుకోవడంతో దిగువకు నీటిని వదులు తున్నారు.

ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతుండటంతో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటల వరకు 11వ నంబరు క్రస్ట్ గేట్‌ను మీటరున్నర ఎత్తు ఎత్తి 8142 క్యూసెక్కుల నీటిని దిగవకు వదిలారు. జల విద్యుత్ ఉత్పత్తి గేట్ల ద్వార 2823 క్యూసెక్కుల వరదను దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 523.600 మీటర్లకు 29.917 టీంసిలు. అయితే ప్రస్తుతం 523.656 మీటర్లకు 29.708 టీఎంసిల నీటి నిల్వలు ఉన్నాయి.

**5.86 మిలియన్ యూనిట్లు జల విద్యుత్ : ఎఇ రమేశ్‌బాబు**

224-25 ఆర్థిక సంవత్సరానికి 5.86 మిలీయన్ యూనిట్ల జల విద్యుత్ ఉత్పత్తి జరిగిందని మినీ హైడల్ స్టేషన్ జెన్‌కో పోచంపాడ్ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు పేర్కొ న్నారు. ఉత్పత్తి అయిన విద్యుత్ సదాశివపేట్, జోగిపేట్ ప్రాంతాల్లోని 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లకు సరఫరా చేయడం జరు గుతుందన్నారు. ఇదిలా ఉండగా మంజీర రిజర్వాయర్‌కు సైతం ఎగువనుంచి వరద నీరు వస్తుండటంతో 8వ నంబరు క్రస్ట్ గేట్‌ను మీటరు ఎత్తి స్కవర్ గేట్‌ను మీటరున్న ఎత్తు ఎత్తి వచ్చిన వరద నీటిని వచ్చినట్లుగానే దిగువన ఘనపురం (వనదుర్గ ప్రాజెక్టు)కు వదులుతన్నామన్నారు. మంజీర నదికి మళ్లీ వరద పోటెత్తడంతో రైతులు, రైతు కూలీలు, కూలీలు, మత్స్యకారులు మంజీర నది ప్రాంతాలకు వెళ్లవద్దని రెవిన్యూ అధికారులు సూచిస్తున్నారు. ఈ నెల ఆరంభంలో ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టానికి చేరుకోవడంతో 5వ తారీఖున రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సి దామోదర్ రాజనర్సింహా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన విషయం పాఠకులకు విదితమే.

# రాష్ట్రంలోని రహదారులను ప్రమాదరహితంగా తీర్చిదిద్దుతాం

### ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్న అధునాతన రోడ్డు నిర్మాణ పద్దతులు స్మార్ట్ రోడ్ టెక్నాలోజి, ఇంటిలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్,ఫ్యూచరిస్టిక్ ఆటోమెటెడ్ కన్‌స్ట్రక్షన్, ఐసిటి వంటి ఆధునాతన పద్ధ తులను రోడ్ల నిర్మాణంను తెలంగాణలో కూడా అమలు చేస్తూ ప్రమాదరహితమైన రహదారులుగా తీర్చిదిద్దుతూ రోడ్డు ప్రమాద మరణాలను తగ్గిస్తామని ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. సోమవారం సచివాలయంలో ప్రపంచబ్యాంకు రవాణారంగ ప్రధాన అధికారిణి రీనాఅనుజా నేతృత్వంలో వచ్చి ప్రతినిధులతో మంత్రి వెంకటరెడ్డి సమావేశమైనారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం సాధ్యమైనంత రక్షక చర్యలు తీసుకొనడానికి కట్టుబడి ఉందని కొమటిరెడ్డి తెలిపారు. ప్రపంచబ్యాంకు రవాణారంగ ప్రధాన అధికారిణి రీనా అనుజా స్పందిస్తూ ప్రపంచబ్యాంకు సౌజన్యంతో మన దేశంలోని వివిధ రాష్ట్రాలలో నిర్మాణమవుతున్న రోడ్ల తీరు తెన్నులను పిపిటి రూపంలో మంత్రికి వివరించారు. తమిళనాడు, రాజస్థాన్, కర్ణాటక,పశ్చిమబెంగాల్, వంటి రాష్ట్రాలలో ఇన్‌ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలోజి సాంకేతికను ఉపయోగించి రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించారో ఆమె చెప్పారు.ఐసిటి సాంకేతిక కారణంగా మరణాలు, అంగవైకల్యం వంటి రేటు కూడా గణనీయంగా తగ్గిందని ఆమె గణాంకాలతో పోల్చి చూపారు. ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఆధారిత విధానం కూడా ఆచరించడం వల్ల ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చునితెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అనుసరిస్తున్నవిజన్‌కు అనుగుణంగాఅర్బన్ ఏరియాలను రుర్బన్‌కు విస్తరించడం మెగా క్లస్టర్స్ అభివృద్ధి,గ్రామీణ ప్రాంతాలను నగరాలతో అనుసంధానించడం విమెన్ స్కిల్లింగ్ హబ్స్ ఏర్పాటు వంటి నూతన విధానాలను రూపొందించడం ద్వారా రాష్ట్ర ప్రగతిని వేగవంతం చేయవచ్చని తన ప్రజెంటేషన్‌లో వివరించారు. రాష్ట్రంలో ఇన్నోవేటివ్ ఫైనాన్స్ మోడల్ ద్వారా ఆర్థిక సహకారం అందించేందుకు అనువైన ప్రాజెక్టుల గురిచి రీనాఅనుజా మంత్రికి వివరించారు. ఆర్ అండ్ బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ట్రాన్స్‌పోర్టు ఇంజనీరింగ్ సిస్టమ్ మెరుగు పరిచేందుకు ఏలాంటి శ్రద్ద తీసుకోలేదని దీనికారణంగా తెలంగాణలో వందలాది మంది చనిపోతున్నారని ఆవేదన చెందారు. గత పదేళ్ళలో రోడ్లుభద్రతా ప్రమాణాలు ఏమాత్రం పాటించలేదని ,ప్రమాదంలో గాయపడిన వారికి సత్వరం చికిత్స అందించేందుకు హైవేలలో ట్రామాకేర్ సెంటర్‌లను కూడా ఏర్పాటు చేయలేదని ఆయ న తెలిపారు. ట్రామాకేర్ నిర్మాణాలకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తామని మంత్రి కెవిరెడ్డి చెప్పారు. హైదరాబాద్-విజయవాడ- జాతీయ రహదారిపై ట్రామాకేర్ సెంటర్ ఇప్పటికే నిర్మాణంలో ఉందని ఆయనతెలిపారు. వరల్డ్ రోడ్ కాంగ్రెస్ నిర్దేశించిన ప్రమాణాలు ఆధారంగానే తెలంగాణలో రోడ్లును నిర్మిస్తున్నామని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి వికాస్‌రాజ్, ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, ఇఎన్‌సి మధుసూధన్‌రెడ్డి, సిఇలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఇంటర్ అడ్మిషన్ల గడువు 30 వరకు పొడిగింపు

### ప్రైవేటు కాలేజీల్లో చేరితే రూ. 500 లేట్ ఫీజు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకి రెండో విడత అడ్మిషన్లకి మరోసారి గడువు పొడిగించారు. ఇప్పటికే రెండో విడతలో గడువును నాలుగు సార్లు పొడిగించగా.. ఇప్పుడు ఐదోసారి పొడిగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు 97 వేల మంది విద్యార్థులు చేరినట్టు అధికారులు చెబుతున్నారు. ఇంటర్ మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ జూన్ 30తో ముగిసింది.

దీంతో రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను మొదటిసారి జులై 31 వరకు కొనసాగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకోగా.. అడ్మిషన్లకి ఎక్కువ విద్యార్థులు గడువు కోరుతున్నారని రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను ఆగస్టు 20 వరకు పొడిగించారు. ఆ తరువాత గడువును ఆగస్టు 31 వరకు పెంచారు. ఆ తరువాత మరోసారి ఈ నెల 7 వరకు గడువును పెంచుతూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆ తరువాత ఈ నెల 15 వరకు మరోసారి గడువును పొడిగించింది. ఇప్పుడు గడువును ఈ నెల 30 వరకు పొడిగిస్తూ ఇంటర్ బోర్డు ఇన్‌ఛార్జ్ కార్యదర్శి శ్రీదేవసేన సోమవారం నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చేరితే రూ. 500 లేట్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని.. ప్రభుత్వ, ప్రభుత్వరంగ కాలేజీల్లో చేరితే లేట్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ప్రకటనలో స్పష్టం చేశారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

### కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం..

### కెఎ పాల్ పిటిషన్‌పై విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 23:** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణకు 4 వారాలకు వాయిదా వేసింది. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఏ పాల్ తెలంగాణ హైకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ పిటిషన్ వేశారు. ఒక పార్టీ నుంచి పోటీ చేసి మరో పార్టీలోకి మారడం రాజ్యాంగ విరుద్ధమని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిటిషన్‌లో కోరారు. ఖైరతాబాద్ నుంచి బిఆర్ఎస్ టికెట్‌పై ఎమ్మెల్యేగా గెలుపొందిన దానం నాగేందర్ ఆరు నెలల తిరగకముందే మరో పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేశారని అందులో మెన్షన్ చేశారు. రాజీనామా చేయకుండా వేరే పార్టీలో చేరి అధికారాలను అనుభవించడం తప్పని ప్రస్తావించారు. ఇది చట్టాన్ని,రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లే అవుతుందని పేర్కొన్నారు.

ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం 10 మంది బిఆర్ఎసన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని బిఆర్ఎస్ నేతలు కౌశిక్‌రెడ్డి, వివేకానందగౌడ్ పిటిషన్‌పై సెప్టెంబర్ 9న తీర్పునిచ్చిన హైకోర్టు వారి అనర్హతపై 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేసింది. అప్పటిలోగా నిర్ణయం తీసుకోకపోతే సుమోటోగా కేసు విచారిస్తామని తెలిపింది.

ఆ పిటిషన్‌లో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేయాలని హైకోర్టులో బిఆర్ఎస్ కోరింది. తాజాగా కేఏ పాల్ 10 మంది ఎమ్మెల్యేలను అనర్హతలుగా ప్రకటించాలన్న పిటిషన్ విచారణలోనూ హైకోర్టు నోటీసులు జారీచేయడం గమనార్హం.

## ప్రజల దృష్టి మళ్లించేందుకు అమృత్‌పై కాంగ్రెస్, బిఆర్ఎస్ డ్రామాలు

### అవినీతి బయటకు రావాలంటే కేంద్ర విజిలెన్స్ కమిషన్ విచారణ కోరాలి

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** దేశంలో పట్టణాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచే ఒక సదుద్దేశంతో కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం అమృత్ పథకాన్ని ప్రవేశపెడితే, గత బిఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతూ ఈ పథకం ప్రయోజనాలు ప్రజలకు అందకుండా చేస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ మండి పడ్డారు. ఈమేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పథకంలో అవినీతి జరిగిందని, ఈ రెండు పార్టీలు ఒకదానిపై మరొకటి ఆరోపణలు గుప్పించుకుంటూ డ్రామాలు ఆడుతున్నాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి తమకు కావాల్సిన వాళ్లకే కాంట్రాక్టులు కట్టబెట్టిందని బిఆర్ఎస్ ఆరోపిస్తుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపణలు చేయడం దొందుదొందే అన్న చందంగా ఉందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలులో వైఫల్యాలపై ప్రజల దృష్టి మళ్లించేందుకు వీరిరువురూ సవాళ్లు, ప్రతి సవాళ్లు చేసుకుంటూ డ్రామాను రక్తి కట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్న చందంగా వీరిద్దరు ఈ పథకంలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడి, తమకు కావాల్సిన వాళ్లకు కాంట్రాక్టులు ఇప్పించుకుని పెద్దఎత్తున కమిషన్లు కొట్టేశారన్నది వాస్తవం అన్నారు. ఈ స్కీంలో చోటుచేసుకున్న అవినీతిని వెలికితీయాలన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ ఆరోపణల్లో నిజానాజాలు బయటకు రావాలన్న సెంట్రల్ విజిలెన్స్ ఆధ్వర్యంలో జరిగిన అవినీతిపై విచారణ కోరుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌ను లేఖ రాయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాస్తే దానిపై విచారణ జరిపేందుకు సివివిని ఒప్పించేలా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హోదాలో నేను వ్యక్తిగతంగా చొరవ చూపుతానన్నారు. తెలంగాణాలో అమృత్ పథకం సక్రమంగా అమలవుతుందన్నారు. ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదని, కాంట్రాక్టు కట్టబెట్టడంతో పక్షపాతం చూపలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భావించాల్సి వస్తుందన్నారు.

## ఇద్దరు నిషేధిత అజ్ఞాతదళ సభ్యులు అరెస్టు

### పోలీసుల అదుపులో మహిళా కొరియర్: ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** జిల్లాలోని చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని దానవాయిపేట గ్రామ శివారులో సోమవారం ఉదయం 10.30 గంటల సమయంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా వరంగల్ నుంచి వైద్య చికిత్సలు చేయించుకొని మరలా అడవిలోకి వెళ్తున్న ఇద్దరు నిషేదిత సీపీఐ మావోయిస్టు అజ్ఞాత దళ సభ్యులను, చర్ల పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన ముఖ్యమైన పత్రాలు, విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరితో పాటు ఒక మహిళా కొరియర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు వివరాలు వెల్లడించారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ బూరుగులంక గ్రామానికి చెందిన కరటం జోగా అలియాస్ రాజేష్ 1994లో నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరాడు. 1994 నుంచి 1998 వరకు నాలుగు సంవత్సరాల పాటు కిష్టారం ఏరియా కమిటీలో సభ్యుడిగా పనిచేశాడు. 1998 సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్‌గా ప్రమోషన్ పొంది 2006 వరకు కిష్టారం ఏరియా కమిటీలో పనిచేశాడు. ఇతనిపై రూ.20 లక్షల రివార్డు ఉంది. చత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గొండపల్లి గ్రామానికి చెందిన పూనమ్ జోగాల్ అలియాజ్ రాజు 2022లో సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరి సౌత్ బస్తర్ డివిజన్, జేగురుగొండ ఏరియా కమిటీలోని బాసగూడ ఎల్వోఎస్ సభ్యుడిగా పనిచేశారు. వీరితో పాటు చర్ల మండలానికి చెందిన గీత గాయత్రి మావోయిస్టు పార్టీ కొరియర్‌గా పనిచేస్తున్నారు.


తెలంగాణ ప్రభుత్వం, దేవాదాయ మరియు ధర్మదాయ శాఖ
శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానము
గ్రామం: అమ్మాపురం, మండలం : చిన్న చింతకుంట, జిల్లా : మహబూబ్‌నగర్

సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

Ref : 96/SKSO/2024 తేది: 22.09.2024

ఇందుమూలంగా సమస్త వ్యాపారస్తులకు తెలియజేయడం ఏమనగా శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానము, అమ్మాపురం గ్రామం, చిన్నచింతకుంట మండలము, మహబూబ్‌నగర్ జిల్లా సదరు దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా 2024-2025 సం॥రమునకుగాను పూలు, పూలదండలు, పూజా సామాగ్రి బహిరంగ వేలము మరియు సీల్ టెండర్స్. 1) దేవాలయంకు నిత్యపూజలకు పూలదండల సరఫరా చేయు హక్కు. 2) పండుగలు పర్వదినాలలో పూల అలంకరణ చేయు హక్కు. 3) దేవస్థానమునకు పర్వదినాలలో రంగులు వేయుటకు హక్కులు. 4) పర్వదినాలలో విద్యుత్ అలంకరణ చేయు హక్కు. 5) దేవస్థానమునకు వివిధ రంగులు సరఫరా చేయు హక్కు. 6) దేవస్థానం దగ్గర తాత్కాలిక క్యూలైన్ ఏర్పాటు (ఐరన్) చేయు హక్కు. 7) దేవస్థానమునకు చలువ పందిర్లు ఏర్పాటు చేయు హక్కు. 8) టెంట్‌హౌజ్ సామాగ్రి సరఫరా చేయు హక్కు వాటికి సీల్ కవర్ కొటేషన్స్ ద్వారా ఇచ్చుటకు దేవాదాయశాఖ వారు నిర్ణయించడమైనది. తేది: 28.09.2024 ఉ.10.00గం.లకు ఇట్టి బహిరంగ వేలం మరియు సీల్ కవర్ కొటేషన్స్ తెరవబడును. మరిన్ని వివరాలకు దేవస్థానము కార్యాలయమును సంప్రదించగలరు. సెల్ : 8897483788.

DIPR.No.4447-PP/CL/Advt/1/2024-25 తేది: 23.09.2024 సం/-.కార్యనిర్వాహణాధికారి.



శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము
యాదగిరిగుట్ట - యాదాద్రి భువనగిరి జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ ప్రకటన

ఆర్.సి.నం.సి1/153/2024 తేది: 21.09.2024

క్ర.సం. పని వివరములు, అంచనా విలువ రూ: (1) శ్రీ స్వామి వారి గిరిప్రదక్షిణ గురించి ముఖ్యమైన ప్రదేశాలలో ఫ్లెక్సీ హోర్డింగ్ ఏర్పాటు - 2,40,000-00. 2. కొండపైన శివాలయం వద్ద తూర్పు దిక్కున క్రిందకు దిగుమెట్ల ప్రక్క భాగమున రాయితో నిర్మాణము చేసి ఎర్రమొరంతో లెవల్ చేయుట. 4వ పిలుపు - 1,71,300-00. 3. కొండపైన గుండం వద్ద పారాపెట్ వాల్ నిర్మించుట 6వ పిలుపు- 1,17,293-00. 4. సానిటరి మెటీరియల్స్ సప్లయి సీల్డు కొటేషన్స్. 5. శ్రీ స్వామి వారి కొండపైన ఎస్.పి.ఎఫ్ ఆఫీసర్స్ రూమ్‌నకు ఫర్నీచర్ ఏర్పాటు - 1,82,830-00. 6. దేవస్థాన బస్సును బహిరంగ వేలం ద్వారా విక్రయించుట- 2,95,000-00. 7. దేవస్థాన డిసిఎమ్ వాహనం బహిరంగ వేలం ద్వారా విక్రయించుట: 1,80,000-00. 8. దేవస్థానం నందు గల గ్రౌండ్ ఫ్లోర్ మోటర్స్ పంపు సెట్ ఎమ్‌సి ద్వారా నిర్వహణ - 1,89,000-00. 9. సక్సెస్ కాబడిన బోర్ వెల్స్‌కు బోర్ మోటార్స్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు-6,88,812-00. 10. దేవస్థానమునకు అవసరమగు సబ్‌మెర్సిబుల్ పంప్‌సెట్స్ మరియు ఓపెన్‌వెల్ పంప్‌సెట్స్ ఏర్పాటు - 3,02,366-00. 11. దేవస్థానమునకు ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు. సీల్డు కొటేషన్స్ పని ప్రారంభించిన తేది నుండి (11) మాసములు వరకు. 12. ప్రధాన ఆలయమునకు మరియు ఉప ఆలయమునకు పూల అలంకరణ- సరఫరా ఉత్తర్వులు ఇచ్చిన తేది నుండి తేది: 31.03.2026 వరకు వచ్చు విశేష దినములకు పూల అలంకరణ. 13. దేవస్థానము గోశాలలో గల గోమాతలకు పచ్చిగడ్డికుట్టి (కట్‌చేసిన గడ్డి) సరఫరా ఒక సంవత్సర కాల పరిమితి వరకు. • బిడ్డు సమర్పించుటకు ప్రారంభపు సమయం తేది: 25.09.2024 ఉదయం 11.00గం.లకు. • బిడ్డు సమర్పించుటకు చివరి సమయం తేది: 30.09.2024 సాయంత్రం 05.00గం.లకు. • టెక్నికల్ బిడ్డు తెరుచు సమయం తేది: 01.10.2024 మధ్యాహ్నం 01.00గం.లకు. • ప్రైస్ బిడ్స్ తెరుచు సమయం తేది: 01.10.2024 మధ్యాహ్నం 02.00గం.లకు. మిగతా వివరములు https://tenders.e-procurement.gov.in వెబ్‌సైట్ సందర్శించగలరు లేదా ప్రధాన కార్యాలయం నందు సంప్రదించగలరు. సంప్రదించవలసిన నెం.: 8333994003, 8333994016, 833994022.

సం/-. శ్రీ ఎ.భాస్కర్‌రావు, కార్యనిర్వహణాధికారి.

DIPR.No.4456-PP/CL/Advt/1/2024-25 తేది: 23.09.2024

వార్త

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.

-ఖలీల్ జీబ్రాన్

# రాక్షసక్రీడను నియంత్రించలేమా?

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృతరూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకివస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక, వారిలో వారు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలు చేసుకోవడానికి వెనుకాడడం లేదు. ఇన్నేళ్లుగా ఇంతగా సాగుతున్నా ర్యాగింగ్ కారకులపై పాలకులు నిర్దిష్టమైన చర్యలు తీసుకొని నిరోధించలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు స్పష్టమైనసాక్ష్యాలతో వెలుగుచూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి కారకులకు శిక్ష వేయించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతున్నది. ర్యాగింగ్ భూతాన్ని అణచివేసేందుకు నాలుగైదు దశాబ్దాల క్రితమే చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. చట్టాలకు సామాన్యులు లోకవ అయితే సమర్థులకు చట్టాలు లోకువ అవుతున్నాయి. ఈ కారణంగా నిందితులు ఏదోరకంగా బయటపడగలుగుతున్నారు. అందులోనూ నిందితుల్లో ఎక్కువ శాతం రాజకీయ అండదండలున్న లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడం అధికారులు వారిజోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారే మోననిపిస్తున్నది. దీంతో ఎవరు ఏం చేసినా, ఎన్ని హెచ్చరికలు చేసినా భయం లేకుండాపోయి నిరాటంకంగా ర్యాగింగ్ జరుగుతున్నది. సీనియర్ల వేధింపులపై 2019- 21 మధ్యకాలంలో విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యుజిసి)కి అందిన ఫిర్యాదులు కొద్దిగా తగ్గినట్టు కన్పించినా అది కొవిడ్ విజృంభణ వల్లనేనని తెలుస్తు న్నది. 2022లో యుజిసికి దాదాపు పదకొండువందల ఫిర్యాదులు అందితే 2023 నాటికి అది పన్నెండువందల నలభైకి చేరుకుంది. ఫిర్యాదులు అంది నమోదు చేసిన ఈ ర్యాగింగ్ సంఘటనలు మాత్రమే యుజిసికి అందు తున్నాయి. తమ కాలేజీ గౌరవం కోసం, ఇతర కారణాల వల్లనో యాజమాన్యాలు ర్యాగింగ్ సంఘటనలను కప్పిపుచ్చుతున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. గతంలో విద్యాసంవత్సరం ఆరంభంలోనే ఇవి జరిగేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. యేడాదంతా ఎప్పుడుపడితే అప్పుడు జరుగుతూనే ఉన్నట్లు సమాచారం. అంతెందు కు వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థిని ఆత్మ హత్య, వయనాడ్‌లోని వెట్నరి వైద్యవిద్యార్థి సిద్ధార్థ బలవన్మరణం జనవరి, ఫిబ్రవరి నెలలో జరిగినవే. ర్యాగింగ్ నియంత్రణ విషయంలో విద్యాసంస్థల యాజ మాన్యాలు, ప్రభుత్వాలు అంత కఠినంగా వ్యవహరించ డం లేదనిపిస్తోంది. గత ఆరేళ్లలో దేశంలో రెండు డజన్ల మందికిపైగా మెరికల్లాంటి విద్యార్థులు ఈ రాక్షస క్రీడకు బలయ్యెపోయారు. కొందరు ఏకంగా చదువులకు స్వస్తి చెప్తున్నారు. ఈ ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ లాంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెప్తారు. ఇది రానురాను అన్ని కళాశాలలకు పాకింది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీలో అడుగు పెట్టిన విద్యార్థులకు బెరుకు భయం పోగొట్టుకోవడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం. ఆరంభ దశలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక విద్యుత్‌కేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనుసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీలసాహిత్యం నీలిచిత్రాలు, మత్తు పదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్ఠకు చేరుకున్నది. తెలుగు రాష్ట్రాల్లో కూడా మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. అకారణంగా ఎంతో భవిష్యత్ ఉన్న తమపిల్లలను కోల్పోయిన ఆ కుటుంబాలకు గర్భశోకం ఎలా తీరుతుందో ఒక్కసారి ఆలోచించాలి. వివేచణ, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక అకృత్యాలకు పాల్పడుతూ ర్యాగింగ్ పేరుతో హింసించే వారిని విద్యార్థులంటే విద్యా ర్థుల లోకానికే అగౌరవం. ర్యాగింగ్‌ను అదుపు చేయడాని కి ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. చర్చలు, తర్జనభర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విషసంస్కృతిని నిరోధించేందుకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకు వచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్ర శాసనసభ ఆమో దించిన ఈ ర్యాగింగ్ చట్టం ప్రకారం వేధింపులకు గురి చేసినవారికి ఆరునెలలు జైలుశిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధించవచ్చు. కిడ్నాప్ చేసినా, లేక ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయినా ఐదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా,ఆత్మహత్యకు ప్రేరేపించినా జీవితకాలం లేదా పదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటిని మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయావిద్యాసంస్థల నుంచి తొలగించడమేకాక, వారిని మరొక చోట ఎక్కడా చేర్చుకోరాదని ప్రకటనలో పేర్కొంది. చట్టమైతే చేశారు. కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపించింది. దేశమంతా ఇదే పరిస్థితి ఉంది. అందుకే ఈ రాక్షసక్రీడ యేదాదియేడాదికి పెరిగిపోతున్నది. శిక్షల శాతాన్ని పరిశీలిస్తే ఏమేరకు చట్టం అమలవుతున్నదో స్పష్టమవుతుంది. రాజకీయాలకు అతీతంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలిగితేనే ర్యాగింగ్‌కు పాల్పడిన వారికి, ప్రోత్సహించేవారికి తిరుగులేని హెచ్చరికలు అందించగలుగుతాం. ఈ ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, కేసులు అన్నీ నిష్ప్రయోజనమే.

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.



హెచ్.లాంగ్‌ఫెలో

నీవెవరినో చూసి అనుకరించాలనుకునే కంటే నీకు నీవు సహజంగా ఉండటం ఎంతో శ్రేయోదాయకం.



బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### ఒక దేశం ఒకే ఎన్నిక

కేంద్రప్రభుత్వం ఒకదేశం,ఒకే ఎన్నికల విధానానికి అంగీకారం తెలిపింది. అది చట్టమై, కార్యరూపం దాల్చడానికి మొదటిగా అవసరమైన కేబినెట్ ఆమోదం పొందింది. అయితే ఈదిశగా ఇది మొదటి అడుగు మాత్రమే. వాస్తవ రూపం పొందాలంటే చాలాదూరం, సమయం,కృషి అవసరమవుతాయి. నిజానికి దేశమంతా, రాష్ట్రాల, స్థానిక సంస్థలు సహాఎన్నికల్ని ఒకేసారి పూర్తి చేయాలనుకోవడం ఒక ఆదర్శం. అది ఆచరణలో పెట్టడానికి మాత్రం ఇప్పుడున్న వాతావరణం కానీ, సంసిద్ధత గానీ సరిపోదు. ఉదాహరణకి ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు. జమ్మూ కాశ్మీర్, హర్యానా, మహారాష్ట్రలకు ఒకేసారి జరపొచ్చు. కానీ పండుగలు, భద్రత పేరుతో మహారాష్ట్ర ఎన్నికల్ని ఎన్నికల సంఘం వెనక్కి పెట్టింది. మూడు రాష్ట్రాల ఎన్నికల నిర్వహణకే ముప్పయిసార్లు ఆలోచించాల్సి వస్తే దేశమంతా ఒకేసారి చేయగలగడం ఆలోచించగలమా?

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలి

ప్రకృతి వైపరీత్యాలకు తోడు ఫార్మాకంపెనీల్లో అకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటి దుష్ఫలితాలు భయంకరంగా ఉంటున్నాయి. ప్రాంతంఏదైనా కార్మికుల సంఖ్యను బట్టి లోపల ఫైర్ సేఫ్టీ పరికరాలు, అంబులెన్స్ అత్యవసర వైద్యం ఖచ్చితంగా ఉండాలి. ప్రమాదాల నివారణకు విధుల నిర్వహణలో ప్రత్యేక నిపుణత గలిగేటట్లు జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వాలి. పరిహారం ఎంత ఇచ్చినా ప్రాణం కోల్పోయిన కార్మికుడి లోటు ఎవ్వరం తీర్చలేరు. కనుక యాజమాన్యాలు తగిన చర్యలు ఏర్పాటు చేసుకోవాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### గెజిటెడ్ హోదా కల్పించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇటీవల కాలంలో గురుకులాలలో జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్‌పోస్టులను భర్తీ చేసింది. వీరికి గెజిటెడ్ హోదా ప్రభుత్వం కల్పించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్‌లకు గెజిటెడ్ హోదాకల్పించారు. కానీ గురుకులాలలో జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్స్ కు కల్పించలేదు. గురుకుల లెక్చరర్స్ లలో చాలా మంది డాక్టరేట్ పట్టభద్రులున్నారు. వారికికూడా గెజిటెడ్ హోదా కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### నిరుపయోగంగా 'ఇ-దర్శన్' కేంద్రాలు

దేశవ్యాప్తంగా సుమారు 100కుపైగా ముఖ్య ప్రాంతాల్లో టిటిడీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన 'ఇ-దర్శన్' కేంద్రాల ద్వారా ఆఫ్‌లైన్ విధానంలో దర్శనం, సేవ టికెట్‌లు, వసతి గదులు భక్తులు సులభంగా పొందేవారు. గత ఐదు సంవత్సరాలుగా వీటిని పూర్తిగా మూసివేయడం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తిరుమల శ్రీవారిదర్శనానికి సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనం, ఆర్జిత సేవ టికెట్‌లు, వసతి గదులు బుకింగ్‌లను మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో కేటాయించడంతో సామాన్యభక్తులు శ్రీవారి దర్శనానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. టిటిడి అధికారిక వెబ్‌సైట్, యాప్ ద్వారా స్వయంగా టికెట్‌లు బుక్ చేసుకోలేని భక్తులు బయట ఇంటర్నెట్ కేంద్రాలను సంప్రదించి అధికమొత్తంలో డబ్బులు చెల్లించి దర్శన టికెట్‌ల కోసం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ఊపిరిపీల్చుకుంటున్న శ్రీలంక

శ్రీలంక మళ్లీ ఊపిరిపీల్చుకుంటోంది. మళ్లీ కొత్త అడుగులు వేస్తోంది. లాటిన్ అమెరికా దేశాలలో లాగే ఇక్కడ కూడా ఎర్ర సూరీడు అందలం ఎక్కబోతున్న నేపథ్యంలో కొత్త ఆశలతో కొత్త ఆలోచనలతో తన ప్రయాణం సాగించడానికి శ్రీలంక ఎదురుచూస్తోంది. ఉక్కిరిబిక్కిరి అయిన ఆర్థికవ్యవస్థను, అందు వల్ల వచ్చిన జనబాహుళ్య వ్యతిరేకతను తిరిగి నమ్మకంగా మలుచుకోవడం అతిపెద్ద సవాల్. చైనా ఇచ్చిన అప్పుల ఊబిలో పడిన శ్రీలంక ఓడరేవును 99 యేళ్లపాటు లీజుకు ధారాదత్తం చేసి ఇప్పుడు బిత్తర చూపులు చూస్తోంది. ప్రజల నిర్ణయాల ఆధారంగా మాత్రమే ప్రభుత్వ పాలసీలు రూపకల్పన జరగాలి తప్ప విశృంఖల విచ్చలవిడితనం పనికిరాదు.

-భారత అవినాష్, జనగామ

### పెరిగిన మాతాశిశు మరణాలు

తెలంగాణ రాష్ట్రంలో మాతా శిశు మరణాలు అధికమైనవి అని వివిధ వర్గాలు తెలుపుతున్నాయి. దీనిపై ప్రభుత్వం నివేదిక తయారు చేసి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు నిర్లక్ష్యం వహించకుండా చూడాల్సి న బాధ్యత ఉంది. రవాణా సౌకర్యం లేని మారుమూల ప్రాంతాలకి వైద్యులను కేటాయించి గర్భిణీ స్త్రీలకు వైద్యపరమైన సూచనలుచేస్తూ నాణ్యమైన, వైద్యసదుపాయాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం మాతాశిశు మరణాలరేటు తగ్గించేవిధంగా చర్యలు తీసుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పెరుగుతున్న ఆత్మహత్యలను నిరోధించలేమా?

***ఆత్మహత్యల ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఒత్తిడి, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక వ్యాధులతో కూడా బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. భారతదేశం తన జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ 21నవంబర్ 2022న మొదటి ఆత్మహత్యనిరోధక విధానాన్ని ప్రారంభించింది. 2025నాటికి సమర్థవంతమైన నిఘాయంత్రాంగాలను ఏర్పాటు చేయడం, 2027 నాటికి ప్రతి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్య నిరోధక సేవలను ఏర్పాటు చేయడం, అన్ని విద్యాసంస్థలలో 2030నాటికి మానసిక ఆరోగ్యపాఠ్యాంశాలను చేర్చడంద్వారా 2030నాటికి ఆత్మహత్య మరణాలను 10శాతం తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.***

దుంగ జయరాం

మహారాష్ట్ర థానేలో 28యేళ్ల సివిల్ సర్వీసెస్ ఔత్సాహికుడు భవనంలోని ఎనిమిదో అంతస్తుల నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడనే వార్త అందరిని కలచివేసింది. నేడు భారతదేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రజారోగ్య సంక్షోభం ఆత్మహత్య యువతలో మరణానికి ఇది ప్రధాన కారణం. ఆత్మహత్య అనేది సంక్లిష్టమైన మానవ ప్రవర్తన. మనదేశంలో ప్రతి యేడాది లక్షల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశ చరిత్రలో 2022లో అత్యధికంగా 1,70,924 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ విషయాన్ని 4 డిసెంబరు 2023న జాతీయ నేర గణాంక సంస్థ (నేషనల్‌క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) విడుదల చేసిన తాజా నివేదిక తెలిపింది. 2021తో పోలిస్తే ఇది4.2శాతంఅధికం. ఇదేకాలంలో ఆత్మహత్యల రేటు కూడా 3.3శాతం పెరిగింది. సంవత్సరంలో ప్రతి లక్ష జనాభాకు ఆత్మహత్యలు చేసుకున్న వారి సంఖ్యను ఆత్మహత్యల రేటుగా పిలుస్తారు. ఇది 2022లో 12.4గాఉంది. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో విద్యార్థులు, రైతులు కూడా ఉంటున్నారు. 2022లో వ్యవసాయ రంగంలో 5,207 మంది రైతులు, 6,083 మంది వ్యవసాయ కార్మికులు మన దేశంలో ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలోని మొత్తం ఆత్మహత్య బాధితుల్లో వీరి శాతం 6.6శాతంగా ఉంది. 22,746 (13.3శాతం) ఆత్మహత్యలతో మహారాష్ట్ర మొదటిస్థానంలో ఉండగా తమిళనాడు 19,834 (11.16శాతం), మధ్యప్రదేశ్ 15,386 (9.0శాతం) కర్ణాటక 13,606 (8.0శాతం) పశ్చిమబెంగాల్ 12,669 (7.4 శాతం)లతో తరువాత నాలుగవ స్థానాలలో నిలిచాయి. సగానికిపైగా ఈ ఐదు రాష్ట్రాలలో నమోదవ్వగా మిగిలిన సగం23 రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల ఖాతాల్లోకి వెళ్లాయి. మన తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ 9980 (5.8శాతం)తో ఏడవ స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ 8908 (5.2 శాతం)తో 9వ స్థానంలోఉంది. ఆత్మహత్యల రేటులో 43.1మంది మరణాలతో సిక్కిం ప్రథమ స్థానంలో ఉండగా అండమాన్ నికోబార్ 42.8, పుదుచ్చేరి రెండవ,మూడవ స్థానాలలోను, తెలంగాణ 26.3, ఆంధ్రప్రదేశ్ 16.8మరణాలతో వరుసగా ఆరు,పధ్నాలుగు స్థానాల్లో ఉన్నాయి. చివరిస్థానంలో బీహార్ 0.6తో ఉంది. 2022లో జరిగిన మొత్తం ఆత్మహత్యలలో 18నుండి30 సంవత్సరాల వయస్సుగల యువకులు 35శాతం ఉన్నారు. ఇది అత్యధిక వాటా 30నుండి45సంవత్సరాల వయస్సుగల పెద్దలు 32 శాతం ఉన్నారు. 2021నుండి 2022 మధ్యకాలంలో ఆత్మ



హత్యలు మిజోరంలో 54.5శాతం అత్యధికంగా పెరిగాయి. తరువాత జమ్మూకాశ్మీర్‌లో 30.8శాతం, జార్ఖండ్‌లో 19.5 శాతం పెరిగాయి. ఈ శాన్యప్రాంతంలోని పొరుగున ఉన్న మణిపూర్‌లో అత్యధికంగా 46.9శాతం క్షీణత నమోదైంది. పెద్ద రాష్ట్రాలలో హిమాచల్‌ప్రదేశ్‌లో నివేదించబడిన ఆత్మహత్యలలో గణనీయమైన తగ్గుదల ఉంది. 2021 నుండి 2022మధ్య 28శాతం తగ్గింది. బీహార్, పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో ఆత్మహత్యలు వరుసగా 15శాతం,6.2శాతం, 6.1శాతం తగ్గాయి. మొత్తం ఆత్మహత్యల సంఖ్య యేటా రెండు శాతం పెరిగితే, విద్యార్థుల ఆత్మహత్యలు నాలుగు శాతం పెరిగాయని ప్రతిష్టాత్మక ఐసి3 సంస్థ తెలిపింది. 2022లో బలవంతంగా ప్రాణాలు తీసుకున్న విద్యార్థుల సంఖ్య 13,044గా ఉంది. ఈ సంఖ్య ముందరి యేడాది 6,654, అత్యధిక విద్యార్థుల ఆత్మహత్యలతో మహారాష్ట్ర 1764అగ్రస్థానంలో ఉండగా,తమిళనాడు 1416,మధ్యప్రదేశ్ 1340, ఉత్తరప్రదేశ్ 1060, జార్ఖండ్ 824 తర్వాతిస్థానాల్లో ఉన్నాయి. దేశంలో జరిగిన మొత్తం విద్యార్థుల ఆత్మహత్యల్లో ఏకంగా 49 శాతం ఈ ఐదురాష్ట్రాలలో జరగడం గమనార్హం. అపఖ్యాతిపాలైన కోటా కోచింగ్ సిటీతో రాజస్థాన్ 571మంది విద్యార్థుల ఆత్మహత్యలతో పదోస్థానంలోఉంది. 31.7శాతం కుటుంబ సంబంధిత సమస్యలు, 18.4 శాతం శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు, 4.8 శాతం వివాహ సంబంధిత ఆందోళనలు, 4.5 శాతం ప్రేమ వ్యవహారాలు, 4.1 శాతం రుణభారం దివాలా, 1.9 శాతం ఉపాధి లేమి, 1.2 శాతం పరీక్షలలో వైఫల్యం, 1.2 శాతం వృత్తిపరమైన సమస్యలు, 1.2శాతం ఆప్తుల మరణాలు, 1.1 శాతం ఆస్తి తగాదాలు, 0.8 శాతం పేదరికం, 0.5 శాతం సామాజిక అపఖ్యాతి, 0.5 శాతం అక్రమ సంబంధాలు, 0.2 శాతం నపుంసకత్వం లేదా వంధ్యత్వం, 10.4శాతం తెలియని, 10.7శాతం ఇతర కారణాలతో తనువు చాలిస్తున్నారు. వరకట్న సంబంధిత కారణాల వల్ల స్త్రీలలో ఆత్మహత్య మరణాలు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నాయి. మొత్తం ఆత్మహత్యలలో దాదాపు 77శాతం వృత్తిపరమైన వర్గాలలో జరుగుతున్నాయి. ఆత్మహత్యల ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఒత్తిడి, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక వ్యాధులతో కూడా బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. భారతదేశం తన జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమమంత్రిత్వశాఖ 21నవంబర్ 2022నమొదటి ఆత్మహత్యనిరోధక విధానాన్ని ప్రారంభించింది. 2025నాటికి సమర్థవంతమైన నిఘాయంత్రాంగాలను ఏర్పాటు చేయడం, 2027 నాటికి ప్రతి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్యనిరోధక సేవలను ఏర్పాటుచేయడం,అన్ని విద్యాసంస్థలలో 2030నాటికి మానసిక ఆరోగ్య పాఠ్యాంశాలను చేర్చడం ద్వారా 2030నాటికి ఆత్మహత్య మరణాలను 10శాతం తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. ●

# అతిశీ సమర్థతకు దక్కిన అరుదైన గౌరవం



డాక్టర్ తిరుణహరి శేషు

ఎమ్మెల్యే అయిన నాలుగు సంవత్సరాలకి, మంత్రి అయిన 18 నెలలకే ఢిల్లీఎనిమిదవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 43 సంవత్సరాల ఉన్నత విద్యావంతురాలు అతిశీ మర్లేనా సింగ్ దేశవ్యాప్తంగా వార్తలలో నిలిచారు. దక్షిణ ఢిల్లీలోని కల్కాజి శాసనసభ నియోజకవర్గం నుండి 2020లో ఆమ్ ఆద్మీపార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన అతిశీ ఢిల్లీ లిక్కర్ కుంభ కోణంలో అరెస్టు అయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా స్థానంలో విద్యాశాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే తన పనితీరుతో అటు ప్రజల్లోనూ, ఇటు పార్టీలోను కీలకనేతగా ఎదిగారు. అదే లిక్కర్ కుంభకోణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్న సందర్భంలో ప్రభుత్వ పాలనలో కీలకంగా వ్యవహరించిన అతిశీ తన సమర్థతను నిరూపించుకున్నారు. లిక్కర్ కుంభకోణంలో కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు బెయిల్ ఇస్తున్న సందర్భంలో పెట్టిన కండిషన్స్‌తో కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగలేని నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ స్థానంలో అతిశీని లెజిస్లేటివ్ పార్టీనేతగా ఎన్నుకోవడం అతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం తన సమర్థతకు దక్కిన అరుదైన గౌరవంగానే భావించాలి. అతిశీ ఆమ్ ఆద్మీపార్టీలో కార్యకర్తస్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు. ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలో 2015లో రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అతిశి అప్పటి విద్యాశాఖ మంత్రి మనీష్ సిసోడియాకి సలహాదారుగా పని చేసే సమయంలోనే ఢిల్లీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సంస్కరణలు ప్రారంభించింది. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఆరోగ్య రంగంలో మొహల్లా క్లినిక్‌లు(బస్తీ దవాఖానలు) మురికివాడలలో ప్రజలకు మౌలిక వసతులకల్పన, మహిళలకి ఆర్టీసీబస్సులలో ఉచిత ప్రయాణం, మహిళలకు నెలకి వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయంలాంటి పథకాల రూపకల్పనలో అతిశీ క్రియాశీల కంగా వ్యవహరించారు. ఢిల్లీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనలో అతిశీ భాగస్వామ్యమే తనని ఒక పాపులర్ నాయకురాలుగా నిలబెట్టింది. ఢిల్లీమోడల్ దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందటంలో అతిశీ కృషితనని ఒకసమర్థవంతమైన నాయకురాలుగా నిలబెట్టింది. విద్యా, ప్రజాపనులు, పర్యాటక, స్త్రీ శిశుసంక్షేమంలాంటి కీలకమైన శాఖల నిర్వహణలో అతిశీ తనదైన ముద్రవేసిందనేచెప్పాలి. పోటీచేసిన మొదటి ఎన్నికలలోనే 2019తూర్పు ఢిల్లీ లోక్‌సభ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గౌతమ్ గంభీర్ చేతిలో ఓటమి ఎదురైనా 2020శాసనసభ ఎన్నికలలో విజయంసాధించి అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఆమె సమర్థత,పనితీరుకి నిదర్శనం. సునీతా కేజ్రీవాల్,గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సోమనాథ్‌భారతి లాంటి వాళ్లని కాదని ముఖ్యమంత్రిగా అతిశీకి అవకాశం ఇవ్వటంతో కేజ్రీవాల్ బిజెపికి గట్టిసవాలే విసిరారని చెప్పాలి. గతంలో నితీష్ కుమార్ బీహార్‌లో జితిన్ రామ్‌మాంజితో చేసిన ప్రయోగం హేమంత్ సోరెన్ జార్ఖండ్‌లోచంపయ్ సోరెన్‌తో చేసిన ప్రయోగం విఫలమైన నేపథ్యంలో అతిశీతో ఢిల్లీలోకేజ్రీవాల్ చేసిన ప్రయోగం ఎంతవరకు విజయవం తమవుతుందనే చర్చ రాజకీయవర్గాలలో జరుగుతుంది. షెడ్యూల్ ప్రకారంగా 2025ఫిబ్రవరిలో ఢిల్లీశాసనసభ ఎన్నికలు జరిగే వరకు అంటే మరొక నాలుగు నెలలు అతిశీ ఢిల్లీకి ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం ఉంటుంది. ప్రజాసమస్యలపైన తక్షణమే స్పందిస్తారనే పేరున్న అతిశీ ఈ నాలుగునెలలో తనమార్క్ పాలనను అందిస్తారనటంలో సందేహంలేదు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతపార్టీకి విధేయురాలుగా కేజ్రీవాల్‌కి నమ్మినబంటుగా మళ్లీ కేజ్రీవాల్‌ని ఢిల్లీకి ముఖ్యమంత్రిగా చేయటమే మా కర్తవ్యం అనిచెబుతూ ఢిల్లీ ప్రజలకు మరింత మంచిపాలన అందిస్తామనే హామీని కూడా ఇచ్చారు. దేశంలో ఉన్న 28రాష్ట్రాలలో మమత బెనర్జీ,అతిశీలు మాత్రమే మహిళా ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్నారు. షీలా దీక్షిత్, సుష్మాస్వరాజ్ తర్వాత ఢిల్లీ పాలనా పగ్గాలు చేపట్టిన అతిశీకి రాబోయే రోజులలో అనేక సవాళ్లు ఎదురుకాబోతున్నారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంతో ప్రతిష్ట మసకబారిన ఆమ్‌ఆద్మీపార్టీని రాబోయేశాసనసభ ఎన్నికలలో గెలిపించే పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవడంతోపాటుప్రతిపక్షాల నుండి వచ్చే విమర్శలను సమర్థవంతంగా ఎదుర్కొని పార్టీప్రతిష్టను నిలబెట్టే బాధ్యతఇప్పుడు అతిశీపైనే ఉన్నది. ఆక్స్‌ఫర్డ్‌లాంటి అత్యున్నత విద్యాసంస్థలో చదువుకున్న ఉన్నత విద్యావంతురాలైన అతిశీకిసవాళ్లు ఎదుర్కోవటంపెద్ద కష్టంకాదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ●



ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ

# ప్రకృతి విపత్తులు నేర్పుతున్న పాఠాలు



బోరెడ్డి అయోధ్యరెడ్డి

కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షాలతో తెలుగు రాష్ట్రాలు వరదలతో అతలాకుతలం అయ్యాయి. కనీవినీ ఎరుగని రీతిలో ఒకేరోజు 40 నుంచి 50సెంటీమీటర్ల వరకు వర్షాలు కురిసి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలను ముంచెత్తడంతో పాటుగా, విజయవాడలో ప్రళయం సృష్టించాయి. ఈ వరదల కారణంగా లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఈ కుంభవృష్టి కారణంగా బుడమేరు పొంగి విజయవాడలో 2.76లక్షల మందిని ముంచివేసింది. ప్రజలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. ఒక్కో కుటుంబం లక్ష నుంచి 10 లక్షల రూపాయల వరకు నష్టపోయింది. భద్రాచలం, మహబూబాబాద్‌లు ముంపు బారిన పడి తెలంగాణలో రూ.9వేల కోట్లు నష్టం జరిగినట్టు తేలింది. దీనికి ప్రధాన కారణం అక్రమ కట్టడాలే. బుడమేరు కట్ట నుంచి వంద అడుగుల వరకు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంతో, నీరు ప్రవహించే దారిలేక విజయవాడ వరదలపాలైంది. సిడ్నీ, బెర్లిన్, న్యూయార్క్, లండన్ వంటి నగరాలు నదుల ఒడ్డునే ఉన్నా అక్కడ ఎప్పుడూ వరదలు రాలేదు. అందుకు కారణం అక్కడ నదులను ఆక్రమించి నిర్మాణలు చేపట్టకపోవడమే. మనిషి స్వార్థంతో ప్రకృతి నాశనమవుతున్నది. ఆ ప్రకృతి మనిషిపై తిరగబడి ప్రతీకారం తీర్చుకుంటున్నది. దాని ఫలితమే అతివృష్టి, అనావృష్టి. వాతావరణంలో విపరీతమైన మార్పులు విపరీతమైన వేడికి కారణమవుతున్నాయి. విచ్చలవిడిగా చెట్లు నరకడం, దానికి తోడు కాలుష్యాన్ని పెంచడం మనిషి చేస్తున్నాడు. ఇసుక దోపిడీ, గనుల దోపిడీ, విచ్చలవిడిగా భూకబ్జాలు పెరిగిపోయాయి. చెరువులు, నదులు, అడవుల కబ్జాలకు పాల్పడి ప్రకృతి వనరులను దోచుకుంటున్నారు. మానవుడి స్వార్థానికి అంతులేకుండా పోయింది. దీనికితోడు వాహనాలు, ఫ్యాక్టరీల ద్వారా విపరీతమైన కాలుష్యాన్ని వాతావరణంలోకి వదులుతున్నారు. దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ సంభవించి కరవు కాటకాలు ఏర్పడుతున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యమనేది ప్రపంచానికి పెనుసవాల్‌గా తయారైంది. వాతావరణ మార్పుల కారణంగా దేశంలోని తీరప్రాంత నగరాలకు రానున్న కాలంలో భారీ ముప్పు పొంచి ఉన్నదని బెంగుళూరుకు చెందిన సెంటర్ ఫర్ స్టడీ సైన్స్ టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఈపీ) తెలిపింది. ఈ అధ్యయనం ప్రకారం 2030 నాటికి ముంబై 10శాతానికి పైగా మునిగిపోతుంది. కొచ్చిన్, ఉడిపి, మంగళూరు, విశాఖ,పూరీ నగరాలకు ముంపు ముప్పు ఉన్న దని ఈ అధ్యయనం తెలిపింది. పట్టణీకరణ పెరిగిన తరు వాత నగరాలలో భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయి. భూముల ధరలు విపరీతంగా పెరగటంతో స్మశానాలు, పార్కులు, నదులు, చెరువులు, ప్రభుత్వ భూములను ఇష్టానుసారం ఆక్రమించి అక్రమ నిర్మాణాలు కట్టడం ఎక్కువైపోయింది. ఎన్ని చట్టాలున్నా వాటిని పట్టించుకోకుండా నాలాలను ఆక్రమించి హైదరాబాద్ నగరంలో విపరీతంగా నిర్మాణాలు చేశారు. చెరువుల బఫర్‌జోన్లు ఆక్రమించి కట్టడంవల్ల వర్షాలు కురిసినప్పుడు ఆ నీరు చెరువుల్లోకి పోకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. దీని కారణంగా నగరంలో వర్షం పడితే రోడ్లు చెరువులుగా మారుతున్నాయి. అందుకే ఆక్రమణలతో నాశనమైపోయిన హైదరాబాద్ నగరాన్ని పున



రుద్ధరించటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నడుం బిగించారు. రాజధాని నగర విస్తరణకు అనుగుణంగా ప్రజలకు విస్తృత సేవలందించేలా, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ (హైడ్రా)ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ పరిధివరకు దాదాపు 2050చదరపు కిలోమీటర్లు, 27 మున్సిపాలిటీలు, 33 పంచాయతీలతో పాటు స్వయం ప్రతిపత్తితో హైడ్రా పేరిట మహానగరంలో కొత్త వ్యవస్థను ప్రభుత్వం తెచ్చింది. ఈ సంస్థ కమిషనర్‌గా ఐజీ స్థాయి అధికారి ఏవీ రంగనాథ్‌ను ప్రభుత్వం నియమించింది. చెరువులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాటిపై హైడ్రా చర్యలకు ఉపక్రమించింది. చెరువు ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం ప్రారంభించింది. బడాబాబులకు చెందిన కట్టడాలు, ఫామ్ హౌస్‌లు, ఇళ్లను కూల్చివేయటంతో వారి వెన్నులో వణుకు ప్రారంభమైంది. రెండున్నర నెలల వ్యవధిలో పలు ప్రాంతాల్లోని చెరువులు, పార్కుల్లో 262 నిర్మాణాలను నేలమట్టం చేసింది. 111.72 ఎకరాల స్థలం స్వాధీనం చేసుకుంది. 8 వరకు చెరువులు, పార్కులు రోడ్లపై ఆక్రమణలు తొలగించారు. నగరంలో నాలాలను ఆక్రమించుకోవటం వల్ల వర్షం దిగువకు వెళ్లలేని ప్రదేశాలను గుర్తించి అక్కడ కూల్చివేతలు చేపడతామని హైడ్రా కమిషనర్ తెలిపారు. నగరంలో పెద్ద నాలాలు 390కి.మీ. పొడవున ఉంటే వాటికి అనుబంధంగా మరో 1200 కి.మీ. పొడవున నాలాలున్నాయి. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో దాదాపు70శాతం నాలాలపై అక్రమనిర్మాణాలు వెలిశాయి. నాలాలను కాపాడాలని 300 కాలనీలకు చెందినవారు హైడ్రాకు ఫిర్యాదులు చేశారు. జంట జలాశయాల పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఇప్పటివరకు50 ఫిర్యాదులు అందాయి. ఇవేకాదు, అక్రమ నిర్మాణాలకుఅనుమతులిచ్చినఅధికారులపై ప్రభుత్వం చర్యలకు దిగింది. అటువంటి అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుచేసింది. బడాబాబులు, రాజకీయ నాయకులకు చెందిన ఫామ్‌హౌస్‌లు కూల్చివేయడంతో ప్రతిపక్షాలు గగ్గోలుపెడుతున్నాయి. అక్రమ కట్టడాల కూల్చివేతలపై ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కార్చడంమానాలి. కూల్చివేతలకు తాము అనుకూలమని చెబుతూనే విమర్శలు చేయటం తగదు. అక్రమ కట్టడాల కూల్చివేతల వల్ల కొంతమందికి తాత్కాలికంగా నష్టం కలిగినా, లక్షలాది మంది ప్రజలకు ఇది మేలు చేస్తుంది. విచ్చలవిడిగా భూ కబ్జాలు జరుగుతున్నాయని, చెరువులు, నదులు ఆక్రమణలకు గురవుతున్నాయని దశాబ్దాలుగా నిరంతరం చర్చలు, విమర్శలు చేసుకుంటూ వస్తున్నారు. పత్రికల్లో వీటిపై పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. అయినా ఆక్రమణలు ఎక్కడా ఆగడం లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎకరాలకు ఎకరాలు ఆక్రమించి అమ్మి సొమ్ము చేసుకొని వెళ్తున్నారు. ఆక్రమణలపై చర్యలకు ఎవరూ ఉపక్రమించటం లేదు. పిల్లిమెడలో ఎవరు గంట కట్టాలనేది ఇన్నాళ్లూ నడుస్తున్న చర్చ. దీనికి చెక్ పెడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రాను రంగంలోకి దింపి అక్రమ కట్టడాల అంతు తేలుస్తున్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్ల ఉన్న వాటిలో ఇప్పటికే నివాసం ఉంటున్నట్లయితే ఆ ఇళ్లను కూల్చబోమని హైడ్రా కమిషనర్ పేదలకు భరోసా ఇచ్చారు. భారతదేశంలో 85 శాతానికి పైగా జిల్లాలు వరదలు, అనావృష్టి, తుఫానుల వంటి ప్రకృతివైపరీత్యాలు ఎదుర్కొంటాయని ఐపీఇ గ్లోబల్, ఎస్రీ ఇండియా అధ్యయనం తేల్చింది. 2036 నాటికల్లా 147 కోట్ల మంది భారతీయులు వాతావరణ వైపరీత్యాలను ఎదుర్కొంటారని ఈ నివేదిక హెచ్చరించింది. భూతాపం, కర్బన ఉద్గారాల వల్ల 2100 నాటికి ఎవరెస్టు శిఖరంపై 70.99 శాతం హిమనీనదాలు అదృశ్యమవుతాయని అంచనా. ప్రకృతిని మనం ఇదేవిధంగా నాశనం చేసుకుంటూపోతే మన వినాశనాన్ని మనమే తెచ్చుకున్నట్లవుతుంది. కనుక ఈ విధ్వంసాన్ని ఆపటానికి అందరూ నడుం బిగించాలి. ప్రకృతి వనరులను కాపాడటానికి ప్రభుత్వం చేస్తున్న ఈ చర్యలను అన్ని పార్టీలు, ప్రజలు స్వాగతించాలి. నాకెందుకంటే.. నాకెందుకంటూ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించకుండా ఈ నగరం మనదంటూ అందరూ ముందుకొచ్చి నగర పరిరక్షణ కోసం కృషి చేయాలి. ●

# క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదు



## మేం కోరుకునేది నియమాల ఆధారిత పాలన, సార్వభౌమ త్వాలను గౌరవించాల్సిందే: భారత్ పిఎం నరేంద్ర మోడీ

## జోబైడెన్, కిషిద సేవలకు కూటమి నేతల ప్రశంసలు

**విల్మింగ్టన్, సెప్టెంబరు 23:** క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదని భారత ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. నియమాల ఆధారిత అంతర్జాతీయ పాలనకు, ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడానికి మాత్రం ఇది కట్టుబడి ఉంటుందని చెప్పారు. అమెరికాలోని విల్మింగ్టన్‌లో క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసంగిస్తూ పరోక్షంగా చైనాను ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశారు. 'ప్రపంచాన్ని ఉద్రిక్తతలు, సంఘర్షణలు చుట్టుముట్టిన పరిస్థితిలో భాగస్వామ్య విలువల ఆధారంగా క్వాడ్‌తో కలిసి పనిచేయడం మొత్తం మానవాళికి చాలా ముఖ్యం. అన్ని అంశాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. ఆరోగ్య భద్రత, అధునాతన సాంకేతికతలు, వాతావరణ మార్పులు, సామర్థ్య పెంపు వంటి రంగాల్లో సమ్మిళిత చొరవలకు మేం అనేక సానుకూల చర్యలు చేపట్టాం' అని మోడీ వివరించారు.

**సహకారం.. తదుపరి అడుగులపై చర్చలు**

కూటమిలో భాగస్వాముల మధ్య సహకారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సదస్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సముద్రయాన భద్రత, లాజిస్టిక్స్ వ్యవస్థ, మానవతా సాయాన్ని బలోపేతం చేయడం, విపత్తుల సమయంలో పునరావాస చర్యల్లో సహకరించుకోవడం పైనా చర్చించుకున్నారు. ఉత్తర కొరియా పోకడపైనా ప్రస్తావనకు వచ్చింది. త్వరలో పదవీకాలాలు ముగియబోతున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జపాన్ ప్రధాని ఫుమియొ కిషిద ఈ కూటమికి అందించిన సేవలను నేతలు శ్లాఘించారు. 2025లో క్వాడ్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుండటం సంతోషకరంగా ఉందని మోడీ చెప్పారు. ఆయన విడివిడిగా జపాన్ ప్రధాని ఫిమియొ కిషిద, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌లతో సమావేశమయ్యారు. మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్లు, రక్షణ, హరిత ఇంధనం సహా మరిన్ని రంగాల్లో పరస్పర సహకారం గురించి చర్చించారు. భారత్-జపాన్‌ల సంబంధాలు ప్రపంచ శ్రేయస్సుకు తోడ్పడతాయని అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంత శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు.

**సంయుక్త ప్రకటన విడుదల**

సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్యదేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం మునుపటి కంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది. మంచికి ఇదొక శక్తిగా నిలుస్తోందని, ఇండో-పసిఫిక్ ప్రాంతానికి సానుకూల ఫలితాలను అందిస్తుందని తెలిపింది. దాపరికం లేని అంతర్జాతీయ వ్యవస్థ, మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలకు కట్టుబడి ఉంటామని, ఐరాస సహా ఎలాంటి ప్రపంచ వేదికల ద్వారా బలప్రయోగానికి పాల్పడబోమని పేర్కొంది. కేన్సర్‌పై మూకుమ్మడి పోరుకు సహకరించుకుంటామని తెలిపింది. ఇండో- పసిఫిక్ విద్యార్థుల కోసం 5లక్షల డాలర్ల ఉపకార వేతనాలు ఇస్తామని భారత్ ప్రకటించింది.


**సదస్సులో తడబడిన యుఎస్ ప్రెసిడెంట్ బైడెన్**

క్వాడ్ సదస్సులో మోడీని పరిచయం చేసే క్రమంలో బైడెన్ తడబడ్డారు. 'నేను మీ అందరికీ కృతజ్ఞతలు చెబుతున్నాను. ఇప్పుడు ఎవరిని పరిచయం చేస్తున్నాను..?' అంటూ ఒక్క క్షణం ఆగిపోయారు. తదుపరి ఎవరు? అంటూ తన సిబ్బందిని గట్టిగా మరోసారి అడిగారు. ఇబ్బందికర పరిస్థితి నుంచి బయటపడేందుకు వారు తంటాలు పడ్డారు. 'చైనా మనల్ని పరీక్షిస్తోంది' అంటూ మైక్ ఆన్‌లో ఉండగా ఆయన ఇతర నేతలతో చేసిన వ్యాఖ్య కూడా చర్చకు తావిచ్చింది.

# ప్రపంచ ఘర్షణల పరిష్కారంలో మీ కృషి ప్రశంసనీయం

## నరేంద్రమోడీ ఉక్రెయిన్ పర్యటనకు జోబైడెన్ కితాబు

## భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాలి: అమెరికా



## యుఎస్ ప్రెసిడెంట్ నివాసంలో ఇరువురు నేతల చర్చలు

**విల్మింగ్టన్, సెప్టెంబరు 23:** యుద్ధ కల్లోలిత ఉక్రెయిన్‌సహా ప్రపంచవ్యాప్త సవాళ్లకు పరిష్కార విషయంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చూపిస్తున్న చొరవను అమెరికా అధ్యక్షుడు జో బైడెనన కొనియాడారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిని సంస్కరించి భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడం సహా అలాంటి సంస్థల్లో భారత్ అభిప్రాయం ప్రతిఫలించేలా మార్పులు చేసేందుకు అమెరికా అండగా నిలుస్తుందని ప్రకటించారు. అమెరికా పర్యటనకు వచ్చిన మోడీకి విల్మింగ్టన్‌లోని తన వ్యక్తిగత నివాసంలో ఆతిథ్యం ఇచ్చిన బైడెన్ ఆయనతో జరిపిన చర్చల సారాంశాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్‌మిస్రీ విలేకరులకు వెల్లడించారు. ఉక్రెయిన్ ఉద్రిక్తత చల్లార్చడం సహా అనేక ముఖ్యమైన అంశాలపై వేర్వేరు వ్యక్తులతో భారత్ సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి శాంతియుత పరిష్కాం వైపే భారత్ నిలుస్తోందని మోడీ ఈ సందర్భంగా తెలిపారు. సంక్షోభాన్ని కొలిక్కి తీసుకువచ్చేందుకు వ్యక్తిగతంగానూ తగినంత కృషి చేసేందుకు సిద్ధమని చెప్పారు. సెమీకండక్టర్లు, శుద్ధ ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారానికి వారు ప్రతిన బూనారు.

**భారత్ చొరవపై ప్రశంసల జల్లు**

ప్రధానంగా ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు నేతలు చర్చలు జరిపినా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పరిస్థితులు చైనా ఆధిపత్య యత్నాలు వంటివీ ప్రస్తావనకు వచ్చాయని ఈ భేటీ అనంతరం విడుదలైన వాస్తవాల పత్రం (ఫ్యాక్ట్‌షీట్) వెల్లడించింది. ఈ సందర్భంగా ప్రపంచ వేదికలపై భారత్ చొరవపై బైడెన్ అత్యంత సంతృప్తితో అభినందనలు తెలిపారని పేర్కొంది. జి-20, క్వాడ్ వంటి కూటముల ద్వారా సుసంపన్నమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం ఎలాంటి దాపరికం లేనిరీతిలో భారత్ పోషిస్తున్న పాత్రను కొనియాడారు. పోలండ్, ఉక్రెయిన్‌లలో మోడీ పర్యటించి శాంతి సందేశం ఇవ్వడాన్ని, ఉక్రెయిన్‌కు మానవతా సాయం అందించడాన్ని బైడెన్ పలుమార్లు కొనియాడారని తెలిపింది. మాస్కో, కీవ్‌లలో చేసిన పర్యటనపై అగ్రరాజ్యాధిపతికి మోడీ వివరించినట్లు సమాచారం. ఉక్రెయిన్ విషయంలో భారత్ ఏమైనా శాంతి ప్రతిపాదన చేసిందా అనే ప్రశ్నకు మిస్రీ సమాధానమిస్తూ- అనేక రకాల మధ్యవర్తులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. సెమీకండక్టర్ల తయారీ విభాగం ఏర్పాటు, దేశ భద్రత, తదుపరి తరం టెలికమ్యూనికేషన్లు, హరిత ఇంధన అనువర్తనాలపైనా మోడీ, బైడెన్ చర్చించుకున్నారు. ఫోర్డు మోటార్ కంపెనీకి చెన్నైలో ఉన్న కర్మాగారాన్ని విదేశీ ఎగుమతులకు వినియోగించుకోవడం సహా పలు అంశాలను నేతలిద్దరూ ఆహ్వానించారు. అమెరికా నుంచి 30ఎంక్యూ-9బిడ్రోన్లను భారత్ కొనగోలు చేసే విషయంలోనూ సానుకూల అడుగులు పడుతున్నాయని బైడెన్ తెలిపారు. త్వరలో పదవీకాలం ముగియబోతున్న బైడెన్‌తో ఇదే చివరి సమావేశం కావడంతో కొంత భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. గత నాలుగేళ్లుగా ఇద్దరి మధ్య స్నేహబంధం కొనసాగింది.

ఇండో- పసిఫిక్ ప్రాంతంలో గర్భాశయ ముఖద్వార కేన్సర్‌పై పోరుకు 75 లక్షల డాలర్లు అందజేసేందుకు మోడీ హామీ ఇచ్చారు.

**మన భాగస్వామ్య బంధం బలమైనది**

భారత్‌తో అమెరికా భాగస్వామ్యం ఎంతో బలమైనది, సన్నిహితమైనది. చరిత్రలో ఎన్నడూ లేనంత గతిశీలమైనది కూడా. నేను, మోడీ ఎప్పుడు కలిసి కూర్చొన్నా సరికొత్త రంగాల్లో సహకారానికి ప్రయత్నిస్తుంటాం. ఈరోజు కూడా అదే జరిగిందని బైడైన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

**మరింత పరిపుష్టత దిశగా అడుగులు**

పరస్పర ప్రయోజనకర అంశాల్లో భాగస్వామ్యాన్ని పరిపుష్టం చేసుకునే దిశగా చర్చలు ఎంతో ఫలప్రదంగా సాగాయి. నాకు చక్కని ఆతిథ్యం లభించింది. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో పాటు ప్రపంచదేశాల సంబంధిత విషయాలపైనా ఇరువురం అభిప్రాయాలు వ్యక్తం చేసుకున్నామని మోడీ 'ఎక్స్'లో పోస్టు చేశారు.




# శ్రీలంక కొత్త అధ్యక్షుడుగా దిసనాయకే ప్రమాణం

**కొలంబో, సెప్టెంబరు 23:** శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనురాకుమార్ దిసనాయకే ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి సచివాలయంలో ప్రధాన న్యాయమూర్తి జయంత జయసూర్య ఆయనతో ప్రమాణం చేయించారు. కాగా శ్రీలంకకు అనురాకుమార్ దిసనాయకే తొమ్మిదో అధ్యక్షుడు. గత ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే సాధించిన ఆయన.. ఈ ఎన్నికల్లో మార్పు, అవినీతి వ్యతిరేక సమాజ నిర్మాణం వంటి నినాదాలతో విస్తృతంగా ప్రచారం చేసి అపూర్వ జనాదారణ పొందారు. ఎన్నికల ప్రసంగాల్లో గత పాలకుల అవినీతి, వైఫల్యాలను ఎత్తిచూపుతూనే జవాబుదారీతనం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.

శ్రీలంక ఆర్థిక సంక్షోభం, రాజపక్సే రాజీనామా వంటి పరిణామాలతో ఏర్పడిన నాయకత్వ శూన్యత, ప్రజల్లో నిరుత్సాహం కమ్ముకొని ఉన్న పరిస్థితుల్లో వ్యవస్థలో మార్పు రావాలని కోరుకుంటున్న యువతను.. అవినీతి వ్యతిరేక వైఖరితో ఆకట్టుకున్నారు. ఆవిధంగా అవినీతిపై పోరాటమే ప్రచార అస్త్రంగా చేసుకొని 42.31 శాతం ఓట్లు సాధించి, సమీప ప్రత్యర్థి సాజిత్ ప్రేమదాస సమగి జనవేగయ (ఎస్‌జెబి)పై సంచలన విజయం సాధించారు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల పోలింగ్ శనివారం జరగగా ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొదట తొలిప్రాధాన్య ఓట్లను లెక్కించినప్పటికీ అందులో విజయానికి అవసరమైన 50 శాతానికిపైగా ఓట్లు ఓ అభ్యర్థికీ రాలేదు. దీంతో గెలుపును నిర్ధారించేందుకు రెండో రౌండ్‌కౌంటింగ్ చేపట్టారు. ఇందులో కుమార దిసనాయకే విజయం సాధించారు. మొత్తం 1.7 కోట్లమంది నమోదిత ఓటర్లలో 75 శాతానికిపైగా ప్రజలు ఓట్లు వేశారు. ఈసారి అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది.

**1987లో రాజకీయాల్లోకి..**

దిసనాయకే 1987లో మార్క్సిస్టు ప్రభావిత జనతా విముక్తి పెరమున (జెవిపి)లో చేరి, రాజకీయాల్లో ఆరంగేట్రం చేశారు. 1998 నాటికి పొలిట్‌బ్యూరోలో చోటు దక్కించుకున్నారు. 2000లో ఎంపిగా బాధ్యతలు చేపట్టారు. 2004లో శ్రీలంక ఫ్రీడమ్ పార్టీతో కలిసి జెఎన్‌పి ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. చంద్రికా కుమారతుంగ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించారు.



# అంతరిక్ష కేంద్రం కమాండర్‌గా వ్యోమగామి సునీతా విలియమ్స్ మళ్లీ ఎంపిక

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌లో సునీతా విలియమ్స్ చిక్కుకున్న విషయం తెలిసిందే. 8 రోజుల మిషన్ కోసం వెళ్లిన ఆమె బోయింగ్ స్టార్‌లైనర్‌స్పేస్‌క్రాఫ్ట్ సమస్య వల్ల 8 నెలలుగా అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు ఆ స్పేస్ స్టేషన్‌కు కమాండర్‌గా మారింది సునీతా విలియమ్స్. రష్యా కాస్మోనాట్ ఓలెగ్ కోనెనెంకో ఆ కమాండ్‌ను సునీతాకు అప్పగించినట్లు నాసా ప్రకటించింది. కమాండర్ బాధ్యతలు అప్పగింత సమయంలో స్పేస్ స్టేషన్‌లో ఓ సెర్మనీ కూడా జరిగింది. కోనెనెంకో స్పేస్ స్టేషన్‌కు వెళ్లి ఏడాది కావస్తోంది. అతనితో పాటు ట్రేసీ డైసన్, నికోలయి చుబ్‌లు కూడా త్వరలో భూమికి తిరిగిరాను న్నారు. స్పేస్ స్టేషన్‌లోని మైక్రోగ్రావిటీ ల్యాబ్‌లో సునీతా వర్క్ చేస్తున్నది. మానవ, రోబోటిక్ మిషన్స్‌కు చెందిన టెక్నాలజీపై ఆమె సైంటిఫిక్ స్టడీ చేస్తున్నది. స్పేస్ స్టేషన్ కమాండ్‌ను సునీతా స్వీకరించడం ఇది రెండోసారి. 12 ఏళ్ల క్రితం కూడా ఆమె ఆ బాధ్యతలు నిర్వర్తించారు. స్పేస్ స్టేషన్‌లో భద్రతను చూసుకోవడమే ఆమె కీలక బాధ్యత అవుతుంది.

# పని ఒత్తిడిపై నిర్మలాసీతారామన్ వ్యాఖ్యలు వివాదాస్పదం

## ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్, శివసేన



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వివాదంలో చిక్కుకున్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా ఉద్యోగి మరణాన్ని ఉద్దేశిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. విద్యార్థులకు చదువుతో పాటు పని ఒత్తిడిని జయించడం గురించి కూడా విద్యా సంస్థలు బోధించాల్సిన అవసరం ఉందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు విమర్శలకు తావిచ్చాయి. దీంతో కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. చెన్నైలోని ఓ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. విద్యార్థులకు మంచి విద్య అందించడం, వారికి కొలువులు వచ్చేలా సన్నద్ధత చేయడంతో పాటు వారికి పనిఒత్తిడి నిర్వహణ మీదా బోధన జరగాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సిఎ చదివిన ఓ యువతి పని ఒత్తిడి తాళలేక మరణించారన్న వార్త తనను కలచివేస్తుందని పేర్కొన్నారు. అయితే కంపెనీ పేరు గానీ, ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి పేరు గురించి ప్రస్తావించకుండా ఆమె మాట్లాడారు. దైవత్వాన్ని నమ్ముకుంటే పని ఒత్తిడిని జయించొచ్చు. దేవుడి మీద నమ్మకంఉంచితే దేవుడి అనుగ్రహం ఉంటే సహజంగానే క్రమశిక్షణ అలవడుతుంది. అప్పుడే ఆత్మశక్తి పెరుగుతుంది. తద్వారా మనోబలం సమకూరుతుంది అని నిర్మలాసీతారామన్ అన్నారు. విద్యా సంస్థలు దైవత్వాన్ని, ఆధ్యాత్మికతను బోధిస్తే పిల్లలు మనోబలంతో వృద్ధిలోకి రాగలరని తాను విశ్వసిస్తానని పేర్కొన్నారు. క్షీణిస్తున్న పని పరిస్థితుల గురించి మాట్లాడకుండా పని ఒత్తిడి జయించడం గురించి మాట్లాడటం పట్ల పలువురు సోషల్ మీడియా యూజర్లు సైతం నిర్మలా సీతారామన్‌ను నిందిస్తున్నారు. కార్పొరేట్లకు ఇబ్బంది వచ్చినప్పుడు మాత్రమే ఆర్థికమంత్రి పట్టించుకుంటారని, కార్పొరేట్ శ్రమదోపిడీకి గురైన అన్నా సెబాస్టియన్ వంటి బాధలు పట్టవంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధితురాలికి అండగా నిలవాల్సిందిపోయి ఆమెదే తప్పన్నట్లు మాట్లాడటం సరికాదని వ్యాఖ్యనించారు. క్లిష్టమైన కోర్సుల్లో ఒకటైన ఛార్టర్డ్ అకౌంటెన్సీ డిగ్రీని పూర్తి చేసిన అమ్మాయికి పని ఒత్తిడి గురించి చెప్పాల్సిన అవసరం వీలైతే పని విధానం, సుదీర్ఘ పని గంటలు వంటి అంశాల గురించి చర్చించండి. లేదంటే సున్నిత అంశాల జోలికెళ్లకుండా ఉండండి అంటూ శివసేన నేత ప్రియాంక చతుర్వేది పేర్కొన్నారు.

# కంగనవి నిరాధార ఆరోపణలంటూ మండిపడిన కాంగ్రెస్

## క్షమాపణ చెప్పాలని డిమాండ్

**సిమ్లా, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని బిజెపి ఎంపి కంగనా చేసిన ఆరోపణలను రుజువు చేయాలని లేదంటే నిరాధార ఆరోపణలు చేసినందుకు సోనియాకు క్షమాపణలు చెప్పాలని అనవసరమైన ఆరోపణలు చేసినందుకు సోనియాగాంధీకి క్షమాపణ చెప్పాలి. లేదంటే కంగనాపై పరువునష్టం దావా వేస్తాం అని కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి విక్రమాదిత్య సింగ్ సవాల్ విసిరారు. ఎమర్జెన్సీ సినిమాకు సెన్సార్ బోర్డు అనుమతి ఇవ్వకపోవడంతో బాధలో ఉన్న ఆమె ఈ తరహా వ్యాఖ్యలు చేసి ఉండవచ్చని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. హిమాచల్‌లోని మండీ ఎంపిగా ఉన్న కంగనారనౌత ఆ రాష్ట్ర ప్రభుత్వంపై ఇటీవల తీవ్రస్థాయిలో విరుచుకు





డిమాండ్ చేసింది. లేనిపక్షంలో పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించింది. కంగనా చేసిన వ్యాఖ్యలు ఆమె మానసిక స్థితిని తెలియజేస్తున్నాయి. ఆమెకు పెద్దగా జ్ఞానం లేదని ఆమె వ్యాఖ్యల్లోనే తెలుస్తోంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని చెప్పడం కంటే తెలివితక్కువ ప్రకటన మరొకటి ఉండదు. కనీసం ఒక్క రూపాయి దారి మళ్లించినట్లు నిరూపించాలి. లేదా ఇటువంటి నిరాధారమైన, పడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని ఆరోపించారు. ఆ డబ్బులతోనే ఎన్నికల్లో కాంగ్రెస్ ధారాళంగా ఖర్చుపెడుతోందని ఆక్షేపించారు. ఈ చర్యలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయిందని వ్యాఖ్యానించారు. ఇలా కంగనా చేసిన వ్యాఖ్య లను ఖండించిన కాంగ్రెస్ వాటిని నిరూపించాలని సవాల్ విసిరింది.

# 'కుల గణన' పేరు చెప్పడానికే భయపడుతున్న ప్రధాని

## ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపాటు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపిపై మండిపడ్డారు. బిజెపి బహుజన వ్యతిరేకి అని ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. కులగణన పేరుచెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని, బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక బిజెపి ఎన్నిక అబద్ధాలు వ్యాప్తి చేసినా రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతి వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనుకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఒబిసిలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్‌గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్ని వర్గాల వారికి పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# మహారాష్ట్రలో లోయలో పడిన బస్సు నలుగురు మృతి

**ముంబయి, సెప్టెంబర్ 23:** మహారాష్ట్రలో ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. అమరావతికి సమీపంలోని మేలేఘాట్ వద్ద ప్రయాణికులతో వెళుతున్న బస్సు లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయాలపాలయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం అమరావతికి అత్యంత సమీపంలో ఉన్న మేలేఘాట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ప్రయాణికులతో అమరావతి నుంచి ధరణివైపు వెళుతోంది. ఉదయం 8:30 గంటల ప్రాంతంలో సేమడోహ్ సమీపంలోని భూత్‌ఖోరా ప్రాంతంలో ప్రమాదకరమైన వంపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు అదుపుతప్పి వంతెనపై నుంచి లోయలోకి పడిపోయింది. ప్రమాదసయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, 30 మందికిపైగా గాయాలపాలయ్యారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూటీమ్ వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులను హుటాహుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



# తిరుమల పవిత్రతను దెబ్బతీసే చర్యలను ఉపేక్షించొద్దు

## తెలంగాణ బ్రాహ్మణ శ్రీవైష్ణవ సమితి డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** తిరుమల పవిత్రతను దెబ్బతీసే ఏ చర్యలను ఉపేక్షించొద్దని తెలంగాణ బ్రాహ్మణ శ్రీవైష్ణవ సమితి డిమాండ్ చేసింది. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డు తయారీలో స్వచ్ఛమైన నెయ్యికి బదులు జంతువుల కొవ్వును వినియోగించారన్న వార్తల నేపథ్యంలో అందుకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం తెలంగాణ బ్రాహ్మణ శ్రీవైష్ణవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాండూరి నరేందర్ ఆచార్య మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఏపీలో గత ప్రభుత్వ హయాంలో టీటీడీ ఉద్యోగాలలో అన్యమతస్తులను నియమించారనీ, ఇకపై ఆ విధంగా జరుగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం టీటీడీలో అన్యమతస్తులు ఎవరైనా ఉంటే వారిని వెంటనే తొలగించాలన్నారు. టీటీడీలో రాజకీయ జోక్యాన్ని నివారించాలనీ, అప్పుడే తిరుమల పవిత్రత, సంప్రదాయాలు కాపాడబడుతాయని పేర్కొనఅన్నారు. హిందువుల ఓర్పును పరీక్షిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఈ సందర్భంగా నరేందర్ ఆచార్య హెచ్చరించారు.

# త్వరలోనే అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు

## నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధికి రూ.60 కోట్లు

## శనిగరం ప్రాజెక్టులో గంగమ్మకు జల పూజలు

## మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



గంగమ్మకు పూజలు చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**కోహెడ, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు శనిగరం చెరువును పరిశీలించారు. చెరువులో గంగమ్మకు పసుపు,కుంకుమ పూలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని పలు సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. గుట్ట నుంచి వరద నీరు గ్రామంలోకి హాస్టల్‌లోకి వస్తుందని గ్రామస్తులు తెలిపారు.గుట్ట నుంచి వచ్చే నీటిని ప్రోక్లెయిన్‌తో డ్రెయిన్ సిస్టమ్ ద్వారా పంపించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బీసీ హాస్టల్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న ఆహారం వారికి ఉన్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో బోరు కావాలని టాయిలెట్స్ ఇబ్బంది ఉందని సిబ్బంది మంత్రి దృష్టికి తెచ్చారు. వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

తంగళ్లపల్లిలో డబుల్ రోడ్డు పనులకు విద్యుత్ స్తంభాలు షిఫ్ట్ కోసం ఇప్పటకి రూ.5 లక్షలు మంజూరు చేసిన పనులు అలస్యంగా జరుగుతున్నాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోల్స్ త్వరగా తొలిగించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ.60 కోట్ల నిధులు మంజూరు వచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట తహాశీల్దార్ సురేఖ. పంచాయతీరాజ్ అధికారులు, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# కార్యకర్తలకు అందుబాటులో మంత్రులు

## బుధ, శుక్రవారాల్లో గాంధీభవన్‌కు రాక

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఇకనుంచి తెలంగాణ మంత్రులు గాంధీభవన్‌లో వారానికి రెండురోజులు ఇద్దరు మంత్రులు అందు బాటులో ఉండాలనే టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ ఆదేశం ఆచరణలో పెట్టడానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని మంత్రి మండలి సుముఖత చూపింది. బుధ, శుక్రవారాల్లో ఒక్కో మంత్రి గాంధీభవన్‌కు రానున్నారు. బుధవారం ఆరోగ్యమంత్రి దామోదర రాజ నర్సింహ కొత్త సాంప్రదాయానికి బోణి కొట్టను న్నారు.
ఆరోగ్యశాఖ మంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండుగంటల వరకు అంటే మొత్తంగా మూడు గంటలపాటు ప్రజలకు కార్యకర్తలకు ఆయన అందుబాటులో ఉంటారు. పార్టీ శ్రేణులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. తరుచూ పార్టీ నాయకులు కార్యకర్తలు కలవడం వల్ల గ్రామస్థాయి వరకు ఉండే పరిస్థితి ఎలా ఉందనే అంశాలు తెలుస్తాయని పార్టీ కొత్తరకమైన ఈ విధానంకు శ్రీకారం చుట్టింది.
సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల స్పందన కూడా అంచనా వేయడం మరోవైపు అవి అంతిమ లబ్ధిదారునికి చేరేలా గ్రామీణస్థాయిలో వాటిపై అవగాహన పెరిగిందా అనే అంశాలపై మదింపు చేయడానికి కూడా మంత్రులకు వీలవుతుంది. పిసిసి చీఫ్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన రోజుననే మహేష్‌కుమార్‌గౌడ్ ముఖ్యమంత్రి నెలకొకమారు గాంధీభవన్ రావాలని మంత్రులు వారానికి ఇద్దరు రెండు రోజులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని నియమం పెట్టారు. బుధవారం, శుక్రవారం మంత్రులు గాంధీభవన్‌కు వస్తున్నారని తెలియడంతో కార్యకర్తలలో నూతన ఉత్తేజం పొందేందుకు ఆస్కారం పెరిగింది. కార్యకర్తలు తమ ఓటర్లకు ప్రభుత్వం నుంచి ఏమైనా పనులు అవసరమైతే అక్కడ కలిసి వాటిని చేయిండానికి మార్గం సుగమం అవుతుంది. మంత్రుల షెడ్యూల్ వెలువడినా నెలకొకమారు ముఖ్యమంత్రి ఏరోజున కార్యకర్తలకు అందు బాటులో ఉంటాడో అనే విషయంలో మాత్రం స్పష్టత రాలేదు.

# టిజి సెట్ ప్రాథమిక కీ విడుదల

## 26 వరకు అభ్యంతరాల స్వీకరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** డిగ్రీ లెక్చరర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల అర్హత కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్)-2024 పరీక్షల ప్రాథమిక కీని విడుదల చేశారు. అభ్యర్థులు తమ అభ్యంతరాలను ఈ నెల 26లోపు నమోదు చేసుకోవాలని టీజీ సెట్-2024 మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీ సెట్ పరీక్షలు ఈ నెల 10 నుంచి 12 వరకు రాష్ట్రంలో ప్రశాంతంగా జరిగాయి. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించారు. పరీక్షలను ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం సహా 24 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. టీజీ సెట్-2024కి 33,764 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 85 శాతం మంది పరీక్షలకి హాజరైనట్టు అధికారులు ప్రకటించారు. పరీక్షలను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన విషయం తెలిసిందే.

# గ్రామాల్లో మంచినీటి సహాయకులు నియామకం

## నెలలోపు శిక్షణ పూర్తి, పనుల్లో వేగం పెంచండి

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని యజ్ఞంలా పూర్తిచేయాలి

## అధికారులకు మంత్రి సీతక్క దిశానిర్దేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖలో విభాగాల వారిగా పనుల్లో వేగం పెంచాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. సోమవారం



సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్‌కుమార్, సెర్ప్ సిఈఓ దివ్యాదేవ రాజన్, కమిషన్ అనితారామచంద్రన్, స్పెషల్ కమిషనర్ షఫీఉల్లాతో కలిసి మంత్రి సీతక్క సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో పెండింగ్‌లో ఉంచిన బిల్లులను త్వరలో చెల్లింస్తామన్నారు. ఆయా విభాగాల్లో కొనసాగుతున్న పనుల పురోగతిని తెలుసుకున్నారు. విభాగాల వారీగా నూతన పనులకు కార్యాచరణ సిద్దంచేసి పనులు ప్రారంభించాలన్నారు. హెచ్ఓడిలతో సమీక్ష అనంతరం డిఆర్‌డిఆర్ఓ, అడిషన్ డిఆర్డీఓ, డిపిఓలతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమానికి కొనసాగింపుగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులంతా జవాబుదారిగా వ్యవహరించాలని కోరారు. జిల్లాలో ప్రతి రోజు చేపట్టిన కార్యక్రమాల వివరాలను ఆన్‌లైన్‌లో ఎంట్రి చేయాలన్నారు. రాబోయే పది రోజుల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం పెంచాలన్నారు. జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా కృషి చేయాలని ఆదేశించారు. గ్రామీణ తాగునీటి మంచి సరఫరా విషయంలో నూతన ఒరబడికి తమ ప్రభుత్వం నాంది పలికిందన్నారు.ప్రతి గ్రామంలో గ్రామమంచినీటి సహాయకుండిని నియమించి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 15 జిల్లాల్లో 60 ప్రాంతాల్లో శిక్షణ కొనసాగుతుందని, ఈనెలలోపు అన్ని గ్రామాలకు సహాయకులను నియమించి శిక్షణ పూర్తిచేస్తామన్నారు. తాగునీటి నాణ్యతను నిర్వహించడంతో పాటు బోర్లు పాడైతే అదే రోజు మరమత్తులు జరిగేలా, పైపులు లీకైతే సరిచేసేలా గ్రామాల్లో మంచినీటి సహాయకులు కృషి చేస్తారన్నారు.

# పదేళ్ల వైఫల్యాలను పది నెలల సర్కారుకు ఆపాదిస్తున్నారు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** పదేళ్ల గత బీఆర్ఎస్ పాలనలో వైఫల్యాలను పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆపాదిస్తున్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విమర్శించారు. గాంధీ ఆసుపత్రి మరణాలను ప్రభుత్వ వైద్యుల వైఫల్యంగా చిత్రీకరించడం అజ్ఞానానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో గాంధీ ఆసుపత్రి మరణాలపై రాజకీయాలు చేయాలనుకోవడం సిగ్గుచేటన్నారు.
గాంధీ ఆసుపత్రికి కార్పొరేట్, ప్రైవేట్, జిల్లా ఆసుపత్రుల నుంచి చివరి నిమిషంలో రిఫరల్స్ వస్తాయనీ, రోగి గాంధీ హాస్పిటల్‌కు చేరే సమయానికి అవసాన స్థితిలో ఉంటాడనీ, కొన్ని నిమిషాల నుంచి గంటల వ్యవధిలోనే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంటుందన్నారు. అత్యంత విషమ పరిస్థితుల్లో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్న ప్రభుత్వ వైద్యుల సేవలను గుర్తించకుడా వారిని అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. గాంధీ ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో అభివృద్ధి

## గాంధీ ఆస్పత్రి మరణాలపై రాజకీయం సిగ్గుచేటు

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, స్వయంగా తాను ఈనెలలో గాంధీ ఆసుపత్రిని సందర్శించి వైఫల్యాలన్నింటినీ గుర్తించి వాటిపై సమగ్ర నివేదికను కోరడం జరిగిందన్నారు. గాంధీ హాస్పిటల్‌లో హాస్టల్ నిర్మాణానికి రూ.80 కోట్లతో జీవో జారీ చేయడమే కాకుండా టాయిలెట్ బ్లాక్స్ రిపేర్ కోసం రూ.15 కోట్లను విడుదల చేయడం జరిగిందన్నారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ కోసం ప్రత్యేక విభాగాన్ని అన్ని ప్రధాన ఆసుపత్రులలో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఎవరో చెప్తే తెలుసుకునే స్థితిలో ప్రభుత్వం లేదనీ, ఒక్కొక్కటిగా మీ వైఫల్యాలను చక్కదిద్దు తామన్నారు. తమది చేతల ప్రభుత్వమనీ, మీ లాగా దొంగ లెక్కలు, కాకి లెక్కలు చెప్పే అలవాటు లేదని స్పష్టం చేశారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలనే సంకల్పాన్ని అడ్డుకోలేరన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా జవాబుదారీతనంతో పనిచేస్తుందని ఈ సందర్భంగా మంత్రి దామోదర స్పష్టం చేశారు.



బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

# గాంధీ ఆస్పత్రి వద్ద స్వల్పఉద్రిక్తత

## లోపలికి వెళ్లేందుకు యత్నించిన నేతలు.. అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్ (సికిందరాబాద్), సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ నాయకులు గాంధీ ఆసుపత్రి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో హైటెన్షన్ పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల పరిశీలన కోసం బీఆర్ఎస్ అధ్యాయన కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్ నేతలు సోమవారం సికిందరాబాద్ గాంధీ ఆసుపత్రిని సందర్శించాలని చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా స్వతహాగా వైద్యులైన ఎమ్మెల్యేలు కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, హైదరాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌లు అనుచరులు, కార్యకర్తలతోపాటు సికిందరాబాద్ గాంధీ ఆసుపత్రికి చేరుకున్నారు. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా అప్పటికే కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. కొద్ది సమయానికే పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యాకర్తలను అదుపులోకి తీసుకుని పలు పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. ఇదిలా ఉండగా సికింద్రాబాద్ నియోజకర్గంలోని ఆయా డివిజన్‌ల కార్పొరేటర్‌లను కొందరిని పోలీసులు ముందస్తుగా వారివారి నివాసాల వద్దనే అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌లకు తరలించారు.

# ఎమ్మెల్యే సునీతారెడ్డి ఇంటిపై దాడి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

## ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదు

## మాజీమంత్రి హరీశ్‌రావు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

**శివ్వంపేట, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఇంటిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. సోమవారం శివ్వంపేట మండలంలోని గోమారంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన కాదు.. కాంగ్రెస్ నాయకుల గూండా పాలన నడుస్తున్నదన్నారు. మొన్న సిద్దిపేటలో తన కార్యాలయంపై, కౌశిక్‌రెడ్డి ఇంటిపై, ఇవాళ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఇంటిపై దాడులు చేయడం ద్వారా తెలంగాణకు ఉన్న మంచి పేరును మంట కలిపారన్నారు. సునీతారెడ్డి వాళ్ల ఇంటివైపు గణపతి ర్యాలీతీసే సందర్భం గతంలో ఎప్పుడు లేదని సునీతారెడ్డి లేని సమయంలో ఇంటిపై దాడిచేయాలని ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని అన్నారు. దాడులు చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోకపోతే మహిళా హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే కోర్టు మెట్లెక్కయినా సాధిస్తా మని అన్నారు. ఒకప్పుడు తెలంగాణలో పోలీసులు అంటే అద్భుతంగా పనిచేశారని హరీశ్‌రావు అన్నారు. పోలీసులు ఒక విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని.. రేవంత్‌రెడ్డి శాశ్వతం కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదు, పదేళ్ల అధికారంలో ఉన్నా.. ఎమ్మెల్యేపైన దాడులు చేయించలేదని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎమ్మెల్యేలపై దాడులు చేయడం సరికాదని ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పీటిసి మహేష్ గుప్త, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల అధ్యక్షులు రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి దోస్త్-2024 ప్రైవేట్ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు.. 27 వరకు అవకాశం

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో చేరడానికి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ తెలంగాణ(దోస్త్) - 2024లో స్పాట్ అడ్మిషన్లకి అవకాశం కల్పించనున్నారు. రేపటి(బుధవారం) నుంచి స్పాట్ అడ్మిషన్లను చేపట్టనున్నట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్లను రాష్ట్రంలోని కేవలం ప్రైవేటు కాలేజీలతోపాటు.. ఎయిడెడ్ కాలేజీల్లోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకి మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్టు ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 27 వరకు కొనసాగించనున్నట్టు స్పష్టం చేశారు. ఇప్పటికే దోస్త్-2024 ద్వారా మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేసిన అధికారులు .. స్పెషల్ ఫేజ్‌లో మరోసారి సీట్ల కేటాయింపును చేపట్టారు. ఇవి పూర్తయిన తరువాత ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ పూర్తయిన తరువాత స్పెషల్ డ్రైవ్‌లోనూ సీట్ల కేటాయింపు చేశారు. స్పెషల్ డ్రైవ్‌లో 13,093 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా వారిలో 12,756 మందికి సీట్లను కేటాయించారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ప్రైవేటు కాలేజీలతోపాటు ఎయిడెడ్ కాలేజీల్లోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకి స్పాట్ అడ్మిషన్లకి అవకాశం కల్పించారు.

# ప్రతిపక్ష నేత హోదా కోసం కెటిఆర్, హరీశ్ పోట్లాట

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ప్రతిపక్షహోదా కోసం బావబామ్మర్థులు హరీశ్ రావు, కేటిఆర్ కొట్టుకుంటున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ రైతులను ముంచాడు హరీష్‌రావు డెయిరీలను నాశనం చేశా డని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడి కోసం బావబామ్మర్థులు కొట్టకొంటున్నారని ఆయన అన్నారు. ప్రజా రోగ్యంపై కెటిఆర్ కమిటీ వేయడం సిగ్గుమాలిన పని అని దుయ్యబట్టారు. ప్రజాపాలనకు వస్తున్న ఆదరణచూసి రంగా బిల్లాలు ఓర్వలేకపోతున్నారని బీర్ల ఐలయ్య ఆరోపించారు. గాంధీహస్పిటల్ సిబ్బంది మనోధైర్యం దెబ్బతీసేలా కెటిఆర్ వ్యవహరించారని పదేళ్ళలో ఎన్నడైనా గాంధీ హాస్పిటల్ గురిచి ఆలోచించారా అని ఆయన అన్నారు.
డిప్యూటీ సిఎంగా పనికిరాని రాజయ్య ఈరోజు పనికివచ్చాడా దళితుడిని ముందుపెట్టి డ్రామాలాడుతున్నారని అన్నారు. పదేండ్లలో ఉస్మానియా హాస్పిటల్ ఎందుకు కట్టలేపోయారని ఆయన ప్రశ్నించారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు మరోసారి బుద్ధిచెప్తారని హెచ్చరించారు. హరీశ్‌రావు డెయిరీ కోసం మదర్‌డైరీ, విజయడెయిరీని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. డెయిరీల్లో అవినీతిని విచారణ చేస్తాం బిఆర్ఎస్ నేతలు పందికొక్కుల్లా మెక్కారని ఆరోపించారు.

పెండింగ్ బిల్లును చెల్లింపునకు

# స్మారక స్తూపం వద్ద మాజీ స్పరంచ్‌ల ఆందోళన



సర్పంచ్‌ల సంఘం నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 23, ప్రభాత వార్త:** గ్రామల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌ల పెండింగ్ బిల్లును తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ అమర వీరుల అమర జ్యోతి ఎదుట ఆందోళన చేస్తున్న సర్పంచ్‌లను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. సర్పంచల్‌లు అమర వీరుల స్మారక స్థూపం వద్ద బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సర్పంచ్‌లకు, మధ్య వాగ్వివాదం, తొక్కిసలాట జరిగింది. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. అంతకు ముందు తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జెఎసి అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌లు ఆనేక అభివృద్ధి పనులు చేపట్టారని, ఇందుకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లించకపోవడంతో తెచ్చిన అప్పులను తీర్చలేక సర్పంచ్‌లు వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు సొంత డబ్బులు పెట్టి అభివృద్ధి పనులు చేస్తే ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. దీంతో సర్పంచ్‌ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, కొంత మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతే గ్రామ పంచాయితీలకు ఎన్నికల నిర్వహించాలని, సర్పంచ్‌ల విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఆయన కోరారు. కొత్త ప్రభుత్వ ఏర్పడి పది నెలలు కావస్తున్నదని, సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి 8 నెలలు గడిచిందని, బిల్లులు చెల్లించాలని రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వం బిల్లుల విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదా రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేపడ తామని, కార్యాలయాలను ముట్టడిస్తామని యాదయ్యగౌడ్ హెచ్చరించారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు పాలకొండ ప్రణీత్‌చంద్; గుంటి మధుసూధన్‌రెడ్డి, కేసబోయన మల్లయ్య, మేడబోయిన గణేష్,నవీన్‌గౌడ్, చిన్నం లావణ్య, రెక్కల ఇంద్ర, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చీప్‌లిక్కర్‌తో బాటిళ్లు నింపుతున్న గ్యాంగ్ అరెస్ట్

## 10 మద్యం బాటిళ్లు, 189 ఖాళీ సీసాలు స్వాధీనం

## ఇలాంటి గ్యాంగ్‌ల సమాచారం ఇవ్వండి :

## సికిందరాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి



ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు, అదుపులో నిందితులు.

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ఢిల్లీ, హర్యానా, గోవాల మద్యం అని మాయమాటలు చెప్పి చీఫ్ లిక్కర్‌తో బాటిళ్లను నింపి అందిన మేర దోచుకుంటున్న ఓ గ్యాంగ్‌ను సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులు పక్కా సమాచారంతో అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10మద్యం బాటిల్స్‌తో పాటు 189మద్యం ఖాళీ బాటిల్స్, 100 మూతలను స్వాధీనం చేసుకోవడంతో పాటు నలుగురు నిందితులను అరెస్ట్ చేసి నట్లు సికింద్రాబాద్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ జగన్‌మోహన్ రెడ్డి తెలియజేసారు. సోమవారం బేగంపేట లోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ జగన్ మోహన్ రెడ్డి వివరాలను వెల్లడించారు.ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.ఈ నెల 22వ తేదీ సాయంత్రం విశ్వసనీయమైన సమా చారం మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టర్ వి.బి.కమలాసనరెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్ డిసి కెవిబి శాస్త్రి సూచనల మేరకు మినిస్టర్ రోడ్డులో తనిఖీలు నిర్వహించగా ఒక ఆటోలో 30మద్యం బాటిల్స్ మద్యం పట్టుబడిందన్నారు. పట్టుబడిన మద్యం హర్యానా, ఢిల్లీ నుంచి తెచ్చి అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. ఆకుల అజయ్‌కుమార్ అనే నిందితుడిని అరెస్ట్ చేసి విచారించగా బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లో ఉన్న షబానా రెసిడెన్సీ నుంచి తీసుకు వచ్చినట్లు వెల్లడించాదన్నారు.అనంతరం షబానా రెసిడెన్సీపై దాడిచేసి తనిఖీలు నిర్వహించగా 10మద్యం బాటిల్స్,189 ఖాళీ మద్యం బాటిళ్ల,100మూతలు స్వాధీనం చేసుకుని ఒడిశాకు చెందిన ప్రమోద్‌మల్లిక్ (37),జగన్నాద్ సాహో(35)లను అరెస్ట్ చేసామన్నారు. ప్రమోద్ మల్లిక్‌తో చీఫ్ మద్యం తయారు చేయించి అమ్ముతున్న వారిలో ఒకరైన ఆకుల అజయ్ కుమార్(38), మద్యాన్ని రవాణా చేస్తున్న కలకంద అనిల్‌కుమార్ (32) ను కొండాపూర్‌లో అరెస్ట్ చేసినట్లు ఇన్స్‌పెక్టర్ తెలియజేసారు.ఉద్ధవ్ నాయక్ అనే వ్యక్తిని అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలియజేసారు. ఈ దాడులలో సికింద్రాబాద్ ఏఈఎస్ ఎన్.శ్రీనివాసరావు, ఇన్స్‌పెక్టర్ జగన్ మోహన్‌రెడ్డి, ఎస్ఐలు నవనీత,అంజయ్య,హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, కానిస్టేబుళ్లు ప్రసాద్, అశోక్, నాగరాజు, వికాస్, జయలక్ష్మి, భాగ్య లక్ష్మి, దివ్యతేజ, సుధారాణిలు పాల్గొన్నట్లు తెలియజేసారు.

# అబూజ్‌మడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## ముగ్గురు మావోయిస్టులు మృతి

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌-మహారాష్ట్ర సరిహద్దులో మావోయిస్టుల ఎరివేత లక్ష్యంగా బీజాపూర్‌-నారాయణపూర్‌ జిల్లాల పోలీసులు ఉమ్మడి సెర్చ్‌ ఆపరేషన్‌ చేపట్టగా అబూజ్మడ్‌ అటవీ ప్రాంతంలో తారసపడ్డ మావో యిస్టులకు పోలీసులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు జరిగినట్లు పోలీసులు ధ్రువీకరించారు. సైనికులు, నక్సలైట్ల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారని, ఘటనా స్థలం నుంచి యూనిఫాంలో ఉన్న ఇద్దరు పురుషులు, ఒక మహిళ మృతదేహాలు లభ్యం అవగా, నక్సలైట్ల మృతదేహాలతోపాటు ఏకే 47 కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## బెంగళూరు హత్యోదంతం..

# బెంగాల్‌లో అనుమానితుడు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ఢిల్లీలో రెండేళ్ల క్రితం జరిగిన శ్రద్ధా వాకర్‌ హత్యోదంతం తరహాలో బెంగళూరులో వెలుగుచూసిన ఒంటరి మహిళ దారుణ హత్యపై పోలీసులు కొంత పురోగతి సాధించారు. భర్తను వదిలేసి ఒంటరిగా వుంటున్న మహాలక్ష్మి (29) అనే మహిళను గుర్తు తెలియని వ్యక్తి దారుణంగా హత్యచేసి ఆ మె శవాన్ని 30కి పైగా ముక్కలుగా కోసి వాటిపి ఇంట్లోని ఫ్రిజ్‌లో దాచి వుంచిన విషయం ఆలస్యంగా వెలుగు చూడడం తెలిసిందే. ఈ కేసులో అనుమానితుడు బెంగాల్‌లో వున్నట్లు తమకు సమాచారం అందిందని కర్నాటక హోం మంత్రి పరమేశ్వర్‌ సోమవారం నాడు మీడియాకు తెలిపారు. సదరు నిందితుడిని వెంటనే అరెస్టు చే సేందుకు చర్యలు తీసుకుంటున్న ట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని, కొందరు అనుమానితు లను పోలీసులు విచారిస్తున్నార ని ఆయన తెలిపారు. బెంగళూరులోని వయ్యారి కావాల్‌ ప్రాంతంలో సదరు మహిళను గుర్తు తెలియని వ్యక్తి హత్య చేసిన విషయం గత శనివారం నాడు వెలుగు చూసింది. సదరు మహిళతో సంబంధం కలిగిన వ్యక్తి లేదా సన్నిహితుడైన వ్యక్తే ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఫ్రిజ్‌లో దాచివుంచిన సదరు మహిళ శరీర భాగాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం బెంగళూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ఈ దారుణోదంతంపై జాతీయ మహిళ కమిషన్‌ స్పందించింది. మహిళను కిరాతకంగా చంపిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని బెంగళూరు పోలీసులను కమిషన్‌ ఆదేశించింది.



సమావేశంలో ప్రసంగిస్తున్న హరగోపాల్‌ తదితరులు

# ఆదివాసీల ఎస్టీ వర్గీకరణ డిమాండ్‌ సబబే : ప్రొఫెసర్‌ హరగోపాల్‌

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** ఆదివాసీల న్యాయమైన డిమాండ్‌ ప్రకారం ఎస్సీ తరహాలో ఎస్టీ వర్గీకరణ కూడా చేయాలని ప్రొఫెసర్‌ హరగోపాల్‌ అన్నారు. తుడుందెబ్బ ఆదివాసీల సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్టీ వర్గీకరణపై రౌండ్‌టేబుల్‌ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హరగోపాల్‌ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, అలాగే ఎస్టీలో కూడా ఏబిసిడిలు నిర్వహిస్తే సామాజిక న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఎస్టీ వర్గీకరణ చేపట్టాలని, లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. మనభూమి, మన సంపద మనకు దక్కాలంటే పోరాటాలు తప్పవని, కేంద్రప్రభుత్వంపై రాష్ట్రప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్లలో ఎక్కువగా లంబాడీలే లబ్ధిపొందినందున వర్గీకరణ చేబడితే అందరికీ సామాజిక న్యాయం దక్కుతుందని చెప్పారు. తుడుందెబ్బ జాతీయ కన్వీనర్‌ రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ గత 50ఏళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో వస్తున్న ఎస్టీ రిజర్వేషన్లో విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయాల్లో ఎక్కువగా లంబాడీలే లబ్ధిపొందారని అన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్రాధ్యక్షుడు పట్నం ఉపేందర్‌, జేఏసి ఛైర్మన్‌ పాయం సత్యనారాయణ, సలహాదారుడు శ్రీనాథ్‌, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి మధ్యవర్తిగా బిఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌ మధ్య మ్యాచ్‌ఫిక్సింగ్‌

## బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌ మద్యే మ్యాచ్‌ ఫిక్సింగ్‌ నడుస్తోందని బిజెఎల్పీనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌, బిఆర్‌ఎస్‌ మధ్య మంత్రి పొంగులేటి మధ్యవర్తిగా వ్యవహారం నడిపిస్తున్నారంటూ మండిపడ్డారు. అందుకే గత ప్రభుత్వ తప్పిదాలపై సిబిఐ విచారణ కోరడం లేదన్నారు. దమ్ముంటే సిబిఐ విచారణ కోరుతూ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వమే లేఖ రాయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోరితే 24గంటల్లోనే సిబిఐ ఎంటర్‌ అవుతుందన్నారు. సిబిఐ ఎంటర్‌ అయితే పరిస్థితి ఎలాం ఉంటుందో ఇప్పటికే బిఆర్‌ఎస్‌ నేతలకు తెలిసిందే అన్నారు. కెటిఆర్‌ రామారావు కాదు డ్రామారావు అన్నారు. బిజెపి తొమ్మిది నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వంపై గత ప్రభుత్వం చేసిన ఎన్నో తప్పిదాలను బయటకు తెచ్చిందన్నారు. ఇన్నాళ్లు బిఆర్‌ఎస్‌ నేతలు ఎందుకు మాట్లాడటం లేదన్నారు.

బిజెపి తరుపున ఎప్పుడు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అవినీతిని ప్రజల దృష్టికి తీసుకొచ్చారు. కానీ కెటిఆర్‌, బిజెపి ఏం చేయనట్లుగా, ఆయన ఏం చేయనట్లుగా, ఆయనే ఏదో కొత్తగా ఆరోపణలు చేసినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. ఆయన ఇప్పుడు కండ్లు తెరుచుకుని ఏదో రెండు మాటలు మాట్లాడి మా పార్టీ బతికి ఉందని చెప్పుకునేందుకు మాట్లాడుతున్నారన్నారు. తాను అసెంబ్లీ సాక్షిగా ఎన్నో అవినీతి ఆరోపణలు చేశాను, అప్పుడు ఎన్నడూ స్పందించిన మాజీ మంత్రి కెటిఆర్‌, ఇప్పుడు తన పేరు ప్రస్తావించిన మాట్లాడుతున్నారన్నారు.

# అక్టోబర్‌ 2 నుంచి ప్రజలందరికి స్మార్ట్‌కార్డులు

## సంక్రాంతిలోపు సన్నబియ్యం

## ప్రతిపక్ష పార్టీల ఆటలు కట్టించేందుకు వెనకడుగు వేయం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## వ్యవసాయ మార్కెట్‌లన్నీ ఆధునీకరిస్తా : మంత్రి తుమ్మల

**నేలకొండపల్లి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** వచ్చే నెల 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు స్మార్టుకార్డులు ఇవ్వనున్నట్లు రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల ్లడించారు. సంక్రాంతిలోపు స్మార్ట్‌కార్డు ఉన్న వారందరికి సన్న బియ్యం ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ప్రతిపక్ష పార్టీల ఆటలను కట్టించే దాంట్లో వెనకడుగు వేయబోమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం రాత్రి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్‌ యార్డు నందు వ్యవసాయ మార్కెట్‌ కమిటీ నూతన పాలకవర్గం కమిటీ ఛైర్మన్‌గా వెన్నపూల సీతారాములు ఇతర పాలకవర్గం కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రేస్‌ పార్టీ శ్రేణులు మోటార్‌ బైక్‌లతోను, కోలాట బృందాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వరదల వలన ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన చెప్పారు. కేంద్రం ఒక్క పైసా సహాయం చెయ్యలేదని ఆయన అన్నారు. నీట మునిగిన పంటలకు ఎకరానికి రూ.10వేలు ఇస్తామని ఆయన చెప్పారు. రెండు రోజులలో రైతులకు పంట నష్టపరిహారంగా మొదటి విడతగా రూ.10వేలు ఇస్తామని ఆయన చెప్పారు. తెగిన సాగర్‌ కాలువలను మరమ్మత్తులు చేయిస్తున్నామని, రేపటి కల్లా పాలేరు దిగువన ఉన్న రైతులు అందరికి సాగునీరు అందిస్తామని ఆయన చెప్పారు.

రాష్ట్రం లోని పేదోళ్ళు గెలిపించుకున్న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. బావా, బావమర్దులైన హరీష్‌రావు, కేటీఆర్‌లు ఇద్దరిలో ఎవ్వరు, ఎవ్వరికి వెన్నుపోటు పొడుచుకుంటారో ప్రజలకు తెలుసునని ఆయన చెప్పారు. ఇంకా రూ13వేల కోట్లు రుణమాఫీ చేయాలని వాటిని కూడా చేస్తామని ఆయన చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 3వేల 5వందల ఇందిరమ్మ ఇళ్ళు కట్టించి ఇస్తామని ఆయన చెప్పారు. ఈ పంట నుంచే సన్నవడ్లకు రూ.500లు బోనస్‌ ఇస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రజల కాంగ్రేస్‌ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌, కోఆపరేటివ్‌, హ్యాడ్‌లూమ్స్‌, టెక్స్‌టైల్స్‌ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం లోని అన్ని వ్యవసాయ మార్కెట్‌లను ఆధునీకరణ చేస్తామని ఆయన చెప్పారు. దేశంలో ఒకే ఏడాది మొదటి పంట కాలంలో రూ.31వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర కాంగ్రేస్‌ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన చెప్పారు. రైతులకు పంట ఇన్స్‌రెన్స్‌ చేసి ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో రహదారులు అన్నీ అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్‌ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌ మువ్వా విజచయబాబు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాదు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రేస్‌ నాయకులు శాకమూరి రమేష్‌, సామినేని వెంకటేశ్వరరావు, మండల కాంగ్రేస్‌ నాయకులు బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్‌, లక్కం ఏడుకొండలు, చెరువు స్వర్ణ, రేగూరి వాసవి, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్‌ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మం త్రి పొంగులేఇకి సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు పలు సమస్యల పరిష్కారానికి వేర్వేరుగా వెళ్ళి వినతిపత్రాలను అందచేసారు.



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి గజమాలతో సత్కారం

# విద్యాసాగర్‌ రిమాండ్‌ రిపోర్ట్‌లో ముగ్గురు ఐపిఎస్‌ల పేర్లు

## ఎ-2గా పిఎస్‌ఆర్‌, ఎ-3గా క్రాంతిరాణా, ఎ-4గా విశాల్‌గున్నీ

## ఎ-4, ఎ-5లుగా ఎసిపి హనుమంతరావు, సిఐ ముత్యాల సత్యనారాయణ

**విజయవాడ క్రైం, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** కాదంబరి జత్వానీ కేసులో ఎట్టకేలకు తీగ లాగితే డొంక కదిలింది. ముంబయి సినీ నటి జత్వానీని వేధించి, ఆమె ఒక ప్రముఖ పారిశ్రామికవేత్తపై పెట్టిన కేసును 'పెద్ద తలకాయల' హుకుంతో ఉపసంహరించుకునేలా చేసిన ఐపిఎస్‌ అధికారులలో తొలుత 2వ నిందితునిగా పిఎస్‌ఆర్‌ ఆంజనేయులు, 3వ నిందితునిగా క్రాంతి రాణా తాతా, 4వ నిందితునిగా వెస్ట్‌ జోన్‌ ఏసిపి హనుమంతరావు, 5వ నిందితునిగా అప్పటి ఇబ్రహీంపట్నం మాజీ సిఐ ముత్యాల సత్యన్నారాయణ, 6వ నిందితునిగా మరో ఐపిఎస్‌ ఆఫీసర్‌ విశాల్‌గున్నీలను చేరుస్తూ పోలీసులు సోమవారం విజయవాడ న్యాయస్థానంలో దాఖలు చేసిన రిమాండు రిపోర్టులో పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కుక్కల విద్యాసాగర్‌ను డెహ్రాడూన్‌లో అరెస్ట్‌ చేసి అతనిని ఆదివారం న్యాయమూర్తి ముందు హాజరుపర్చగా వచ్చే నెల 4 వరకు రిమాండును విధించారు. అతనిని విజయవాడకు తీసుకురాగానే ప్రభుత్వా సుపత్రిలో వైద్య పరీక్షలను నిర్వహింపచేసారు. అనంతరం 4వ అదనపు చీఫ్‌ మెట్రోపాలిటన్‌ మెజిస్ట్రేట్‌ ఇంటి వద్ద హాజరుపర్చారు. విదా ్యసాగర్‌తో అప్పటి విజయవాడ సిపి క్రాంతి రాణా తాతా, పిఎస్‌ఆర్‌ ఆంజనేయులు, మరో ఐపిఎస్‌ ఆఫీసర్‌ విశాల్‌గున్నీలు కుమ్మక్కయ్యారని, దానిలో భాగంగానే జత్వానీని అక్రమంగా అరెస్ట్‌ చేసారని, కుట్రలో భాగంగా జత్వానీపై తప్పుడు ఎఫ్‌ఐఆర్‌ను నమోదు చేయడానికి ముందే విమానం టిక్కెట్లు ముంబాయికి రిజర్వ్‌ చేశారని, దీని ప్రకారం ముందస్తు ప్రణాళిక ప్రకారమే నటి కాదంబరిపై కేసు నమోదు చేసినట్లు స్పష్టమవుతోందని రిమాండ్‌ రిపోర్టులో పేర్కొన్నట్లు సమాచారం. అనంతరం ఫిబ్రవరి 3న జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రులను అరెస్ట్‌ చేసి విజయవాడకు తరలించారని కూడ అందులో పేర్కొన్నారు. కీలక నిందితుడైన విద్యాసాగర్‌ నకిలీ ల్యాండ్‌ డాక్యుమెంట్లు సృష్టించాడని, దానిపై జత్వానీ సంతకం లేదని, ఆమెకు తెలియకుండానే ఆమె బ్యాగులో డాక్యుమెంట్లను ఉంచారని, దీనితో ఆమెపై అక్రమంగా కేసు బనాయించారని స్పష్టమవుతోందని పేర్కొన్నట్లు తెలియవచ్చింది. విద్యాసాగర్‌ను డెహ్రాడూన్‌ నుండి అర్ధరాత్రి రైలులో తీసుకొచ్చిన పోలీసులు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్ళి అక్కడి నుండి వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అనంతరం న్యాయమూర్తి ముందు హాజరుపర్చారు. ఏది ఏమైనప్పటికి ఈ కేసులో మరి కొంత మంది పోలీసు అధికారులు కూడ సదరు ఐపిఎస్‌ అధికారుల ఆదేశాల మేరకు వ్యవహరించి ఇందులో ఇరుకున్నట్లు తెలియవస్తోంది. ఇప్పటికే వారి గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. ఇక తదుపరి తమ వంతేనేమో ననే ఆందోళనలో ఒక ఎస్‌ఐతో పాటు జత్వానీపై విచారణలో ఆమెపై దాడికి పాల్పడ్డ మరో మహిళా ఎస్‌ఐ కూడ ఆందోళనతో కొట్టుమిట్టాడుతున్నట్లు సమాచారం. వెనకా ముందూ ఆలోచించకుండా ఉన్నతాధికారులు తమను రక్షిస్తారులే అనే ధీమాతో జత్వానీపై దాడికి పాల్పడి ముందుకు ఉరికిన సదరు పోలీసులు తమను ఆదేశించిన ఐపిఎస్‌ అధికారులనే ఎఫ్‌ఐఆర్‌లో నిందితులుగా చేర్చడంతో దిక్కు తోచని పరిస్థితుల్లో ఆందోళన చెందుతున్నారు. మరి కొద్ది రోజులలో ఇప్పటికే రిమాండు రిపోర్టులో పేర్కొన్న ఐపిఎస్‌ అధికారులందరిపై ఏ విధంగా అరెస్ట్‌కు పావులు కదపాలా అనే విషయంపై సీనియర్‌ పోలీసు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. ఇక తదుపరి ఆ ముగ్గురు ఐపిఎస్‌ అధికారుల అరెస్టేనా అని వీరి ఆదేశాల మేరకు వీరికి సహకరించిన పోలీసుల లోనే చర్యలు నడుస్తున్నట్లు సమాచారం. వీరిని అరెస్ట్‌ చేస్తే అప్పట్లో సిఎంఓలో ఈ కేసు విషయంపై ఐపిఎస్‌ అధికారులకు ఎవరు ఆదేశాలిచ్చారో అనే విషయంపై సందిగ్ధత వీడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం రిమాండుకు పంపిన విద్యాసాగర్‌ను విచారణ నిమిత్తం తమ కస్టడీకి తీసుకోవాలని, కస్టడీలో అతని నుండి కీలకమైన విషయాలు రాబట్టాలని సీనియర్‌ పోలీసు అధికారులు ఆదేశించడంతో ఆ దిశగా కస్టడీ పిటీషన్‌ను దాఖలు చేయాలని పోలీసులు భావిస్తున్నారు. కస్టడీకి తీసుకుని విచారిస్తే, ఆ విచారణలో కుక్కల విద్యాసాగర్‌ నుండి ఎటువంటి కీలకమైన విషయాలు వెల్లడవుతాయి, వాటి ఆధారంగా ఎవరెవరిని అరెస్ట్‌ చేసే అవకాశం ఉందనే అంశాలపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది.

## అమెరికాలో 36 యేళ్ల తరువాత హత్యకేసులో

# నిందితుడిని పట్టించిన ఉమ్మి!

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** అమెరికాలో 36 ఏళ్ల క్రితం జరిగిన ఓ మహిళ హత్య కేసులో నిందితుడు ఉమ్మి ఆధారంగా పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడి ఇంటి సమీపంలో సేకరించిన ఉమ్మి, హత్యకు గురైన మహిళ శవం వద్ద లభించిన ఉమ్మిలోని డిఎన్‌ఎ ఒకటి కావడంతో అతగాడిని అరెస్టు చేశారు. అమెరికాలోని బోస్టన్‌లో గల రాక్స్‌బర్రీ వద్ద 1988లో కరెన్‌ టేలర్‌ అనే మహిళను గుర్తు తెలియని వ్యక్తి 15 సార్లు కత్తితో పొడిచి చంపేశాడు. హత్యకు గురయ్యే నాటికి ఆమెకు మూడేళ్ల కుమార్తె వుంది. హత్య చేశాక నిందితుడు పారిపోగా ఆమె కూతురు తన అమ్మ లేవడం లేదని అమ్మమ్మకు ఫోన్‌ చేసి చెప్పగా ఈ దారుణం వెలుగు చూసింది. అపార్ట్‌మెంట్‌ వాసులు కూడా దీనిపై పెద్దగా సమాచారం ఇవ్వలేక పోయారు. అయితే హత్యకు గురైన మహిళ కుడి చేతి గోళ్లలో కొత్త డిఎన్‌ఎ పోలీసులు గుర్తించారు. అక్కడ లభించిన సిగరెట్‌పై టేలర్‌ స్వెట్‌ షర్ట్‌ కాలర్‌ వద్ద డిఎన్‌ఎను కూడా గుర్తించారు. ఈ రెండు డిఎన్‌ఎలు ఒకే రకంగా వున్నాయి. దీని ఆధా రంగా హతుడి పేరును హోల్‌మెన్‌గా గుర్తించారు. హోల్‌మెన్‌ తరపు న్యాయవాది మాత్రం పోలీసులు డిఎన్‌ఎ సేకరణలో సరిగ్గా వ్యవహరించలేదని ఆరోపించాడు.



# సిఎం సహాయ నిధికి కోరమాండల్‌ రూ.50 లక్షల విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 23:** ముఖ్యమంత్రి సహాయనిధికి కోరమండల్‌ ఇంటర్నేషనల్‌ లిమిటెడ్‌ రూ.50లక్షలు విరాళం అందజేసింది. జూబ్లీహిల్స్‌ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కంపెనీ ఎండీ శంకర సుబ్రమణియన్‌, సీనియర్‌ వైస్‌ ప్రెసిడెంట్‌ కె.సత్యనారాయణ కలిసి చెక్‌ను అందజేశారు.

# సన్నాలు, దొడ్డు వడ్లకు వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు




## ఖరీఫ్‌లో ధాన్యం అంచనా దిగుబడి 146.28 లక్షల మెట్రిక్‌ టన్నులు

## ఖరీఫ్‌ సన్నాలతో మూడు కోట్ల లబ్ధిదారుకు రేషన్‌బియ్యం సరఫరా

## పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ఖరీఫ్‌లో 146.28 లక్షల మె.ట ధాన్యం దిగుబడి అయ్యే అవకాశం ఉండటంతో సన్నాలకు, దొడ్డు రకం ధాన్యం సేకరణకు వేర్వేరుగా రాష్ట్రాంలో 7139 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కార్యాచరణ రూపొందించామని పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఖరీఫ్‌ కొనుగోలుపై రాష్ట్రంలోని జాయింట్‌ కలెక్టర్‌లు, జిల్లా పౌరసరఫరాల శాఖ, పౌరసరఫరాల కార్పొరేషన్‌ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి ధాన్యం సేకరణకు మార్గదర్శకాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. ఖరీఫ్‌లో 60.39 లక్షల ఎకరాలలో వరి పంటను సాగు చేశారని అందులో 36.80లక్షల ఎకరాలలో సన్నాలు 23.59 లక్షల ఎకరాలలో మాత్రమే దొడ్డు వడ్లను సాగుచేశారని మంత్రి అధికారులకు తెలిపారు. ఖరీఫ్‌లో సన్నాల దిగుబడి 88.09లక్షల మెట్రిక్‌ టన్నులు ఉంటుందని వాటిని రూ.500 బోనస్‌ ఇచ్చి కొనుగోలు చేస్తామని ఉత్తమ్‌ తెలిపారు. రాష్ట్రంలో పండిన ప్రతి గింజను కొనుగోలు చేయడానికి ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో 4496 కొనుగోలు కేంద్రాలను, 2102 ఐకెపి కొనుగోలు కేంద్రాలు, 541 ఇతర కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని ఉత్తమ్‌ తెలిపారు. కొనుగోలు కేంద్రాలను దశవారిగా మూడు వారాల్లో రాష్ట్రం అంతటా ప్రారంభిస్తామని తెలిపారు. మొదటి వారం నల్లగొండ, మెదక్‌ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయని తెలిపారు. అక్టోబర్‌ రెండో వారం నిజామాబాద్‌ మహబూబ్‌నగర్‌ ఉమ్మడి జిల్లాలో మూడో వారం కరీంనగర్‌, ఆదిలాబాద్‌, వరంగల్‌, ఖమ్మం ఉమ్మడి జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయని తెలిపారు.

# ఆగని గంజాయి అక్రమ రవాణా

## తాజాగా రూ.2 కోట్ల విలువైన 300 కేజీల సరకు పట్టివేత

## వాహనాల తనిఖీల్లో పట్టుబడిన వైనం

**భద్రాచలం, ప్రభాతవార్త:** ఎంత కట్టడి చేసినా గంజాయి అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. తాజాగా ఒడిస్సా నుండి హైదరాబాద్‌, ముంబై పట్టణాలకు అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.2కోట్ల విలువ చేసే 300 కేజీల గంజాయిని ఎక్సైజ్‌ అధికారులు వేరు వేరు చోట్ల సోమవారం పట్టుకున్నారు. భద్రాచలం పట్టణంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో కారులో గంజాయిని గుర్తించి, కారుతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిసింది. అలాగే గంజాయిని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో బూర్గంపాడు వద్ద మరొక వాహనంలో తరలిస్తున్న గంజాయిని ఎక్సైజ్‌ అధికారులు పట్టుకున్నారు. ఈ రెండు ఘటనలలో సుమారు రూ.రెండు కోట్ల విలువ గల 300 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇంత భారీ మొత్తంలో గంజాయిని తరలించడం వెనక ఇంకా చాలా మంది ప్రమేయం ఉందని అధికారుల విచారణలో తేలడంతో వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. జిల్లా ఉన్నతాధికారులు భద్రాచలం కేంద్రంగా ఉండి అసలైన నిందితులను వేటాడే పనిలో ఉన్నారు.

**నలుగురు నిందితులు పట్టుబడాల్సి ఉంది : అసిస్టెంట్‌ కమిషనర్‌**

గంజాయి పట్టుకున్న విషయంపై అసిస్టెంట్‌ కమిషనర్‌ను వివరణ కోరగా... ఇంకా నలుగురు నిందితులు పట్టుబడాల్సి ఉందని, మంగళవారం ఉదయం పూర్తి సమాచారం తెలియజేస్తామని తెలిపారు.

# మహిళా కాంగ్రెస్‌ సభ్యత్వ నమోదులో తెలంగాణ టాప్‌

## జాతీయ మహిళా కాంగ్రెస్‌ అధ్యక్షురాలు అల్కా

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ మహిళా కాంగ్రెస్‌ సభ్యత్వ నమోదులో దేశంలోనే అగ్రస్థానం నిలిచిందని జాతీయ మహిళా కాంగ్రెస్‌ అధ్యక్షురాలు అల్కా లంబా తెలిపారు. తెలంగాణలో మహిళా కాంగ్రెస్‌ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పదిరోజుల్లో 6500 మంది మహి ళలు సభ్యతం తీసుకొన్నారని సభ్యత్వ నమోదుపై నిర్వహించినసమీక్షలో అల్కాలంబా కొనియాడారు.

# మహారాష్ట్ర ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా చంద్రాపూర్‌ గచ్చిరౌలి జిలాలలో జరిగిన కాంగ్రెస్‌ సన్నాహక సమావేశంలో భువనగిరి ఎంపి చామల కిరణ్‌ కుమార్‌రెడ్డి సోమవారం పాల్గొన్నారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌ పార్టీ తెలంగాణలో అనుసరిస్తున్న ప్రజాప్రభుత్వ పాలన రీతులను కార్యకర్తలకు వివరించి ప్రజలకు ఎన్నిక సందర్భంగా వివరించి వారి మద్దతు కూడగట్టుకోవానలి వివరించారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని అదేవిధంగా రైతులకు రెండులక్షల రుణమాఫీ చేశామని ఆయన తెలిపారు. మహారాష్ట్ర పిసిసి అధ్యక్షుడు నానబాపుపటేల్‌ సిఎల్‌పి ఫ్లోర్‌ లీడర్‌ విజయ్‌ ఒటెంట్‌వాల్‌ రమేష్‌, కొనాల్‌చౌదరి, మాజీ అధ్యక్షుడు బాబాసాహెబ్‌ తురాట్‌ పాల్గొన్నారు.

# చైల్డ్‌ పోర్నోగ్రఫీ వీక్షణం ముమ్మాటికీ నేరమే

## సుప్రీంకోర్టు తుది తీర్పు

## మద్రాసు హైకోర్టు తీర్పును తోసిపుచ్చిన ఉన్నత న్యాయస్థానం

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** చైల్డ్‌ పోర్నోగ్రఫీ వీక్షణం నేరమా? కాదా.? అనే అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సోమవారం నాడు సంచలన తీర్పును వెలువరించింది. ఇది నేరం కాదని, చైల్డ్‌ పోర్నోగ్రఫీ వీక్షణ సరైందేనని మద్రాసు హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఇది ముమ్మాటికీ నేరమేనని చీఫ్‌ జస్టిస్‌ చంద్రచూడ్‌ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పోక్సో చట్టం సెక్షన్‌ 15 ప్రకారం చైల్డ్‌ పోర్నోగ్రఫీని చూడడం మాత్రమే కాదు, వీటికి సంబంధించిన ఎలాంటి వస్తువులను తమ వద్ద వుంచుకున్నా నేరమేనని చీఫ్‌ జస్టిస్‌ చంద్రచూడ్‌ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో మద్రాసు హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు తీవ్ర తప్పిదంగా పేర్కొంటూ దీనిని పక్కన పెట్టింది. ఇదే విధంగా ఈ కేసులో నిందితుడికి ఇచ్చిన ఊరటను ఎత్తేస్తూ క్రిమినల్‌ ప్రాసిక్యూషన్‌ కొనసాగించాలని ఆదేశించింది. కోర్టులు కూడా చైల్డ్‌ పోర్నోగ్రఫీ అనే పదాన్ని ఉపయోగించరాదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

కేసు వివరాల్లోకి వెళితే.. తమిళనాడుకు చెందిన 28యేళ్ల యువకుడు చైల్డ్‌ పోర్నోగ్రఫీ వీడియోలను డౌన్‌లోడ్‌ చేసుకుని వీక్షించాడన్న అభియోగాలపై క్రిమినల్‌ చర్యలను నిలిపివేస్తూ మద్రాసు హైకోర్టు ఈ ఏడాది జనవరి 11వ తేదీన సంచలన తీర్పు వెల్లడించింది.

అతను కేవలం వీడియోలు మాత్రమే చూశాడని. ఇతరులకు పంపలేదని పేర్కొంది. ఐటి యా క్ట్‌ సెక్షన్‌ 67బి కింద అతని చర్య నేరం కాదని మద్రాసు హైకోర్టు స్పష్టం చేసింది. అలాగే పోక్సో ఐటి చట్టాల ప్రకారం చైల్డ్‌ పోర్నోగ్రఫీని చూడడం తప్పేమికాదని జ స్టిస్‌ ఆనంద్‌ వెంకటేష్‌ వ్యాఖ్యానించారు. ఇలాంటి కేసుల్లో అభియోగాలు ఎదుర్కొనే వారిని శిక్షించే బదులు వారికి సరైన మార్గం చూపాలని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే మద్రాసు హైకోర్టు తీర్పును ఫరీదాబాద్‌కు చెందిన జస్ట్‌ రైట్స్‌ ఫర్‌ చిల్డ్రన్‌ అలయెన్‌, ఢిల్లీకి చెందిన బచ్‌పన్‌ బచావో ఆందోళన్‌ అనే ఎన్‌జిఓలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. దీనిపై సుప్రీం కోర్టు చీఫ్‌ జస్టిస్‌ చంద్రచూడ్‌తో పాటు న్యాయమూర్తులు పార్ధీవాలా, మనోజ్‌ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ చేబట్టింది. దీనిపై గత ఏప్రిల్‌ నెలలో వాదనలు ముగియగా తీర్పు రిజర్వ్‌ చేసింది. అయితే విచారణ సందర్భంలోనే మద్రాసు హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టు తప్పు పట్టింది. చివరకు దీ నిపై సోమవారం నాడు సుప్రీం కోర్టు మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టి వేసింది. మరోవైపు కర్నాటక హైకోర్టు సైతం చైల్డ్‌ పోర్నోగ్రఫీ చూడడం ఐటి యాక్ట్‌ కింద నేరం కాదని పేర్కొంది. అయితే రెండు వారాలు తిరగక ముందే ఈ తీర్పును రికాల్‌ చేస్తూ మరో తీర్పును ఇచ్చింది.

# మిడ్‌మానేరు, కెపిఎస్‌, మల్కపేట రిజర్వాయర్లపై విజిలెన్స్‌ విచారణ

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** పరిపాలన అనుమతులు లేకుండా మిడ్‌మానేరుకు రూ.224 కోట్లు కేటాయించడంపై విజిలెన్స్‌ విచారణ వేగం పెంచారు. మిడ్‌మానేరు, కొండపోచమ్మసాగర్‌, మల్కపేట రిజర్వాయర్‌ అంచనా వ్యయాలు పెంచడంపై వచ్చిన ఫిర్యాదులతో విజిలెన్స్‌ అధికారులు తిమ్మాపూర్‌ మండంలోని ఎల్‌ఎండి కాలనీలోని ఇరిగేషన్‌ కార్యాలయాల్లో ఆయా ప్యాకెజీ వర్క్‌లకు సంబంధించిన ఫైళ్ల కోసం తనిఖీచేసి వాటిని సీజ్‌చేసి హైదరాబాద్‌కు తరలించారు. 14వ ప్యాకేజీలోని కొండ పోచమ్మ సాగర్‌ అప్రోచ్‌ చానల్‌ కెనాల్‌ పంపుహౌజ్‌ పనుల అంచనాను రూ.1332 కోట్ల నుంచి రూ. 2281 కోట్లుకు పెంచారని ఆరోపణలు వచ్చాయి. 9వ ప్యాకేజీ మల్కపేట రిజర్వాయర్‌ నిర్మాణం పనులకు రూ.79 కోట్లు అదనంగా చెల్లింపులు చేశారని సిరిసిల్ల జిల్లాకు చెందిన కాంగ్రెస్‌ కార్యకర్త ప్రభుత్వానికి చేసిన ఫిర్యాదుతో విజిలెన్స్‌ అధికారులు తనిఖీలు చేపట్టారు. మిడ్‌మానేరు 2016లో 22వేల క్యూసెక్కుల నీరు రావడంతో కొట్టుకుపోగా రాజరాజేశ్వరీ కన్‌స్ట్రక్షన్‌పై ఎలాంటి అనుమతులు లేకుండా మరో రూ.224 కేటాయించింది. అంతేకాకుండా స్పిల్‌వే రైట్‌సైడ్‌ పార్ట్‌కు పాతరేట్ల ప్రకారం పనులు అప్పగించి లెఫ్ట్‌సైడ్‌ పనులకు రేట్లు పెంచి అప్పగించారు. రాష్ట్ర ఖజానాకు రూ. 1600 కోట్ల నష్టం వాటిల్లిందని ఆరోపణులు రావడంతో విజిలెన్స్‌ విచారణ చేపట్టారు.

24-9-TERA PAGE 8:24-9-TERA PAGE 8.qxd 9/23/2024 6:48 PM Page 1



# పుష్ప-2 ది రూల్ కౌంట్‌డౌన్ స్టార్ట్

ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టి పుష్ప-2 దిరూల్ మీదే. ఈ సినిమాకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా భారతీయ సినీ పరిశ్రమ యావత్ ఎదురుచూస్తున్న సినిమా ఇది. అది మన తెలుగు సినిమా కావడం గర్వకారణం. ఇక 'పుష్ప-2'ది రూల్ డిసెంబర్ 6న ప్రారంభం కానున్న పుష్ప రాజ్ రూల్‌కు కౌంట్ స్టార్ట్ అయ్యింది. మరో 75 రోజుల్లో అంటే డిసెంబర్ 6న పుష్ప-2 రూల్ బాక్సాఫీస్‌పై ప్రారంభం కానుంది. ప్రతి సీన్‌కు గూజ్‌బంప్స్‌తో పాటు పుష్ప ది రూల్‌కు అందరూ ఫిదా అయిపోవాల్సిందే అంటున్నారు చిత్ర మేకర్స్. పుష్ప దిరైజ్‌తో బార్డర్‌లు దాటిన ఇమేజ్‌తో అద్వితీయమైన నటనతో ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయని క్రేజ్‌తో దూసుకుపోతున్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పుష్ప-2లో మైస్మరైజింగ్ నటన కోసం, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ టేకింగ్, మేకింగ్ కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ సంస్థల పతాకంపై ప్రముఖ నిర్మాతలు, నవీన్ ఏర్నేని, వై రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు సాంగ్స్, టీజర్‌కు ఎంతటి అనూహ్యమైన స్పందన వచ్చిందో తెలిసిందే. దేవిశ్రీ ప్రసాద్ అందించిన ట్రెండీ పాటలకు అద్వితీయమైన స్పందన వచ్చింది. ఇక పుష్ప-2 ది రూల్ నుంచి రానున్న ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కూడా అంతే క్రేజీతో రాబోతోంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. కంటెంట్‌పరంగానే కాకుండా టెక్నికల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో ఉండబోతుంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. కంటెంట్ పరంగానే కాకుండా టెక్నికల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో ఉండబోతోంది.




# 'హరి హర వీర మల్లు' కొత్త షెడ్యూల్

సినీ రంగంలో తిరుగులేని కథానాయకుడిగా పేరు సంపాదించుకున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రాజకీయ రంగంలోనూ అదే స్థాయిలో రాణిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్, ప్రజాసేవలో పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. దీంతో సిని మాలకు ఆయన సమయం కేటాయించలేక పోతున్నారు. పవన్ కళ్యాణ్‌ను మళ్లీ వెండితెరపై చూసుకొని, థియేటర్లలో అసలుసిసలైన పండుగ వాతావరణాన్ని తీసుకురావాలని, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకుఅభిమానుల ఎదురు చూపులు ఫలించబోతున్నాయి. వారిసుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలుకుతూ, ప్రతిష్టాత్మక చిత్రం హరి హర వీర మల్లు పార్ట్-1 స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్ 2025 మార్చి 28న భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. హరి హర వీర మల్లు చిత్రంలో పవన్ కళ్యాణ్ మొదటిసారి చారిత్రాత్మక యోధుడి పాత్రలో కనిపించనున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత, ఈసినిమా యొక్క మిగిలిన చిత్రీకరణను పూర్తిచేయడానికి పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగారు. చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరూ ఆయన విలువైన సమయాన్ని వృథా చేయకుండా పక్కా ప్రణాళికతో చిత్రీకరణకు ఏర్పాట్లు చేశారు. హరి హర వీర మల్లు సినిమా కొత్తషెడ్యూల్ సెప్టెంబర్ 23న విజయవాడలో ప్రారంభమైంది. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. దిగ్గజ కళా దర్శకుడు తోటతరణి ఆధ్వర్యంలో చిత్ర బృందం భారీ సెట్‌ను నిర్మించింది. ఈభారీ యుద్ధ సన్నివేశాలను, 400మంది ఫైటర్లతో పాటు, భారీ సంఖ్యలో జూనియర్ ఆర్టిస్టులతో చిత్రీకరిస్తున్నారు. సీనియర్ నటులు నాజర్, రఘు బాబు, అయ్యప్ప పి.శర్మలతో పాటు సునీల్, నర్రాశ్రీను, నిహార్ వంటి ప్రముఖ నటులు కూడా ఈ చిత్రీకరణలో భాగంకానున్నారు. ఈ భారీ యుద్ధ సన్నివేశాలను మును పెన్నడూ చూడని స్థాయిలో అత్యద్భుతంగా తెరకెక్కించడానికి ప్రముఖ ఛాయాగ్రహకుడు మనోజ్ పరమహంస, విఎఫ్‌ఎక్స్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ మోహన్‌ల తో కలిసి యువ దర్శకుడు జ్యోతి కృష్ణ పూర్తి ప్రణాళికలతో సిద్ధమయ్యారు.



# తెలంగాణకు మహేష్‌బాబు రూ.50 లక్షల విరాళం

తెలంగాణలో ఇటీవల వచ్చినభారీ వర్షాలు వరదల వల్ల పలు ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. విపత్తు నుంచి బయటపడేందుకు సాయం అందించడానికి పలువురు ప్రముఖులు, టాలీవుడ్ హీరోలు ముందుకొచ్చారు. ఈ క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు తన సతీమణి నమ్రత శిరోద్కర్‌తో కలిసి తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షల విరాళం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఎంతో కలిసి ఫోటోలు కూడా దిగారు. మహేష్ చేసిన విరాళం గురించి సిఎం స్పందిస్తూ, ప్రముఖ సినీ నటుడు జి.మహేష్ బాబు దంపతులు ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షలు విరాళం అందచేశారు. ఎఎంబి తరపున మరో రూ.10 లక్షల విరాళం అందచేశారు. వారికి నా



అభినందనలు అని తెలిపారు. అన్నట్లు మహేష్‌బాబు అటు ఆంధ్ర ప్రదేశ్ సిఎం సహాయనిధికి కూడా రూ.50లక్షల విరాళం ప్రకటించిన విషయంవిదితమే. మహేష్‌బాబు చేసిన ఈ సహాయం పునరావాస కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# డైరెక్టర్‌గా రవితేజ వారసుడు

స్టార్ హీరో కుమారుడు సహజంగా హీరోగా ఎంట్రీ ఇవ్వాలని అనుకుంటారు. కానీ హీరో రవితేజ వారసుడు మహాధన్ భూపతిరాజు మాత్రం భిన్నంగా ఆలోచించాడు. మహాధన్ ప్రస్తుతానికి డైరక్షన్ ఫీల్డ్‌ను ఎంచుకున్నాడు. పాన్ ఇండియా దర్శకుడు సందీప్



రెడ్డి వంగా దగ్గర మహాధన్ భూపతిరాజు అసిస్టెంట్ డైరెక్టర్‌గా జాయిన్ అయ్యాడు. సందీప్ రెడ్డి డైరెక్షన్ అంటే మహాధన్‌కి చాలా ఇష్టం అట. అందుకే ఆయన దగ్గర సహాయకుడిగా జాయిన్ అయినట్లు తెలుస్తోంది. మరి భవిష్యత్‌లో మహాధన్ డైరెక్టర్ గానే సెటిల్ అవుతారో, లేక హీరోగా మారతారో చూడాలి. రవితేజ ఫ్యాన్స్ మాత్రం మహాధన్ భూపతిరాజు హీరో కావాలని పోస్టులు పెడుతున్నారు. రవితేజ కూడా మొదట అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశాడని, అలాగే మహాధన్ భూపతిరాజు కూడా ప్రస్తుతానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసినా, భవిష్యత్తులో కచ్చితంగా హీరో అవుతాడని ఫ్యాన్స్ మెసేజ్‌లు పెడుతున్నారు.

# 'జాక్-కొంచెం క్రాక్' షూటింగ్

నేపాల్‌లో శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోన్న స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తోన్న చిత్రం 'జాక్-కొంచెం క్రాక్' శరవేగంగా జరుగుతోన్న షూటింగ్, సెట్స్‌లో డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ బర్త్ డే సెలబ్రేషన్స్. సిద్ధు జొన్నలగడ్డ రీసెంట్‌గా డిజె టిల్లు చిత్రానికి సీక్వెల్ స్క్వేర్తో బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం విదితమే. ఈయన కథాయకుడిగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం 'జాక్ కొంచెం క్రాక్' ట్యాగ్ లైన్. విలక్షణమైన సినిమాలు చేయడానికి ఇష్టపడే సిద్ధు జొన్నలగడ్డ, బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో మరో కొత్త జోనర్ మూవీగా జాక్ తెరకెక్కుతోంది. ఆడియెన్స్‌కు ఓ సరికొత్త ఎక్స్‌పీరియెన్స్‌ను అందించే చిత్రంగా ఇది రూపొందుతోంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్.ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ నేపాల్‌లో శరవేగంగా జరుగుతోంది. ప్రకాష్ రాజ్, వైష్ణవి చైతన్య తదితరులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాయి. సోమవారం చిత్ర దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ పుట్టినరోజు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఆయన బర్త్‌డే సెలబ్రేషన్స్ జరిగాయి. హీరో సిద్ధు జొన్నలగడ్డ, హీరోయిన్ వైష్ణవి చైతన్య, నిర్మాత బి.వి.ఎస్.ఎన్‌ప్రసాద్, ప్రకాష్ రాజ్ సహా చిత్ర యూనిట్ పాల్గొనగా బొమ్మరిల్లు భాస్కర్ కేట్ కట్ చేశారు. జాక్- కొంచెం క్రాక్ సినిమా 80



శాతం పైగానే చిత్రీకరణ పూర్తయ్యింది. అచ్చు రాజమణి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. సరికొత్త జోనర్. ఫ్రెష్ కామెడీ, వావ్ అనిపించే సౌండ్ ట్రాక్‌ను అచ్చు రాజమణి సిద్ధం చేస్తున్నారు. సినిమాపై మంచి అంచనాలున్నాయి. సిద్ధు జొన్నలగడ్డ టైటిల్ రోల్‌ను పోషిస్తున్నారు. తనే క్రాక్ గాడు ఎందుకుంటాడనేదే తెలియాలంటే మాత్రం సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. లాఫింగ్ రైడ్‌లా సినిమా ఉంటుంది. బేబి సినిమా ఫేమ్ వైష్ణవి చైతన్య ఇందులో హీరోయిన్‌గా నటిస్తుంది. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియచేస్తామని మేకర్స్ తెలిపారు.



అమైరా దస్తూర్ నయా లుక్

# 'మజాకా' ఫస్ట్ లుక్ లాంచ్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమాకి ధమాకా మేకర్ త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. మాస్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత. ఈ హెల్తీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్, రిలీజ్ టైం రివిల్ చేయడం ద్వారా మేకర్స్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఎస్‌కె30కి 'మజాకా' అనే టైటిల్ పెట్టారు. టైటిల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సందీప్ కిషన్ పర్ఫెక్ట్ సంక్రాంతి బుల్లోడుగా కనిపించారు. సంప్రదాయ పట్టు పంచె, చొక్కా ధరించి, తన భుజంపై పెద్ద టేప్ రికార్డుతో కుర్చీపై కూర్చుని కనిపించారు. సంక్రాంతి పండుగని తలపించిన ఈ ఫస్ట్ లుక్ అదిరిపోయింది. కలర్‌ఫుల్‌గా ఉన్న ఫస్ట్ లుక్ ప్లజెంట్ ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తుంది. ఈ మూవీలో రావు రమేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. నిర్మాతలు అనౌన్స్ చేసినట్లు, ఈచిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. మాస్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు సంక్రాంతి పర్ఫెక్ట్ సీజన్. రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, దర్శకుడు త్రినాధరావు నక్కినతో అసోసియేషన్‌ని కొనసాగిస్తూ ఈ చిత్రానికి



కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్‌లు రాశారు. లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించారు. మేకర్స్ త్వరలో మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభిస్తారు. ఈ చిత్రానికి నిజార్ షఫీ సినిమాటోగ్రఫీ, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: సందీప్ కిషన్, రావు రమేష్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: త్రినాధ రావు నక్కిన, బ్యానర్లు: ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్, నిర్మాత: రాజేష్ దండా, కథ, స్క్రీన్ ప్లే, మాటలు: ప్రసన్న కుమార్ బెజవాడ, సహ నిర్మాత: బాలాజీ గుత్తా, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ పోపూరి, సంగీతం: లియోన్ జేమ్స్, డివోపి: నిజార్ షఫీ.

# 'మత్తువదలరా2' ప్రెస్ మీట్

'మత్తువదలరా2'ను ఊహించిన దాని కంటే పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు, మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు. సినిమా ఇంకా స్ట్రాంగ్‌గా రన్ అవుతోంది. పార్ట్3 కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాం. బ్లాక్ బస్టర్ ప్రెస్‌మీట్‌లో మత్తువదలరా2 టీం. శ్రీ సింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హిలేరియన్స్ థ్రిల్లర్ మత్తువదలరా2. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించారు. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి, హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. సెప్టెంబర్ 13న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన హిలేరియస్ బ్లాక్‌బస్టర్‌ని అందుకొని సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈసందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్‌ని నిర్వహించారు. బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్‌లో హీరో శ్రీ సింహ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మేము ఎక్స్‌పెక్ట్ చేసిన దాని కంటే సినిమా పెద్ద హిట్ అయినందుకు చాలా హ్యాపీగా ఉంది. ఆడియన్స్ అందరికీ థాంక్స్ యూ. నేను వర్క్ చేసిన బెస్ట్ టీం ఇది. చాలా పాషనేట్‌గా వర్క్ చేసే టీం ఇది. ఇంత పాషనేట్ టీంలో నేను పార్ట్ అయినందుకు చాలా హ్యాపీగా ఉంది. పార్ట్3 కోసం మీలానే నేను ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాను. డైరెక్టర్ రితేష్ త్వరగా చేయాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్స్ యూ అన్నారు. హీరోయిన్ ఫారియా అబ్దుల్లా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమా చాలా అద్భుతంగా ఆడుతోంది. సినిమాతో పాటు నా పెర్ఫార్మెన్స్‌కి వండర్‌ఫుల్ రెస్పాన్స్ రావడం చాలా సంతోషంగా ఉంది. చెర్రీకి చాలా థాంక్స్ యూ. రవి థాంక్స్. మైత్రీతో ఫ్యూచర్‌లో ప్రాజెక్ట్స్ చేయాలని కోరుకుంటున్నాను. రితేష్ మూడో పార్ట్‌లో నన్ను ఎంపిక చేయాలని కోరుతున్నాను. అందరికీ థాంక్స్ యూ అన్నారు. డైరెక్టర్ రితిష్ రానా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీడియాకి థాంక్స్ యూ. సినిమా చూసి ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. నిర్మాత చెర్రీ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా ఫస్ట్ కాపీ చూపినప్పుడు డెఫినెట్‌గా బాగా ఆడుతుందని నమ్మకం ఉండింది. రిలీజ్ అయిన తర్వాత ఈ సినిమాని ఇంత పెద్దఎత్తులో ఆదరించిన ప్రేక్షకులందరికీ నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ప్రేక్షకులందరూ చాలా పెద్ద హిట్ చేశారు అన్నారు. నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమాని ఊహించిన దాని కంటే పెద్ద హిట్ చేసిన ఆడియన్స్ అందరికీ ధన్యావాదాలు. సినిమాని బిగినింగ్ నుంచి ఎంతో సపోర్ట్ చేసిన మీడియాకి థాంక్యూ. ఈ సినిమా మా అంచనాలను క్రాస్ చేసింది



# 'మిస్టర్ సెలెబ్రిటీ' మెలోడీ సాంగ్ రిలీజ్

ప్రస్తుతం కొత్త తరం తీస్తున్న, నటిస్తున్న చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అవుతున్నాయి. కొత్త కాన్సెప్ట్, కథలకే ఆడియెన్స్ మొగ్గుచూపుతున్నారు. ఈక్రమంలో సుదర్శన్ పరుచూరి హీరోగా మిస్టర్ సెలెబ్రిటీ అనే సినిమా రాబోతోన్న విషయం విదితమే. ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద చిన్న రెడ్డయ్య, ఎన్.పాండు రంగారావు నిర్మాతలుగా రాబోతోన్న ఈ మూవీకి చందిన రవి కిషోర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్యపాత్రలను పోషించారు. ఇది వరకు మస్టర్ సెలెబ్రిటీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. తాజాగా మిస్టర్ సెలెబ్రిటీ నుంచి ఓ మెలోడీ పాటను మాచో స్టార్ గోపీచంద్ రిలీజ్ చేశారు. నీ జతగా అంటూ సాగే ఈ మెలోడీ పాటను గణేశా రచించగా, జావెద్ అలీ ఆలపించారు. వినోద్ యాజమాన్య చక్కటి సోల్ ఫుల్ బాణీని అందించారు. ఇక ఈ పాటను రిలీజ్ చేసిన అనంతరం గోపీచంద్ మాట్లాడుతూ, పరుచూరి వెంకటేశ్వరరావు మనవడు హీరోగా చేస్తున్నాడు. ఈ మూవీ టీజర్‌ను చూశాను. చాలా బాగుంది. ఇప్పుడు పాటను రిలీజ్ చేశాను. అది కూడా చాలా బాగుంది. చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్. చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఇక త్వరలోనే మిస్టర్ సెలెబ్రిటీ అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.



# రివెంజ్ సేవింగ్స్ ట్రెండ్



'రివెంజ్ సేవింగ్స్'.. వినడానికి ఈ పదం కొత్తగా ఉంది కదూ. ఖర్చును పరిమితం చేయాలనే లక్ష్యంతోనే ఇది మొదలైంది. అకస్మాత్తుగా తెరపైకి వచ్చిన ఈ ట్రెండ్.. ప్రస్తుతం చైనాలో ఎక్కువగా వినిపిస్తోంది. ఇందులో భాగంగానే సోషల్ మీడియాలో కొనసాగుతున్న 'సేవింగ్ పార్టనర్' విధానాన్ని మహిళలే ఎక్కువగా అనుసరిస్తున్నారట. ఏ దేశమైనా కుటుంబ ఆర్థికపరిస్థితి మెరుగ్గా ఉండాలంటే ఆ ఇంటికి మహిళే ఆర్థికమంత్రి కావాల్సి ఉంది. అయితే అక్కడివారు పాటిస్తున్న విధానాలు తెలుసుకుని మనమై ఈ ట్రెండ్‌ను ఫాలో అవుదామా..

లాక్‌డౌన్ తర్వాత ఆ దేశంలో జీరో కోవిడ్ విధానం, అప్పటివరకూ విధించిన కఠిన చర్యలను ఆ ప్రభుత్వం ఎత్తివేసింది. దాంతో అంతా విలాసవంతంగా ఖర్చు చేశారు. తీరా ఇప్పుడు అక్కడి ఆర్థికవ్యవస్థ బలహీనపడే సంకేతాలు కనిపిస్తున్నాయి. దీంతో ఓ ఉద్యమంలా మొదలైన 'రివెంజ్ సేవింగ్స్ పిలుపులో ఇప్పుడు ఎక్కువగా మహిళలే ఉన్నారట. నగదు పొదుపులో వీళ్లంతా కొత్త మార్గాలనూ వెతుకుతున్నారట. దీనికి అనుసంధానంగా సేవింగ్ పార్టనర్ హ్యాష్‌ట్యాగ్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చినదానికి 17 లక్షలకుపైగా వ్యూస్ వచ్చాయని ఓ డేటా విశ్లేషణ సంస్థ తెలిపింది. ఆన్‌లైన్ గ్రూప్స్‌లో వేలమంది ఈ పొదుపు పార్టనర్‌ను వెతకగా, వీరిలో 20-40 ఏళ్ల మధ్య ఉన్న మహిళలే ఎక్కువ శాతం ఉన్నట్లు తేలింది. పెనుభారంగా మారిన పిల్లల చదువులతోపాటు ప్రస్తుతం దేశార్థిక వ్యవస్థ బాగా లేకపోవడంతో రానున్న రోజుల్లో ఉద్యోగం పోవడం, జీతం తగ్గడంవంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్త వంటివే తమను పొదుపువైపు అడుగులేసేలా చేశాయని మహిళలు ఈ సర్వేలో చెప్పారు.

**పొదుపు ఎలా అంటే...** సేవింగ్ పార్టనర్ వెబ్‌సైట్స్‌లో చాలా పొదుపు సంఘాలుంటాయి. ఇందులో మహిళలు సభ్యులుగా చేరి తాము రోజూ ఎంత దాచుకున్నాం, ఎంత ఖర్చు చేశామన్నది రికార్డు చేస్తుంటారు. సభ్యుల్లో ఒకర్ని ఒకరు సంప్రదించుకుని ఖర్చుల్ని తగ్గించుకుంటారు. సహచరుల సూచనలు పాటించి నెలవారీ ఖర్చుల్లో దాదాపు 40 శాతాన్ని ఆదా చేయగలుగుతున్నారు. మరికొందరైతే ఆన్‌లైన్‌లో ఆర్డరు తెప్పించుకోవడం మానేసి బుద్ధిగా వంట చేసుకుంటున్నారు. ఇలా తమ దుబారాను తగ్గించారు. కొందరైతే ఫోన్‌లో చెల్లించే విధానానికి దూరంగా ఉంటూ, నగదునే వినియోగిస్తున్నారు. దీంతో తమ ఖర్చెంతో తెలుస్తోందని చెబుతున్నారు. అంతేకాదు, పొదుపునకు సంబంధించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అందులో రోజూ ఎంతో కొంత నగదు వేస్తున్నారు. ఈ యాప్‌ను లక్షలమంది మహిళలు ప్రస్తుతం అనుసరిస్తున్నారు. గతంలో షాపింగ్‌కెళ్లి అవసరం లేని వస్తువులనూ కొనే పద్ధతి కాకుండా, ముందుగానే అవసరమైనవాటిని మాత్రమే కాగితంపై రాసి మరీ తెచ్చుకోవడం మొదలుపెట్టారట. వీటిని మనమూ అనుసరిద్దామా! ◘

# ఆసియాలోనే తొలి కాఫీ టేస్టర్..



**అర్ధ శతాబ్దం క్రితం.. ఓ అమ్మాయి ఫుడ్ టెక్నాలజీలో పిజి చేయడమే విశేషమైతే, కాఫీ టేస్టర్‌ని అవుతానంటే.. తల్లిదండ్రులు ఒప్పుకోవడం అంతకన్నా గొప్ప విషయం.కాబట్టే ఆసియాలోనే తొలి కాఫీ టేస్టర్‌గా నిలిచారు.. సునాలినీ మీనన్. ఈ రంగంలో ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డుల్నీ అందుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ కాఫీ ఫెస్టివల్‌కి ముఖ్య అతిథిగా వచ్చిన ఆమె గురించి తెలుసుకుందాం..**

**కుటుంబ నేపథ్యం..** మాస్టర్స్‌కి వెళ్లేందుకు మీసాకోసం ఎదురుచూస్తోంటే.. టేస్టర్ కావాలన్న కాఫీ బోర్డు నోటిఫికేషన్ చూసి అప్లై చేశా. ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూల్లో మంచి మార్కులొచ్చినా డాక్టరేట్ లేదనీ, పెళ్లి చేసుకుని వెళ్లిపోతుందనీ సభ్యులు వద్దన్నారు. కానీ ఛైర్మన్‌కి నా సమాధానాలు నచ్చడంతో ఉద్యోగం వచ్చింది. అయితే కాఫీ టేస్టర్ కావడానికి మా నాయనమ్మా కారణమే. తను కాఫీ ప్రియురాలు. వారానికోసారి మార్కెట్‌కి వెళ్లి లియో కాఫీ గింజల్ని ఎంచి మరీ తెచ్చుకునేది. ఉదయన్నే వాటిని గ్రైండ్ చేస్తోంటే ఆ వాసనకి అక్కడే తిరిగేవాళ్లం. నానమ్మ చెంబుతో తాగుతూ మాకు గ్లాసులో ఇచ్చేది. ఇక, మా అంకుల్ ఒకరు మున్నార్‌లో టీ టేస్టర్. టీ సిప్ చేశాక ఆయన పుక్కిలించడం గమ్మత్తుగా అనిపించి మేమూ అలాగే చేసేవాళ్లం. బహుశా అదీ నన్ను ప్రభావితం చేసి ఉండొచ్చు.

కాఫీ టేస్టర్‌గా ఎన్నో రుచి చూస్తూ ఉంటాను. మీకేది నచ్చుతుంది... ఫిల్టర్ కాఫీ, బ్లాక్ కాఫీలంటే ఇష్టం. రోజూ కనీసం 3 కప్పుల బ్లాక్ కాఫీ తాగుతా. స్టార్ బక్స్ సైతం ఫిల్టర్ కాఫీని ప్రవేశపెట్టడం మనకెంతో గర్వకారణం. ఇథియోపియా ఫేలవర్ బాగా నచ్చుతుంది. కాంగో బేస్డ్ బటర్‌కప్ కాఫీ ఇష్టం. దీని సువాసన అద్భుతం. క్రీమిగా ఉండే ఈ కాఫీ తాగేశాక ఆ రుచి చాలాసేపు నోట్లోనే ఉంటుంది.

**కెరియర్ ఇలా సాగింది?..** పురుషాధిక్య రంగంలో ఎన్నో సవాళ్లని సమర్థంగా ఎదుర్కొన్నా. కాబట్టే అసిస్టెంట్ టేస్టర్ నుంచి క్వాలిటీ కంట్రోల్ హెడ్ స్థాయికి ఎదిగా. చిన్నవయసులో ఉన్నతస్థాయికి చేరినా అమ్మాయిని కాబట్టి నా సలహాలు పట్టించుకునేవారు కాదు. అయినా 20 ఏళ్లకు పైగా చేసి బయటికొచ్చా. ఆ సమయంలోనే లిబరలైజేషన్ కారణంగా రైతులు నేరుగా పంటని అమ్ముకునే అవకాశం వచ్చింది. అయితే కాఫీ గింజల నాణ్యతతకి ఏ జాగ్రత్తలు తీసుకోవాలో వాళ్లకు అవగాహన లేదు. అందుకే కాఫీ ల్యాబ్ లిమిటెడ్‌ను ప్రారంభించాం. నేను గింజల్ని చూసి ఎక్కువ ఎండాయా లేదా ఆవుల కొట్టంలో ఎండబెట్టారా గ్రహిస్తా. గింజల ప్రాసెసింగ్‌లో ఫెర్మెంటేషన్, రోస్టింగ్, స్టోరేజ్.. ఇవన్నీ ముఖ్యమే వాటి గురించి రైతులకి సలహాలిస్తా. వీళ్లతోపాటు బ్రాండ్ల వరకూ అంతా మా క్లయింట్‌లే.

**ఈ రంగంలో నైపుణ్యం ఎలా..?** ఓసారి ఇటలీలో ట్రీస్టే ఫెయిర్‌కి వెళ్లాను. భారత్ నుంచి ఏకైక ప్రతినిధిని నేనే. చీరకట్టులో ఉన్న నన్ను ఒక పెద్దాయన ఆశ్చర్యంగా చూసి పలకరించారు. ఆయనే డాక్టర్ ఎర్నెస్టో ఇలీ. సుప్రసిద్ధ ఇలీ కాఫీ ఛైర్‌పర్సన్. తన రోస్టరీకి పిలిచి కాఫీ కెమిస్ట్రీ గురించి వివరించారు. ఆయనే నా గురువు. ఇథియోపియో, గ్వాటెమాలా, యూఎస్ఎ నిపుణుల నుంచీ నేర్చుకున్నా. క్రమంగా వాసన, రూపాన్ని బట్టి కాఫీ రుచిని అంచనా వేసే స్థాయికి ఎదిగాను.



నిజానికి అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల బాగా కష్టపడతారు. మా దగ్గరా చూస్తుంటా. వర్కు ఉంటే పూర్తి చేసి వెళతాం అని మహిళలంటే.. అబ్బాయిలు మర్నాడు చేస్తామంటారు. కాఫీ రంగంలోనూ మహిళలకు అవకాశాలు పుష్కలం. కావాల్సిందల్లా ప్రయోగాలు చేసే ధైర్యమే. అది ఉన్నవాళ్లు స్టార్టప్స్‌తో వస్తున్నారు. ఒక్కటైతే నిజం.. అమ్మాయిలకి జ్ఞానమే శక్తి.. అది ఉంటేనే పురుషాధిక్య రంగాల్లో ఎదగగలం. రోజూ వంద కాఫీలైనా రుచి చూస్తా. ఎప్పుడూ వెగటు అనిపించలేదు. ఎందుకంటే..రుచి చూడటం అనేది శాస్త్రీయ పద్ధతిలో జరుగుతుంది. ఒక్కో ఉష్ణోగ్రత దగ్గర రుచి ఎలా ఉందీ ఎలా మారిందీ.. ఇలా అన్నీ గుర్తుపెట్టుకోవాలి. దీనికి ఏకాగ్రత అవసరం. అర్థవంతంగా ఆస్వాదించడం.. ఇలా ఎన్నో నేర్పింది. ఎందరినో స్నేహితుల్ని చేసింది. ◘

# ఇంట్లో ఏం నేర్పుతున్నారు?



**వేప విత్తును నాటి.. మామిడి పళ్ల ఆశించడం సమంజసమేనా? పిల్లల అలవాట్లకు, వారి వ్యక్తిత్వానికి పునాది.. కుటుంబమే ఇంట్లో వారు చేసేవే. వ్యక్తిత్వంగా మారతాయి. నేర్చుకునేవే..** అలవాట్లగా రూపాంతరం చెందుతాయి. ఇంట్లో మీరు పాటించే విలువలే వారి భవిష్యత్తును నిర్దేశిస్తాయి. అందుకే పిల్లలకు ఏదైనా నేర్పాలనుకున్నప్పుడు, అలాంటి వాతావరణం ఇంట్లో ఉందా అన్నది గమనించండి!

**సూత్ర బంధం:** మీది చిన్న కుటుంబమైనా.. ఉమ్మడిగా ఉంటున్నా.. సమష్టిగా కొన్ని నిర్ణయాలుండాలి. ఏ సమయంలోగా లేవాలి, ఎప్పుడు ఏ పని చేయాలో సూత్రీకరణ జరగాలి. ఫోన్ వాడకం.. ఆటల సమయం.. **యోగా.. డ్యాన్స్..** ఇలా ప్రతిదానికీ సమయపాలన ఉండాలి. అవి పిల్లలకు స్పష్టంగా తెలియాలి. వీటిని కుటుంబ మంతా ఆచరిస్తుంటే అదే చిన్నారులకూ అలవాటుగా మారుతుంది. ఇది పిల్లల ఎదుగుదలలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

**ఎవరితో ఎలా:** అమ్మతో ఎలా మాట్లాడాలి అమ్మమ్మతో ఎంత ప్రేమగా ఉండాలి.. నాన్నను ఎలా అడగాలి. తాతను ఎలా గౌరవించాలి. ఇవన్నీ మిమ్మల్ని చూసే పిల్లలు నేర్చుకుంటారు. వారి ప్రవర్తనకు కుటుంబమే మార్గదర్శి. మాట, నడవడిక, వ్యక్తిత్వం అన్నీ వారిని ప్రభావితం చేసే విషయాలే.. కాబట్టి ఇంట్లో మంచి వాతావరణం ఉండేలా చూసుకోవడం మీ బాధ్యత.

**సానుకూల దారిలో..** ఎదగడానికెందుకురా తొందర.. అని పిల్లలకు వెనకడుగులు నేర్పకండి. ఎదరబతుకంతా చిందరవందర.. అంటూ వారిని గందరగోళానికీ గురికానీయకండి. వారు అందమైన భవిష్యత్తును కలగనేలా ప్రోత్సహించండి. పసివయసులో వారి మనసులో ఏర్పడ్డ చిత్రణలు తర్వాత గొప్ప సంకల్పాలుగా మారొచ్చు. అవి వారి భవిష్యత్తుకే కాక.. సమాజానికీ మేలిమలుపు కావచ్చు.. అందుకే వారిని సానుకూల దృక్పథంతో సాగిపోనివ్వండి. ఎట్టిపరిస్థితుల్లోనూ నెగెటివ్ ఆలోచనల బీజాలు నాటకండి.

**వినమని చెప్పండి..** అందరితో కలిసిమెలిసి ఉండడం.. మాట్లాడడం పిల్లల పెరుగుదలలో చాలా ముఖ్యాంశం. భిన్నమైన దృక్కోణాలు వారు వినడం ద్వారా ఆయా విషయాలపై వారిదైన అంచనాకు వస్తారు. ఇక్కడో విషయం పిల్లలకు మాట్లాడడం కంటే వినడం ద్వారా ఎక్కువ పరిజ్ఞానం వస్తుంది కాబట్టి వారు ఎక్కువ వినేలా.. నేర్చుకునేలా ప్రోత్సహించండి. ◘

# పొడవైన కురులకు..

**వాలు జడ చాలామంది అమ్మాయిల కల. కానీ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది నెరవేరని వారే ఎక్కువ.** అలాంటివారు ఈసారి స్టార్ అనీస్ లేదా అనాసపువ్వు ప్రయత్నించండి. బిర్యానీకి ఘుమఘుమలు అందించే ఈ దినుసులు కురులు వేగంగా పెరగడంలో చాలా బాగా సాయపడుతుందట. ఇంతకీ ఎలా వాడాలంటే.. ఈ పువ్వుల్లోని విత్తనాలను ఓ పదింటిని కచ్చా పచ్చాగా దంచి, ఒక గాజు సీసాలో వేయాలి. తరవాత అరకప్పు కొబ్బరినూనెను ఆ పొడి మునిగేలా పోసి, ఎండలో ఉంచాలి. నూనె వేడెక్కాక నేడే పాత్రలోకి వడపోయాలి. తలస్నానం చేసే



ముందురోజు రాత్రి పెట్టుకుంటే సరి. లేదంటే అరకప్పు కొబ్బరిపాలకు స్పూను చొప్పున ఆలివ్ నూనె, అనాస పువ్వు నూనె, కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ కలిపి, తలకు పట్టించి, అరగంటయ్యాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే సరి. వీటిల్లో నచ్చినదాన్ని వారానికి రెండుసార్లు ప్రయత్నిస్తే చాలు. స్టార్ అనీస్ విత్తనాల్లోని షికిమిక్ యాసిడ్. .కెరటిన్ పెరుగుదలో సాయపడుతుంది. దీంతో కురులు వేగంగా పెరుగుతాయి. వీటల్లోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుకీ చెక్ పెట్టేస్తాయి. అంటే రెండిందాలా

# మీ కూరల్లో పోషకాలు ఉంటున్నాయా?

చాలా మంది ఆహారంలో ఏం తింటున్నామనే దానిపైన చేపేంత శ్రద్ధ.. వాటిని ఎలా వండుతున్నారనే దానిపై పెట్టరు. ఇదే చాలా ముఖ్యమంటున్నారు పోషకాహార నిపుణులు. అందుకోసం వాళ్లు ఏం జాగ్రత్తలు చెబుతున్నారంటే..

సమయాభావంతోనో, పని వెసులుబాటు కోసమో కూరగాయలూ, పండ్లను ముందే ముక్కలుగా కోసి పెట్టుకుంటారు కొందరు. కానీ అది మంచి విధానం కాదంటారు నిపుణులు. పండ్లూ, కూరగాయల్ని కోసం ఉంచడంవల్ల. సమయం గడిచేకొద్దీ వాటిల్లోని విటమిన్లూ, ఖనిజలవణాల విలువ తగ్గడం మొదలవుతుంది. ఫ్రోజెన్ వెజిటబుల్స్‌ని అమ్మే సంస్థలు వాటిలోని పోషకాలు పోకుండా కొన్ని చర్యలు చేపట్టినా.. వండే ముందు కోసిన వాటి లోనే పోషకాలు ఎక్కువ.

◆. కూర గాయల ముక్కలు రెడీమేడ్‌గా దొరుకుతున్నాయి. వీటిలో పోషకాల తరుగుదలతో పాటు పరి శుభ్రతా సమస్యగా ఉంటుందంటారు. అందుకని తాజా పండ్లూ, కూరగాయల్ని నేరుగా కొని శుభ్రపరిచి తినడం,



వండుకోవడం ముఖ్యం. ఇలా చేయడంవల్ల వాటిపైన ఉండే హానికర బ్యాక్టీరియా, రసాయనాలు పోవడమే కాదు, పోషకాల్నీ పూర్తిస్థాయిలో పొందొచ్చు.

◆ నిల్వ ఉండే పండ్లూ అందుబాటులో ఉన్నాయి. క్యాన్‌లో ఉంచే ఫైనాపిల్, స్ట్రాబెర్రీలు అలాంటివే. అయితే నిల్వ ఉండేందుకు వీటిలో హెచ్చుస్థాయిలో పంచదార, ఉప్పు కలుపుతారు. ఇవి ఆయా పదార్థాల పోషక విలువల్ని తగ్గిస్తాయి.

◆ వంట చేయడమంటే సమయాన్ని ఆదాచేయడం కాదు, మన ఆరోగ్యాన్ని పెంచుకోవడానికి పోషకాల్ని అందించడం. వండే విధానాన్నిబట్టీ పోషకాలు ఉండటం, తగ్గటం జరుగుతుంది. పదార్థాల్ని ఉడికించాక వాటినుంచి నీటిని వేరుచేస్తే ఆ నీటితోపాటు పోషకాలూ పోతాయి. కూరగాయల్ని ఆవిరి విధానంలో ఉడికిస్తే.. పోషకాలు తగ్గకుండా ఉంటాయి.

◆ కూరగాయల్ని పెద్ద ముక్కలుగా కోసి వండినప్పుడు వాటిలో పోషకాలు తగ్గే ముప్పు తక్కువ. చిన్నవిగా కనిపించినా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంలో ఇవన్నీ చాలా ముఖ్యమైన అంశాలు. ◘

# తేన్పులతో ఇబ్బందా..

తేన్పులతో కొన్నిసార్లు చాలా ఇబ్బందిగా ఉంటుది. కడుపు, చాతీలో మంటగా అనిపిస్తుంది. తిన్న ఆహారం అరగదు, ఆస్తమానూ తేన్పులూ వస్తుంటాయి. ఈ సమస్యకు లవంగాలు చక్కని పరిష్కారాన్ని చూపిస్తాయి. వీటిని తినడం వల్ల నోట్లో లాలాజలం ఎక్కువగా ఊరుతుంది.



జీర్ణక్రియ మెరుగు పడు తుంది. తల నొప్పి, సైనస్, జలుబుల నుంచీ ఉపశమనం కలిగిస్తాయి. రోగనిరోధక వ్యవస్థనూ మెరుగు పరుస్తాయి. ◘

# నిండు నూరేళ్లు

ఆధ్యాత్మికం

**చావు, మరణం లాంటి** పదాలు వింటేనే మనకు దడ పుడుతుంది. మృత్యువు నుంచి అమృతత్వానికి నడవాలంటుంది బృహదారణ్య ఉపనిషత్తు. యముడి గురించి రుగ్వేదంలో ఓ యమధర్మరాజూ! నీ త్యాగంతనఓ మాకు జ్ఞానోదయం కలిగించావు. సూర్యుడి పుత్రుడివైన నువ్వు మృత్యువును సైతం ఎదిరించి, ఉన్న స్థానం అలంకరించావు. నువ్వే మార్గదర్శివి అనడం చూస్తాం. శరీరాన్ని త్యాగం చేసి మృత్యుంజయుడయ్యాడు యముడు. పితృదేవతలు యమలోకంలోనే ఉంటారు. ఒక సందర్భంలో అమృతత్వం సాధించేలా దీవించమని కణ్వుడి సంతతికి చెందిన ఇరింబతి మహర్షి కోరాడు. మానవమాత్రులైన మనకు అది సాధ్యం కాదు కనుక.. ధర్మమార్గాన్ని అనుసరించి జీవన్ముక్తి సాధించాలి. అదే పరమార్థ సాధన. ధర్మాత్ములను ధర్మమే రక్షిస్తుంది. ధర్మరాజుకు తోడుగా స్వర్గానికి వెళ్లింది ధర్మమే. సాధన అంటే ప్రయత్నం. అభ్యాస యోగం. నేను పరబ్రహ్మ స్వరూపాన్ని.. ఓంకారం నా నిజరూపం అని మనసులో భావిస్తూ



ధ్యానిస్తే.. లోపలున్న దైవత్వం మేల్కొంటుందని పెద్దలు చెబుతారు. అదే మృత్యువును జయించే మార్గం అంటుంది వేదసూక్తం. భూలోకం అన్ని లోకాల కన్నా మిన్న అని పేర్కొంది అధర్వ వేదం. భూమాత గొప్పతనాన్ని వివరించింది భూమి సూక్తం. అందువల్ల సత్యం, ధర్మం, తపం, దీక్ష, యజ్ఞం ఈ దివ్యకర్మలు ఆచరిస్తూ నిండు నూరేళ్లు జీవించి జీవితాన్ని సార్థకం చేసుకోవడమే మన కర్తవ్యం. ◘


# పండంటి నిద్రకు..

**రోజంతా పనిచేసి, అలసటతో పడక మీదకి చేరతాం. తీరా కంటిపై కునుకు వచ్చేసరికి వేకువజాము అవుతుంది. ఈ సమస్యకు నిపుణులు చెబుతున్న పక్కా ఫార్ములా 10-3-2-1 గురించి తెలుసుకుందాం..**

◆ పడక మీదకి చేరడానికి 10 గంటల ముందు కాఫీ, టీ వంటి పానీయాలు తీసుకోకూడదు. వీటిలోని కెఫీన్ నాడీవ్యవస్థను ప్రేరేపించి సహజ నిద్రకు అంతరాయాన్ని కలిగిస్తుంది. మితిమీరిన కెఫీన్ తీవ్ర ఆందోళననూ దరిచేరుస్తుంది. మధ్యాహ్నం తర్వాత వీటికి దూరంగా ఉంటేచాలు. నిద్రలేమి సమస్య ఉండదు.

◆. ఇంటి పని లేదా ఆఫీసు పనిని నిద్రకు '2' గంటల ముందే ఆపేయాలి. లేదంటే వాటి తాలూకు ఒత్తిడి మెదడుపై పడి నిద్రను దూరం చేస్తుంది. అలాకాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తే చాలు.

◆. నిద్రపోవడానికి '3' గంటల ముందు త్వరగా జీర్ణమయ్యే డిన్నర్ తీసుకోవాలి. దీంతో



జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేసి పొట్ట తేలికగా ఉన్న భావన కలుగుతుంది. పడకపైకి చేరిన వెంటనే హాయిగా అనిపిస్తుంది.


◆. నిద్రకు '1' గంట ముందే స్క్రీన్ చూడటం ఆపేయాలి. ఫోన్ ఛాటింగ్, టివి చూడటం వంటివాటిని ఆపేయాలి. వీటి నుంచి విడుదలయ్యే నీలికాంతి కళ్లపై ప్రభావాన్ని చూపుతుంది. మెదడుకూ ఇబ్బంది దీంతో నిద్రలేమికి కారణమవుతుంది. ◘

# వర్షాల్లో పిల్లలు జబ్బు పడకుండా !



వర్షాకాలం బోలెడు వ్యాధులను వెంట పెట్టుకొస్తుంది. ఈ కాలంలో వాతావరణంలో తేమ శాతం పెరగడం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు ముప్పేట దాడి చేస్తాయి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలపై వీటి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వీటికి తోడు దోమలు, కలుషిత నీరు-ఆహారం పిల్లల ఆరోగ్యాన్ని మరింత ప్రమాదంలోకి నెడతాయి. అందుకే ఈ కాలంలో తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం విషయంలో మరింత శ్రద్ధ వహించాలంటున్నారు వైద్య నిపుణులు.

**జ్వరమా? ..** వర్షపు నీటిలో ఎక్కువగా ఆడుకోవడం, బయట దొరికే ఆహారపదార్థాలను తినడం, కాస్త తేమగా ఉన్న దుస్తులు ధరించడం..



ఇలా వర్షాకాలంలో పిల్లలు చేసే కొన్ని పొరపాట్లు వివిధ అనారోగ్యాల్ని తెచ్చిపెడతాయి. ఇక వాతావరణంలోని అధిక తేమ దోమల వ్యాప్తికి కారణమవుతుంది. ఫలితంగా పిల్లలు డెంగ్యూ, మలేరియా, న్యుమోనియా.. వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి మొదలైనవి. కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. ముఖ్యంగా డెంగ్యూ, న్యుమోనియా విషయాల్లో ఏమరపాటు తగదని గుర్తుపెట్టుకోండి.

**ఆహారం, నీళ్లు కూడా...** వర్షాకాలంలో దోమల వ్యాప్తి కారణంగా ఆహారం, నీరు కూడా కలుషితమయ్యే అవకాశం ఉంది. ఇలా కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం వల్ల టైఫాయిడ్, డయేరియా, కామెర్లు వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. వర్షాకాలంలో పూర్తిగా ఆరని దుస్తులు-చెప్పులు వేసుకోవడం వల్ల పిల్లల్లో గజ్జి, తామర వంటి చర్మ సమస్యలు కూడా తలెత్తుతాయి. ఇక వాతావరణంలో మార్పుల వల్ల జలుబు, దగ్గు.. వంటి సీజనల్ సమస్యలు తలెత్తడం సహజం. అయితే ఆస్తమా వంటి శ్వాసకోశ సంబంధిత సమస్యలున్న పిల్లలపై ఇవి మరింత ప్రతికూల ప్రభావం చూపుతాయి.



**పిల్లలను ఇలా కాపాడుకుందాం...** వర్షాకాలంలో పిల్లల్లో తలెత్తె ఇలాంటి అనారోగ్యాల నుంచి వారిని కాపాడుకోవాలంటే తల్లులు కొన్నిప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.


✦ పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగేలా పండ్లు, పాలు, గుడ్లు, నట్స్.. మొదలైనవి ఎక్కువగా తినిపించాలి.

✦ కూరగాయలు, పండ్లను ఉప్పు నీటితో శుభ్రం చేసిన తర్వాతే పిల్లలకు అందించాలి.

✦ భోజనానికి ముందు, వాష్‌రూంకు వెళ్లొచ్చిన తర్వాత పిల్లలు తమ చేతులు శుభ్రంగా కడుక్కునేలా జాగ్రత్త వహించాలి. ✦ ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండేందుకు వీలుగా పిల్లలు తడి దుస్తులు, చెప్పులు, సాక్స్‌లు ధరించకుండా చూడాలి.

✦ దోమ కాటు నుంచి రక్షణ పొందేందుకు వీలుగా ఫుల్ స్లీవ్స్ ఉన్న దుస్తులనే పిల్లలకు తొడగాలి.

✦ తులసి, లావెండర్.. వంటి మొక్కలను ఇంటి ఆవరణలో పెంచుకుంటే దోమల బెడద నుంచి తప్పించుకోవచ్చు.



✦ పూలకుండీలు, ఇంటి చుట్టుపక్కల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.

✦. ఇంట్లోని చెత్తను ఏరోజుకారోజు బయట పడేయాలి.

✦. ఆహార పదార్థాలు, తాగేనీటిపై దోమలు వాలకుండా మూతలు పెట్టాలి.

✦. వర్షాకాలంలో సీజనల్ అలర్జీలు సాధారణమే అయినప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదు. ఇవి క్రమంగా డెంగ్యూ న్యుమోనియా వంటి వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉంది. కాబట్టి వెంటనే వైద్యులను సంప్రదించడం మేలు. ◘

# అందనంత ఎత్తులో భారత్



## వరల్డ్ టెస్టు టేబుల్లో టాప్ ప్లేస్

### 71.67 పాయింట్ల పర్సంటేజీతో నంబర్ వన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి)-2025 పాయింట్ల పట్టికలో భారత్ ఎవరికీ అందనంత ఎత్తుకు చేరింది. తాజాగా బాంగ్లదేశ్‌పై విజయంతో పాయింట్ శాతంలో టీమిండియా అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ప్రస్తుతం భారత్ 71.67 పాయింట్ల పర్సంటేజీతో నెంబర్ వన్ స్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా 62.50 పర్సంటేజ్‌తో రెండో ప్లేస్‌లో కొనసాగుతోంది. దీంతో తొలి రెండో స్థానాల్లో ఉన్న భారత్-ఆస్ట్రేలియా మధ్య దాదాపు 10 పర్సంటేజ్ తేడా ఉంది. ఈ లెక్కన ఆస్ట్రేలియా కంటే భారత్ చాలా దూరంలోఉంది. ఇక తాజామ్యాచ్‌లో ఘోర ఓటమి మూటగట్టుకున్న బంగ్లాదేశ్ 39.29 పాయింట్ల పర్సంటేజ్ 6వ స్థానంలో ఉంది. 2023-25 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో టీమిండియా ఇప్పటి వరకూ 10 మ్యాచ్‌లు ఆడగా, అందులో 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. మరో రెండు మ్యాచ్‌లు ఓడిపోగా, ఒక మ్యాచ్ డ్రా చేసుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు నమోదు చేయగా, 3 మ్యాచ్‌ల్లో ఓడి, 1 మ్యాచ్ డ్రా చేసుకుంది. ఇక న్యూజిలాండ్ 50 పాయింట్ శాతంతో మూడో ప్లేస్‌లో ఉంది. అలాగే వరుసగా శ్రీలంక 42.86 పాయింట్ పర్సంటేజ్, ఇంగ్లాండ్ 42.19 పర్సంటేజ్, బంగ్లాదేశ్ 39.29 పర్సంటేజ్, దక్షిణాఫ్రికా 38.89 పాయింట్ల పర్సంటేజ్‌తో ఉన్నాయి.

ఇక ప్రస్తుత సిరీస్‌లో బంగ్లాదేశ్‌తో భారతన మరో టెస్టు మ్యాచ్‌ను ఆడాల్సి ఉంది. దీని తర్వాత న్యూజిలాండ్‌జట్టు భారత్ పర్యటనకురానుంది. ఈ పర్యట నలో కివీస్‌తో టీమిండియా స్వదేశంలోనే మూడు టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఆ తర్వాత బోర్డర్ గవస్కర్ ట్రోఫీలో విదేశీ గడ్డపై టీమిండియా 5 మ్యాచ్‌లు ఆడనుంది. ఇలా 2025 జనవరి వరకూ టీమిండియా వరుసగా టెస్టు మ్యాచ్‌లుఆడనుంది. డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో టాప్-2గా నిలిచిన రెండు జట్ల మధ్య వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు జరగనుంది.



## తొలి టెస్టులో శ్రీలంక విజయం

### న్యూజిలాండ్ 63 పరుగుల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** తొలి టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను శ్రీలంక చిత్తుగా ఓడించింది. గాలే వేదికగా చివరి రోజు న్యూజిలాండ్ గెలవాలంటే 68 పరుగులు అవసరం కాగా, శ్రీలంక గెలుపునకు కేవలం 2 వికెట్లు మాత్రమే కావాల్సి ఉంది. ఈ దశలో ఐదో రోజు ఆటను ప్రారంభించిన న్యూజిలాండ్ ఓవర్ నైట్ స్కోర్ 8 వికెట్ల నష్టానికి 207 పరుగులకు మరో 4 పరుగులు మాత్రమే జోడించి మిగిలిన రెండు వికెట్లు కోల్పోయింది. ఆఖరి రోజు తొలి నాలుగు ఓవర్లలో న్యూజిలాండ్ చేతులెత్తేయడం నిరాశ కలిగించింది. ఓవర్ నైట్ బ్యాటర్ రచిన్ రవీంద్ర 91 పరుగులో పోరాడతాడని అందరూ అనుకున్నా అది జరగ లేదు. అతను ఓవర్ నైట్ స్కోరుకు మరో ఒకే పరుగు జోడించి 9వ వికెట్‌గా వెనుదిరిగాడు. ప్రభాత జయసూర్య రచిన్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. చివరి వికెట్ విలియమ్ ఓరూర్క్‌ను కూడా జయసూర్యనే క్లీన్ బౌల్డ్ చేశాడు. 344 పరుగుల లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 211 పరుగుల వద్ద ముగిసింది. జయసూర్య 5 వికెట్లు తీసి న్యూజిలాండ్ పతనాన్ని శాసించాడు. రమేశ్ మెండిస్ 3 వికెట్లు, అశిత ఫెర్నాండో, ధనంజయ డిసిల్వ తలో వికెట్ పడగొట్టారు న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో రచిన్‌తో పాటు, టామ్ లాథమ్ 28 పరుగులు, కేన్ విలియమ్సన్ 30 పరుగులు, టామ్ బ్లండెల్ 30 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అంతకు ముందు శ్రీలంక సెకెండ్ ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌట్ అయింది. కరుణ రత్నే 83 పరుగులు, చండీమల్ 61 పరుగులు, ఏంజెలో మాథ్యూస్ 50 పరుగులు చేసి అర్ధ సెంచరీతో రాణించారు. అజాజ్ పటేల్ 6 వికెట్లు తీసి లంక ఇన్నింగ్స్‌ను దెబ్బ కొట్టాడు. విలియమ్ ఓరూర్కే 3 వికెట్లు, సాంట్నర్ ఒక వికెట్ పడగొట్టారు. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో టామ్ లాథమ్ 70 పరుగులు, కేన్ విలియమ్సన్ 55 పరుగులు, డారిల్ మిచెల్ 57 పరుగులతో అర్ధ సెంచరీ చేసి రాణించారు. ఫలితంగా ఆ జట్టు 340 పరుగులకు ఆలౌట్ అయింది.. గ్లెన్ ఫిలిప్స్ 49 పరుగులతో నాటౌట్‌గా, రచిన్ రవీంద్ర 39 పరుగులు, టామ్ బ్లండెల్ 25 పరులుగు చేసి ఓ మోస్తరు స్కోర్లు చేశారు. లంక బౌలర్లలో జయసూర్య 4 వికెట్లు, రమేశ్ మెండిస్ 3 వికెట్లు, దనంజయ 2 వికెట్లు పడగొట్టారు. కాగా ఈ మ్యాచ్ తొలుత బ్యాటింగ్ చేసిన లంక తొలి ఇన్నింగ్స్‌లో 305 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కమిందు మెండిస్ 114 పరుగలతో సెంచరీ, కుసాల్ మెండిస్ 50 పరుగులతో అర్ధ సెంచరీ చేసి లంకకు గౌరవ ప్రదమైన స్కోర్ అందించారు.

## పరువు నిలుపుకొన్న దక్షిణాఫ్రికా

### అఫ్ఘాన్‌పై 7 వికెట్ల తేడాతో విజయం

**న్యూఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆఫ్ఘనిస్థాన్ చేతిలో క్లీన్ స్వీప్ పరాభవం నుండి ఎట్టకేలకు దక్షిణాఫ్రికా తప్పించుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-2 తేడాతో కోల్పోయింది. షార్జా వేదికగా జరిగిన నామమాత్రపు మూడో వన్డేలో దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. తద్వారా ఆఫ్ఘన్ల చేతిలో క్లీన్ స్వీప్ పరాభవం నుండి తప్పించుకుని పరువు నిలుపుకొంది. రెండో వన్డేలో సెంచరీ హీరో ఈ మ్యాచ్‌లో కూడా రాణించినప్పటికీ, అఫ్ఘాన్‌కు పరాజయం తప్పలేదు. తొలుత బౌలర్లు, ఆ తర్వాత మార్క్రమ్ నిలకడగా ఆడి దక్షిణాఫ్రికాకు ఎట్టకేలకు విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ 34 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌట్ అయింది. రహ్మానుల్లా గుర్బాజ్ మరో మంచి ఇన్నింగ్స్‌తో 89 పరుగులు చేసి ఆఫ్ఘనిస్థాన్‌కు చెప్పుకోదగ్గ స్కోరు అదించాడు. గురార్బజ్ మినహా ఆఫ్ఘనిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఏ ఒక్కరూ రాణించ లేదు. అల్లా ఘజన్‌ఫర్ 31 పరుగులు, షాహిది 10 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంగిడి, నకాబా పీటర్, ఫ్లెహుక్వాయో తలో 3 వికెట్లు పడగొట్టగా, ఫోర్టుయిన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 33 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.



## పోలిష్ ఇంటర్నేషనల్ టైటిల్ సాధించిన అన్మోల్ ఖర్బ్

**న్యూఢిల్లీ:** భారత్ బ్యాడ్మింటన్ యువ సంచలన అమ్మాయి అన్మోల్ ఖర్బ్ మరోసారి సత్తా చాటింది. కొద్ది రోజుల క్రితమే బెల్జియం ఇంటర్నేషనల్‌ను గెలుచుకున్న ఈ 17 ఏండ్ల అమ్మాయి తాజాగా నేడు పోలండ్‌లోని లుబ్లిన్ వేదికగా ముగిన పోలిష్ ఇంటర్నేషనల్-2024 మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్లో అన్మోల్ 21-12, 21-8తో స్విట్జర్లాండ్‌కు చెందిన మిలెనాను ఓడించి వరుసగా రెండో టైటిల్‌ను నెగ్గింది.

## ఇంగ్లండ్‌పై ఆసిస్ హిస్టారికల్ విక్టరీ

### వన్డేల్లో వరుసగా 14వ విజయం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. లీడ్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 68 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 44.3 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్ కాగా, ఛేజింగ్‌లో ఇంగ్లండ్ జట్టు 40.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. అలెక్స్ కారీ 67 బంతుల్లో 74 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఫిల్ సాల్ట్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. తొలుత ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్ తొలి వికెట్‌కు 46 పరుగులు జోడించారు. హెడ్ 29 పరుగులు చేసి ఔటైన తర్వాత మంచి ఫామ్‌లో ఉన్న కెప్టెన్ మిచెల్ మార్ష్ బ్యాటింగ్‌కు దిగాడు. 59 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. కాగా స్టీవ్ స్మిత్ 4 పరుగులు, మార్నస్ లాబుషాగ్నే 19 పరులతో నిరాశపరిచారు. ఒకానొక సమయంలో 155 పరుగుల స్కోరు వద్ద కంగారూ జట్టులోని ఐదుగురు కీలక బ్యాట్సమెన్లు పెవిలియన్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అలెక్స్ కారీ 67 బంతుల్లో 74 పరుగులు చేసి మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో అతని బ్యాట్ నుండి 8 ఫోర్లు, 3 సిక్సర్లు వచ్చిన తదుపరి ఓలీ స్టోన్ చేతిలో ఔటయ్యాడు. ఇక ఆరోన్ హార్డీ 23 పరుగులు అందించాడు. పూర్తి ఓవర్లు ఆడడంలో ఆస్ట్రేలియా విఫలమై 44.4 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్‌అయింది. ఇంగ్లండ్ తరపున బ్రేడన్ క్రాస్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు. రిప్లై ఇన్నింగ్స్‌లో ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్స్ పేలవ ప్రదర్శన కనపరిచారు. ఆతిధ్య జట్టులోని ఏ బ్యాట్స్‌మెన్ కూడా 50 పరుగుల మార్క్‌ను దాటలేకపోయాడు. ఇంగ్లండ్ జట్టు ఆరంభంలోనే దారుణంగా విఫలమైంది. ఫిల్ సాల్ట్ 12 పరుగులు, బెన్ డకెట్ 32 పరుగులు, హ్యారీ బ్రూక్ 4 పరుగులతో చెత్త ప్రదర్శన చేయగా, విల్ జాక్స్, లియామ్ లివింగ్‌స్టోన్‌లు అసలు ఒక్క పరుగు కూడా చేయకుండా వెనుదిరగడంతో స్కోరు 65 వద్ద పెవిలియన్‌కు చేరుకున్నారు. ఇక్కడి నుండే ఆస్ట్రేలియా విజయం దాదాపు ఖాయమైంది. ఇంగ్లండ్ తరపున వికెట్‌కీపర్ బ్యాట్స్‌మెన్ జేమీ స్మిత్ 49 అత్యధిక పరుగులు చేశాడు. మిచెల్ స్టార్క్ బౌలింగ్ ధాటికి ఇంగ్లండ్ జట్టు మొత్తం 40.2 ఓవర్లలో 202 పరుగులకే కుప్పకూలడంతో ఆస్ట్రేలియా 68 పరుగుల తేడాతో సులువుగా గెలిచింది. స్టార్క్ 3 వికెట్లు తీయడంలో సఫలమయ్యాడు. కాగా వన్డేల్లో అక్టోబరు, 2023 నుండి ఇప్పటి వరకూ ఆస్ట్రేలియాకు ఇది వరుసగా 14వ విజయం కావడం గమనార్హం. వన్డే క్రికెట్‌న చరిత్రలో వరుసగా అత్యధిక మ్యాచ్‌ల్లో గెలిచిన ఆస్ట్రేలియా రెండో స్థానానికి చేరుకుంది.



## నిమిషాల్లోనే మన్బా ఫైనాన్స్ సబ్‌స్క్రిప్షన్ పూర్తి

**ముంబై, సెప్టెంబర్ 23:** నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ మన్బా ఫైనాన్స్ ఐపిఒ క్షణాల్లో పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సోమవారం ఉదయం దీని సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగా, కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఐపిఒలో భాగంగా రూ.151 కోట్లు సమీకరించేందుకు 1.26 కోట్ల షేర్లను కంపెనీ విక్రయానికి ఉంచింది. ధరల శ్రేణిని రూ.114-120గా నిర్ణయించింది. కనీసం 125 ఈక్విటీ షేర్లకు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా వచ్చిన మొత్తాలను కంపెనీ భవిష్యత్ మూలధన అవసరాలకు వినియోగించనుంది. మన్బా ఫైనాన్స్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగానే ఎన్ఐఐ కోటా నుంచి మంచి డిమాండ్ అందుకుంది. రిటైల్ పోర్షన్ కూడా క్షణాల్లో పూర్తయింది. మధ్యాహ్నం ఒంటి గంటకు ఎన్ఐఐ కోటా 20 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, రిటైల్ పోర్షన్ 13.41 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది.





క్యూఐబీ కోటా 1.16 రెట్లు బిడ్లు అందుకుంది. 25వ తేదీ వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉండనుంది. దీంతో మరిన్ని బిడ్లు దాఖలయ్యే అవకాశం ఉంది. మన్బా సహా ఈ వారం మొత్తం 11 సంస్థలు ఐపిఒకు రానుండగా, 14 సంస్థలు స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ కానున్నాయి. ఐపిఒకు వస్తున్న వాటిలో రెండు మెయిన్ బోర్డు, మిగిలినవి ఎస్ఎంఇ సెగ్మెంట్‌కు చెందినవి ఉన్నాయి.

## పెట్టుబడులకు కేంద్రంగా భారత్: పీయూష్ గోయల్

**ముంబై, సెప్టెంబర్ 23:** వికసిత భారత్ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తూ ప్రపంచ దేశాలతో సత్సంబంధాలను ఏర్పరచుకుంటోంది. ఈ తరుణంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సిడ్నీలో పారిశ్రామిక ప్రముఖులు అండ్ ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు. ఇందులో భారత్, ఆస్ట్రేలియా మధ్య పెరుగుతున్న ఆర్థిక సంబంధాలను గురించి ప్రస్తావించారు. భారత్, ఆస్ట్రేలియా భాగస్వామ్య ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ, ఇరు పక్షాల మధ్య సహకారం, భవిష్యత్ అవకాశాల గురించి చర్చించడం ఆనందంగా ఉందని గోయల్ అన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సంబంధలను బలోపేతం చేయడానికి కొత్త మార్గాలను అన్వేషించాలని ఆయన అన్నారు. గోయల్ తన పర్యటనలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని ప్రముఖ డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు, సిఇఒ 'రాబిన్ ఖుదా'తో కూడా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇండియాలో డిజిటలైజేషన్ వృద్ధి గురించి మాత్రమే కాకుండా భారత్-ఆస్ట్రేలియా మధ్య డేటా మౌలిక సదుపాయాల రంగంలో సహకారం కోసం గణనీయమైన సంభావ్యత గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను కూడా తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. భారత్ డిజిటలైజేషన్‌లో వేగంగా పురోగమిస్తోంది. కాబట్టి డేటా సెంటర్‌లు, క్లౌడ్ కంప్యూటింగ్, టెక్నాలజీతో నడిచే మౌలిక సదుపాయాల వంటి వాటి పెట్టుబడులకు దేశం కేంద్రంగా మారింది. ఇండియా గ్లోబల్ డిజిటల్ హబ్‌గా మారాలంటే, టెక్ రంగంలో జాయింట్ వెంచర్లు, భాగస్వామ్యాల సంభావ్యత చాలా అవసరమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.






## ప్రియారిటీ రంగాలకు బ్యాంకులు రుణాలివ్వాలి: ఆర్థికవేత్తలు

**ముంబై, సెప్టెంబరు 23:** దేశీయంగా బ్యాంకులు అవసరమైన, ప్రయారిటీ రంగాలకు రుణాలు ఇవ్వాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాకి చెందిన ఆర్థికవేత్తలు సూచించారు. దీనివల్ల బ్యాంకుల ఆస్తుల నాణ్యత మెరుగుపడేందుకు సహాయపడుతుందని స్పష్టం చేశారు. 2006, మార్చి నుంచి 2023 మార్చి మధ్య బ్యాంకుల డేటాను అధ్యయనం చేసిన తర్వాత ఈ విషయం స్పష్టమైందని, ముఖ్యంగా స్థూల నిరర్థక ఆస్తుల (ఎన్‌పిఎ) ఆధారంగానే బ్యాంకుల అసెట్ క్వాలిటీ మెరుగ్గా ఉందని ఆర్థికవేత్తలు వివరించారు. బ్యాంకుల మొత్తంరుణ పోర్ట్‌ఫోలియోలో ప్రయారిటీ రంగాల రుణ వాటా ఆస్తుల నాణ్యతపై ఆధారపడి ఉంటుందని గుర్తించినట్లు ఆర్‌బిఐఆర్థిక, విధాన పరిశోధనా విభాగానికి చెందిన శాంభవి ధింగ్రా, అర్పితా అగర్వాల్, స్నేహాల్ హెర్వాడ్కర్ ముగ్గురూ ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చారిత్రాత్మకంగా ప్రాధాన్యేతర రంగాల కంటే ప్రాధాన్యత రంగాలు ఎక్కువ ఎన్‌పిఎలను కలిగి ఉన్నాయి. అయితే 2015 తర్వాత అసెట్ క్వాలిటీ రివ్యూ తర్వాత ట్రెండ్ రివర్స్ అయ్యిందని అధ్యయనం స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం బ్యాంకుల అసెట్ క్వాలిటీ మెరుగ్గా కొనసాగేందుకు ప్రాధాన్యత రంగాలకు రుణాలివ్వడం ముఖ్యమని ఆర్థికవేత్తలు పేర్కొన్నారు.

## 16వ సారి డిఫెన్స్ స్టాక్ డివిడెండ్..

**ముంబై, సెప్టెంబర్ 23:** స్టాక్‌మార్కెట్లో దీర్ఘకాలిక ఇన్వెస్టర్లు ఎల్లప్పుడూ డివిడెండ్‌ఆఫర్ చేసే కంపెనీల కోసం వెతుకుతూ ఉంటాయి. క్రమం తప్పకుండా రాబడులు అందించే కంపెనీలకు మార్కెట్లలో ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటూనే ఉంటుంది. అలాగే ఇటీవలి కాలంలో డిఫెన్స్ కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్న వేళ ఒక కంపెనీ మాత్రం మార్కెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించిన డిఫెన్స్ కంపెనీల్లో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ఒకటిగా దూసుకుపోతోంది. కంపెనీ తన పెట్టుబడిదారులకు డివిడెంట్ అందించడంలో పెద్ద రికార్డును కలిగి ఉంది. అయితే ఇప్పుడు కూడా కంపెనీఇన్వెస్టర్లకు డివిడెండ్ ఇవ్వబోతోందని ప్రకటించడంతో చాలామంది పెట్టుబడిదారులు తమదృష్టిసారిస్తున్నారు. ఈక్రమంలో కంపెనీ దాదాపు 16వ సారి తన ఇన్వెస్టర్లకు డివిడెండ్ అందిస్తోంది. ఈ క్రమంలో ఒక్కో షేరుపై రూ.2.25 డివిడెండ్ ఇవ్వబోతున్నట్లు స్టాక్ మార్కెట్లకు అందించిన సమావేశంలో వెల్లడించింది.



## ఉల్లి బఫర్ స్టాక్ విడుదలకు కేంద్రం ఓకే..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** దేశంలో ఉల్లి ధరలను నియంత్రించడానికి కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇదివరకే సేకరించి ముందస్తుగా నిల్వ చేసిన స్టాక్‌ను హోల్‌సేల్ మార్కెట్లోకి విడుదల చేయాలని నిర్ణయించింది. ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు తొలగించిన నేపథ్యంలో దేశీయంగా ఉల్లి రిటైల్ ధరలు పెరుగుతుండడంతో కేంద్రం చర్యలు చేపట్టింది. ఢిల్లీతో పాటు మరికొన్ని ప్రధాన నగరాల్లోని హోల్‌సేల్ మార్కెట్లోక బఫర్ స్టాక్‌ను విడుదల చేయాలని నిర్ణయించినట్లు వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖరే సోమవారం పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రాయితీ ఉల్లిని రిటైల్‌గా విక్రయించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల ఎగుమతుల సుంకం ఎత్తివేసిన నేపథ్యంలో ఉల్లి ధరలు పెరుగుతాయని అంచనా వేస్తున్నాం. దీంతో 4.7 లక్షల టన్నుల బఫర్ స్టాక్ విడుదలకు నిర్ణయించాం. దీంతో పాటు ఖరీఫ్‌లో పెరిగిన ఉల్లి విస్తీర్ణంతో ఉల్లి ధరలకు కళ్లెం పడుతుందని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. ఉల్లి ఎగుమతులపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తూ కేంద్రం పది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. టన్నుకు 550 డాలర్లుగా ఉన్న కనీస ఎగుమతి ధరను తొలగించింది. దేశీయంగా ఉల్లి రైతులకు మెరుగైన ధర దక్కాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు ముడి పామాయిల్, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని పెంచింది. ఈ క్రమంలోనే దేశీయంగా ఉల్లి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో రూ.55 పలుకుతోంది. ముంబైలో రూ.58, చెన్నైలో రూ.60 చొప్పున విక్రయిస్తున్నారు. ఇతర ప్రధాన నగరాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో ఉల్లిపై ఆంక్షలు ఎత్తివేసినప్పటి నుంచి ఎన్‌సిసిఎఫ్, నాఫెడ్ ద్వారా ఢిల్లీ సహా ఇతర రాష్ట్ర రాజధానుల్లో రూ.35కే కిలో చొప్పున మొబైల్ వ్యాన్ల ద్వారా కేజీ ఉల్లిని కేంద్రం విక్రయిస్తోంది. జాతీయ సగటు కంటే ఉల్లి ధర ఎక్కువగా ఉన్న నగరాల్లో రాయితీ ఉల్లి విక్రయాలు చేపట్టనున్నట్లు చెప్పారు.



# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో సూచీలు వరుసగా మూడో రోజూ లాభపడ్డాయి. గరిష్టాల వద్ద సూచీలకు కాస్త అమ్మకాల ఒత్తిడి ఎదురైనప్పటికీ, రికార్డు గరిష్టాల వద్ద ముగియడం విశేషం. సెన్సెక్స్ 85వేలు, నిఫ్టీ 26వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 339.19 పాయింట్ల లాభంతో 84,883.50 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 148 పాయింట్లు పెరిగి 25,939 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.55గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, భారతీఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.62 డాలర్లు, బంగారం ఔన్సు 2645 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. 4జి-5జి నెట్‌వర్క్ పరికరాల కోసం నోకియా, ఎరిక్సన్, శాంసంగ్ కంపెనీలకు రూ.30వేల కోట్ల విలువైన కాంట్రాక్టులు ఇచ్చిన నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా షేర్లు సోమవారం రాణించాయి. ఇంట్రాడేలో 14శాతం మేర లాభపడ్డ షేరు చివరికి 3.72 శాతం పెరిగి 10.86 రూపాయల వద్ద నిలిచింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.